

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 230 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, నవంబర్, 23, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి




### వాటిని మరింతగా పటిష్టం చేసుకోవాలి
### లోక్‌మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు

హైదరాబాద్,నవంబర్,22,తెలంగాణపత్రిక : భారతీయ సంస్కృతి, ఆచా రాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మం థన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పా ల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. '2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్ఠానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్ము అన్నారు.

### డిసెంబర్ మొదటి వారంలో మరిన్ని...
## నామినేటెడ్ పోస్టులు..!



హైదరాబాద్,నవంబర్,22,తెలంగాణపత్రిక
హైదరాబాద్, నవంబర్ 22, : తెలంగాణ రాష్ట్రంలో రాబోవు 20 రోజుల్లో నామినేటెడ్ పదవుల భర్తీ పీసీసీ కార్యవర్గం కూర్పు పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన పార్టీ ముఖ్యనేతల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి వచ్చే డిసెంబర్ 7వ తేదీకి ఏడాది పూర్త వుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వార్షిక విజయోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాల వారీగా విజయోత్సవాలను నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల వారిగా కూడా నిర్వహించాలని యోచి స్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన పార్టీ ముఖ్యనేతల సమావేశంలో పలు అంశాలు నాయకుల మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మన్షి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నట్లు సమాచారం. మహారాష్ట్ర జార్ఖండ్ రాష్ట్రాలలో ఎన్నికలు పూర్తి కావడంతో ముఖ్యమంత్రి అందుబాటులో ఉన్ననాయకులతో సమావేశం అయ్యారు. సుదీర్ఘంగా దాదాపు రెండు గంటలపాటు ఈ సమావేశం కొనసాగినట్లు తెలుస్తోంది. ప్రధానంగా రాష్ట్రంలో జరుగుతున్న కుల గణన అంశం, ఛైర్మన్ల నియామకము తదితర అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

### అనర్హతపై తుదినిర్ణయం
## స్పీకర్‌దే

- తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం
- ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన
- నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత
- అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు

హైదరాబాద్,నవంబర్,22,తెలంగాణపత్రిక : ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టే సింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌దేనని కూడా స్పష్టం చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరిం చకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచార్యులు దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పారటీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు.

## ఎగ్జిట్ పోల్స్ తారుమారవుతాయి



జార్ఖండ్ : మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా ఈ రెండు రాష్ట్రాల్లో తమదే గెలుపని ధీమా వ్యక్తం చేస్తోంది. తాజాగా కర్ణాటక డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ డీకే శివకుమార్ మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్ తారుమారవుతాయని అన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి విజయం సాధిస్తుందని చెప్పారు. మహారాష్ట్రలో తాను ప్రచారాన్ని నిర్వహించానని... తప్పకుండా గెలుస్తామనే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ కు అంతా అనుకూలంగా ఉందనే విషయాన్ని తాను చూశానని చెప్పారు. జార్ఖండ్ ఎన్నికల ఫలితాల గురించి మాత్రం తనకు తెలియదని డీకే శివకుమార్ అన్నారు. కర్ణాటకలోని చన్నపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో కూడా కాంగ్రెస్ విజయం సాధిస్తుందని చెప్పారు.

### కులగణనలో వివరాలు
## నమోదు చేయించుకున్న కవిత

**కులగణనపై డెడికేటెడ్ కమిషన్‌ను నివేదిక సమర్పించనున్న తెలంగాణ జాగృతి**
**రౌండ్ టేబుల్ సమావేశాల్లోని అభిప్రాయాలను క్రోడీకరించి సమర్పించనున్న కవిత**
**రాజకీయ రంగంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచాలన్న కవిత**



హైదరాబాద్,నవంబర్,22,తెలంగాణపత్రిక : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కుల గణనలో తన వివరాలను నమోదు చేయించుకున్నారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని కవిత ఇంటికి కులగణన అధికారులు వచ్చారు. కవిత అధికారులకు సహకరించి వివరాలను నమోదు చేయించుకున్నారు.

***కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు తెలంగాణ జాగృతి నివేదిక***

కుల సర్వే,స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంపుపై అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు నివేదిక అందించాలని తెలంగాణ జాగృతి నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి అధ్యక్షురాలు కవిత డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ బూసాని వెంకటేశ్వరరావుకు నివేదికను అందించనున్నారు. శుక్రవారం కవిత నివాసంలో తెలంగాణ జాగృతి నాయకులు, ముఖ్య కార్యకర్తలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కులగణన, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపుపై కొన్ని నెలల క్రితం జాగృతి అధ్వర్యంలో అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించింది. ఆ సమావేశాల్లో తెలంగాణ జాగృతి నాయకులు, బీసీ సంఘాల నేతలు, మేధావులు, జర్నలిస్టులు, ఇతర ప్రముఖులు పాల్గొని అభిప్రాయాలను తెలియజేశారు. వాటిని క్రోడీకరించి తెలంగాణ జాగృతి నివేదికను రూపొందించింది.

### ఢిల్లీలో కొనసాగుతున్న వాయు కాలుష్యం..!
## వర్క్ ఫ్రమ్ హోమ్‌లో ఉద్యోగులు

న్యూఢిల్లీ, : దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 11.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. దీంతో రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 373తో చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. నగరంలోని మొత్తం 38 మానిటరింగ్ స్టేషన్లలో తొమ్మిదింటిలో ఏక్యూఐ లెవల్స్ తీవ్రమైన కేటగిరీలో నమోదయ్యాయి. ఆనంద్ విహార్, బవానా, జహంగీర్‌పురి, ముండ్కా, నెహ్రూ నగర్, షాదీపూర్, సోనియా విహార్, వివేక్ విహార్, వజీర్‌పూర్‌లో గాలి నాణ్యత సూచీ చాలా అధ్వానంగా ఉంది. ఈ స్టేషన్లలో ఏక్యూఐ లెవల్స్ 400 కంటే ఎక్కువే నమోదైంది. తీవ్ర వాయుకాలుష్యంతో ప్రజలు ఆరోగ్య సమస్యలను నివేదిస్తున్నారు.



### కొనుగోలు కేంద్రాల్లేక
## ధాన్యం దళారుల పాలు

ఖమ్మంహైదరాబాద్,నవంబర్,22,తెలంగాణ పత్రిక : ఒక రైతుకైనా సన్న రకం వడ్లకు బోనస్ వచ్చిందా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మా జీమంత్రి, సిద్దిపేటఎమ్మెల్యే హరీశ్‌రావు అడిగారు. సకాలంలో మిల్లులు అనుసంధానం చేయకపోవడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్‌రావు తెలిపారు. ఖమ్మం పర్యటనలో భాగంగా ఖమ్మం పత్తి మార్కెట్‌ను మాజీ మంత్రి హరీష్ రావు సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శంకర్, రమాదేవి అనే రైతులు 8 ఎకరాల్లో పత్తి పండిస్తే, కనీసం 5 క్వింటాళ్ల పంట కూడా రాలేదని, వచ్చిన దానికి కూడా మద్దతు ధర ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.







### ముగిసిన మోదీ విదేశీ
## పర్యటన..
### స్వదేశానికి పయనం

ఢిల్లీ: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన ముగిసింది. నవంబర్ 16 నుంచి 21 వరకూ రెండు ఖండాల్లోని మూడు దేశాల్లో మోదీ పర్యటించిన విషయం తెలిసిందే. తాజాగా ఐదు రోజుల విదేశీ పర్యటను ముగించుకొని మోదీ స్వదేశానికి పయనమయ్యారు . ఇవాళ ఉదయం గయానా నుంచి భారత్‌కు బయల్దేరారు. మోదీ ముందుగా నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మాద్ టినుబు ఆహ్వానం మేరకు ఈనెల 16-17 తేదీల్లో నైజీరియాలో పర్యటించారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 22: తెలంగాణ పత్రిక:**ప్రతి విద్యార్థికి శాస్త్రీయ వైఖరిని పెంపొందించే విధంగా గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం పై సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో ముందుకు పోవాలని, గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విద్య పునాది గట్టిగా ఉంటే ముందు స్థాయి తరగతులలో ఉద్యోగార్ధనలో సమర్ధురాలుగా వారి ఎంచుకున్న రంగంలో నిష్ణాతులవుతారన్నారు. ప్రతి టీచరు క్రియేటివ్ గా ఆలోచించి పిల్లలకు వివిధ సబ్జెక్టులలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో ప్రతి ఉపాధ్యాయుడు అంకుటిత దీక్షతో పనిచేయాలని చెప్పారు. ఇందుకోసం గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం ముందుకు తీసుకు వచ్చామని ఈరోజు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో పాఠ్యాంశం యొక్క సారాంశం ను అర్థమయ్యే రీతిలో బట్టి యుజన్లో కాకుండా శాస్త్రవేత్తలు కనుగొన్న సూత్రాలను ఉద్దేశించి గ్రౌండ్ లెవెల్ లో వారితో చేయించాలన్నారు. తద్వారా విద్యార్థినీ విద్యార్థులు అర్థం చేసుకుని రాబోవు రోజుల్లో శాస్త్రీయ దృక్పథం కలిగిన , విజ్ఞానం విద్యార్థులుగా తయారవుతారని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు మార్కులతోనే సరిపెట్టుకోకుండా నైపుణ్యాలతో



కలిగిన విద్యను అందించాలని సూచించారు. గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమాన్ని 20 అంశాలతో రూపొందించామని చెప్పారు. అనేక అంశాలు విద్యార్థి భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఇది విద్య, పుస్తకాలు పాఠ్యాంశాల గురించి మాత్రమే కాదు. కానీ విద్య యొక్క వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో అనేక అంశాలు పరిగణలోకి వస్తాయని తెలిపారు. సైద్ధాంతిక మరియు పాఠ్యాంశాల ఆధారిత విద్య కాకుండా అనేక అంశాలు విద్యార్థి యొక్క మొత్తం వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడతాయి న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈఓలు సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్ నమోదు కొరకు స్పెషల్ క్యాంపైన్ డే



**వట్టిపల్లి, తెలంగాణ,పత్రిక,నవంబర్,22**తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రంలో నూతన ఓటర్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు వల్లూరి క్రాంతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు మీ గ్రామంలో తేదీ 23, 24 నవంబర్ 2024 రెండు రోజులు ప్రత్యేకంగా ఓటరు నమోదు కోసం ఎఫ్ 6, 7, 8, సంబంధించిన అర్జీలను స్వీకరించడానికి, గ్రామాల్లో బూత్ లెవెల్ ఆఫీసర్స్ పోలింగ్ లో అందుబాటులో ఉంటారని ఈ యొక్క అవకాశాన్ని నూతనంగా ఓటు హక్కు పొందే యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ తెలిపారు.

# జిల్లా కేంద్రంలో క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):-** జిల్లా కేంద్రంలో క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు అయినట్లు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణలో మంజూరు అయిన నాలుగు ఆసుపత్రులలో ఒకటి మంచిర్యాల జిల్లాలో ఏర్పాటుకు పచ్చ జెండా ఊపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ లకు కృత్ఞతలు తెలిపారు. జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేయబోతున్నట్లు తెలిపారు. ముల్కల నుంచి బసంత్ నగర్ అనుసంధానంగా గోదావరి నది పై బ్రిడ్జి నిర్మాణం ప్రక్రియ ఆరంభమైందన్నారు. బ్రిడ్జి నిర్మాణం జరిగితే దూరభారం తగ్గుతుందని తెలిపారు. డిసెంబర్ లో వేంపల్లి పరిశ్రమల నిలయంగా మారుస్తున్న తరుణంలో బసంత్ నగర్ లో ఎయిర్ పోర్ట్ మంజూరు కావడం పరిశ్రమల ఏర్పాటుకు దోహదం చేస్తుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో రెండవ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ట్రామా ఆసుపత్రి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ప్రాంగణంకు, క్యాన్సర్, ఆయుష్ ఆసుపత్రులు ఐటీఐ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నట్లు



వెల్లడించారు. 81 కోట్లుతో కోర్టు భవనాలు మంజూరు అయినట్లు తెలిపారు. అలాగే కాగజ్ నగర్ కు వెళ్లాల్సిన ఈఎస్ఐ ఆసుపత్రి మంచిర్యాల కు మంజూరు అయిందని, కలెక్టర్ కార్యాలయం పక్కన స్థలం కేటాయించినట్లు వివరించారు. రాళ్ళవాగు పై వంతెన నిర్మాణం, వంద ఫీట్ల రోడ్ కు ఉన్న ఆటంకాలను తొలగిస్తామని అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిరుపేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో 12 ఎకరాల్లో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం నిర్మాణం ప్రారంభమవుతుందని తెలిపారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ లో సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలిపేల కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# మనోహరాబాద్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

**వెల్దుర్తి నవంబర్ 22 తెలంగాణ పత్రిక**తూప్రాన్ సర్కిల్ పరిధిలోని మనోరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి కళ్ళకల్ గ్రామంలో తేదీ 16 నవంబర్ రోజు శనివారం రాత్రి సమయంలో ప్రమోద్ కుమార్ పాశ్వాన్ అనే వ్యక్తి హత్యకు సంబంధించిన కేసును పోలీసులు ఛేదించారు.కాలకల్ గ్రామంలో శ్రీరామ్ పాండరీ అనే వ్యక్తి ఒక గృహం నిర్మానించే క్రమంలో ప్రమోద్ పాశ్వాన్ గుత్తిదారుకు ఇవ్వడం జరిగింది. ప్రమోద్ పాశ్వాన్ బిట్టు కుమార్ మరియు అతని భార్యను పనిలో పెట్టుకున్న క్రమంలో చనిపోయిన వ్యక్తి ప్రమోద్ పాశ్వాన్ మరియు బిట్టు కుమార్ అతని భార్య పూజ ఉండడం అదే ఇంటి లో ఉండడంతో కొన్ని రోజుల నుంచి ప్రమోద్ పాశ్వాన్ అనే వ్యక్తి బిట్టు కుమార్ యొక్క భార్య అయినటువంటి పూజతో అసభ్యంగా ప్రవర్తించడం చేస్తున్నాడని బిట్టు కుమార్ బీహార్ సంబంధించిన వ్యక్తికి కోపం వచ్చి అక్కడ ఉన్న కట్టెతో కొట్టి ఛాంపినాడు అని పోలీసుల దర్యాప్తులో తేలడంతో బిట్టు కుమార్ అనే వ్యక్తి పట్టుకొని రిమాండ్



కు తరలిస్తున్నట్లు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ మీడియా ప్రకటనలో తెలిపారు. కేసు ను ఛేదించిన మనోరబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ మరియు ఐడి పార్టీ సిబ్బంది గోవర్ధన్, శ్రీనివాస్ రాథోడ్, కృష్ణ కానిస్టేబుళ్లను అభినందించారు.

# పెరుగుతున్న చలి తీవ్రత, తీసుకోవలసిన జాగ్రత్తలు

**పెబ్బేరు, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)**తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత ఎక్కువైంది కాబట్టి ఈ చలికాలంలో వృద్ధులు,చిన్నపిల్లలు, అస్తమ ఉన్నవాళ్లు, జలుబు, దగ్గు, జ్వరం వచ్చే అవకాశాలు ఉంటాయి.వ్యాధిగ్రస్తులు అప్రమత్తంగా ఉంటూ,జాగ్రత్తలు తీసుకోవాలి , చాలా గ్రామాలలో చలి తీవ్రత ఎక్కువైంది. స్వెటర్లు మంకీ క్యాప్, మాస్క్ ధరించడం మంచిది. అంతేకాకుండా వేడి ఆహార పదార్థాలు, వేడి నీళ్లు తాగాలి చలికాలం ఆహార నియమాలు పాటించడం మంచిది ప్రతిరోజు( ఆవుపాలు) తీసుకోవడం వలన శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తుంది. అదేవిధంగా మునక్కాయలు మునగాకు, (మిరియాల చారు)చేపలు, నాటు కోళ్ల మాంసము,రొయ్యలు మన శరీరానికి వెచ్చదానాన్ని ఇచ్చే ఆహార పదార్థాలు పండ్లు ఉసిరికాయ పుదీనా



చట్నీ, ఎల్లిపాయ కారం, ఈ చలికాలంలో తేనె తీసుకోవడం కూడా చాలా మంచిది వ్యాయామం, వాకింగ్ చేయడము, మన పని మనం చేసుకోవడం వలన శరీరంలో ఉష్ణోగ్రత స్థాయి పెరుగుతుంటుంది.

# కులమతాలకతీతంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చేయూత

### కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కుటుంబానికి చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ
### వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం నెలసరి నిత్యావసర వస్తువులు అందజేత

**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 22( తెలంగాణ పత్రిక)**కేసముద్రం విలేజ్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఎస్కే.మహిమూద్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి భార్య గౌసియా కుమారుడు సాదిక్ కూతురు రేష్మా లను పరామర్శించి మహిమూద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి మేమున్నాం మీకు అండగా అనే మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా కేసముద్రం విలేజ్ ముస్లింల కుల పెద్దమనిషి షేక్ యాకూబ్ పాషా మాట్లాడుతూ ఏ



గ్రామం లోనైనా సరే పేద కుటుంబాలలో ఎవరైనా జరిగిపోయినట్లయితే వెంటనే స్పందించి వారి కుటుంబం లో ఒక సభ్యుడిగా వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ వారిని యాకుబ్ పాషా తో పాటు అక్కడికి వచ్చిన ప్రతీ ఒక్కరు అభినందించారు. ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, తేజ,కొమ్ము రాహుల్,తుంపిల్ల వెంకన్న, గాజగోని వీరన్న, డొనికల రాజు,ఉట్కూరి రాజు,వల్లందాసు మహేష్,కీర్తి రజిని,నజీర్, మహమ్మద్, ప్రభాకర్,లక్ష్మి, ఉమా,ఎస్ కే యాకూబి, తహేరా,రాజమ్మ, దేవి,సవిత,భాగ్య, సోమక్కయాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టీ. డి జనార్దన్ నుండి, పార్టీ సభ్యత్వం పునరుద్ధరణ చేసుకున్న రామన్ గౌడు

**పెబ్బేరు, నవంబర్ 22 ( తెలంగాణ పత్రిక)**శుక్రవారం రోజు మంగళగిరి తెలుగుదేశంపార్టీకార్యక్రమలో,తెలుగుదేశం పార్టీ జాతీయ పోలిటి బ్యూరో సభ్యులు, పొలిటికల్ సెక్రటరీ, లీట్రెటరీ అధ్యక్షులు టీ డి జనార్దన్ ద్వారా సభ్యత్వం పునరుద్ధరణ ( రెన్యువల్ ) చేసుకున్నట్లు,టీడీపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రామన్ గౌడ్ మాట్లాడుతు నేను తెలుగుదేశం పార్టీలో 1985 నుండి క్రియశిల సభ్యుడు గా క్రమం తప్పకుండ సభ్యత్వం తీసుకోవడంజరిగింది.2014వ, సంవత్సరం నుండి ఆన్ లైన్ సభ్యత్వం మొదలైంది. యువనాయకుడు ఇప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన విధానంలో భాగంగా క్రియశిల సభ్యత్వం పొందినవారికి జీవిత భీమా, వైద్య సౌకర్యలు సభ్యులకు వర్థిస్తుంది ప్రస్తుతం సభ్యత్వ విధానం లో గతం



లో 2 లక్షలు జీవిత భీమా ఉండేది ఇప్పుడు దానిని 5 లక్షలు చేయడం, కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్య సౌకర్యలు కూడా పొదపారుచడం జరిగిందని రామన్ గౌడ్ తెలిపారు.

# అధికారులకు తగు సూచనలు ఇస్తున్న కమిషనర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి** /ఖమంమున్సిపల్ కమిషనర్ ట్రైనీ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట తో కలిసి శానిటేషన్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసి సానిటేషన్ ప్లానింగ్ మీద తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించడం జరిగినది ప్రతి శానిటేషన్ ఏస్ ఐ నీ శానిటేషన్ ప్లానింగ్ ఎలా చేశారు ఏమేం చేశారనేది అడిగి తెలుసుకోవడం జరిగింది ఇప్పటిదాకా కూడా శానిటేషన్ ప్లానింగ్ రెడీ చేయండి సానిటరీ ఇన్స్పెక్టర్ డిసెంబర్ 10 తారీకు లోపు రెడీ చేసుకుని ఉండాలని రెడీ చేసిన తర్వాత ఎలా పని చేయాలి అనేది షెడ్యూల్ చేసుకోవాలని సూచించడం జరిగినది ప్రతి సానిటరీ ఇన్స్పెక్టర్ తమకింద ఉన్నటువంటి సానిటరీ జవాన్స్ దగ్గర శానిటేషన్ ప్లాన్ ఉండేలా చూసుకోవాలని ప్రతి డివిజన్లో శుభ్రం చేయవలసిన కాలువలు రోడ్లు ఏమేమున్నాయి ఎంత పొడుగు ఉన్నాయి అనేది ఎంతమంది కార్మికులు ఏ ఏ పనికి ఉపయోగించుకుంటున్నాం అనే ఖచ్చితమైన అవగాహనతో కలిగి ఉండాలని అన్నారు టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడుతూ కాలువలను ఎవరైతే ఆక్రమించే నిర్మాణాలు చేశారు అనేది డివిజన్ వారీగా గుర్తించి యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలని టౌన్



ప్లానింగ్ అధికారులను ఆదేశించడం జరిగినది ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ ప్రతి డివిజన్లో వీధి దీపాలు ఎక్కడెక్కడ సమస్య ఉందో గుర్తించాలని వాటర్ లీకేజీలు ఎక్కడెక్కడ ఎక్కువగా ఉన్నాయనేది గుర్తించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగినది అంతే కలవట్లు ఎక్కడెక్కడ డ్యామేజ్ ఉన్నాయి నీరు పోకుండా స్టక్ ఉన్నాయి అనేది గుర్తించాలని చెప్పడం జరిగినది

# చెకుముకిలో జిల్లా స్థాయికి ఎంపిక

**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 22( తెలంగాణ పత్రిక)**మండలంలోని శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు చెకుముకిలో జిల్లా స్థాయి కి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.శుక్రవారం పాఠశాలలో జిల్లా స్థాయికి ఎంపికైన ఎస్ డి. హర్షియా, బి.ఓం సాయి, ఎస్, లోకేష్ లను ఘనంగా సన్మానించారు.అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికవడమే కాకుండా జిల్లాలోనే పాఠశాలకు చెందిన విద్యార్థులు 33/40 మార్కులతో ప్రథమ స్థానంలో ఉండటం విశేషం అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను చెకుముకి పరీక్షకు సిద్ధం చేసిన సైన్సు ఉ



పాధ్యాయులు ఎండి. హఫీజ్ పాషా, కె. సుభాష్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను ఉన్నతంగా ఉపయోగించుకుంటే

# విజ్ఞానవంతులు తప్పకుండా అవుతారు

## -కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-22-తెలంగాణ పత్రిక:-** శుక్రవారం పట్టణంలోని జిల్లా గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లా గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమ అభ్యర్థుల కోసం అన్ని రకాల పుస్తకాలను సరిపడినన్ని అందుబాటులో ఉంచాలన్నారు. గ్రంథాలయంలో కుర్చీల కొరత రాకుండా చూడాలన్నారు. అనంతరం పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతో మాట్లాడుతూ, వారికి గల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సమయపాలనను పాటిస్తూ శ్రద్ధగా చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రంథాలయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమన్ అలి, తాహసిల్దార్ రాజు, అధికారులు మోహన్ సింగ్, విజయ శ్రీ, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.



# బిజెపి కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలి

## సాధన పల్లి విజయ్ కుమార్,

**వెంకటాపురం తెలంగాణ పత్రిక నవంబర్ 22,(ములుగు జిల్లా ప్రతినిధి** )రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హామీలు వైఫల్యాలను ఎండగట్టెల బిజెపి పార్టీ కార్యకర్తలు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లోని సర్పంచుల పదవులను అధిష్ఠించెలా కృషి చేయాలని బిజెపి వెంకటాపురంమండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీల అమలు కాని హామీలు కేవలం ప్రకటనలకే పరిమితమైందని వారు ఆరోపించారు ప్రజల అభివృద్ధి సంక్షేమాన్ని మరిచి ప్రతిపక్ష పార్టీలపై దుశనలకు ఆరోపణలకే పనిచేస్తున్నాయని వారు దుయ్యబట్టారు రాష్ట్రంలో నిరుపేద ప్రజలు అభివృద్ధి సంక్షేమానికి దూరమయ్యారని రైతు భరోసా రాక ఇటు కవులు రైతుకు భీమా కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం మహిళలకు 2500 రూపాయలు



భూమాత పేరిట కాలయాపనతో పథకాలను మారుస్తూ ప్రజలను మభ్యపెట్టి వస్తున్నారని వారు విమర్శించారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట సతీష్ బూత్ అధ్యక్షులు బట్ట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# అఘాయిత్యాల పరంపర!

రాష్ట్రంలో మహిళలు, బాలికలపై హత్యాచారాలు,దాడులు, లైంగిక వేధింపులు మిక్కిలి గగుర్పాటుకు గురి చేస్తున్నాయి. ఒక ఘాతుకం మర్చిపోకముందే మరొకటి చోటు చేసుకొని స్త్రీలను బెంబేలెస్తున్నాయి. ఒక్కో ఘటన చూస్తుంటే వింటుంటే మనం ఉన్నది నాగరిక సమాజంలోనా మధ్య యుగాల్లోనా అనేంత పాశవికంగా జరుగుతున్నాయి. వారం రోజుల్లోనే రాష్ట్రంలో ఇద్దరిపై గ్యాంగ్ రేప్, మరో ఇద్దరిపై ఘోర దాడులు ముంచుకొచ్చాయి. శ్రీసత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. కడప జిల్లా బద్వేలులో ఇంటర్ విద్యార్థినిపై ఆమె స్నేహితుడే పెట్రోలు పోసి తగలబెట్టగా, 90 శాతం గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి చివరికి ప్రాణాలు విడవడం అత్యంత బాధాకరం. తెనాలిలో నర్సు దాడికి గురై బ్రెయిన్ డెడ్ స్టేజిలో గుంటూరు జనరల్ ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతోంది. ఇటీవలే నంద్యాల జిల్లాలో ఎనిమిదేళ్ల బాలిక అత్యాచారానికి, హత్యకు గురైంది. జూన్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వారానికే బాపట్ల జిల్లా చీరాల వద్ద పంట పొలాల్లో మహిళ మృతదేహాన్ని గుర్తించగా ఆమె సామూహిక అత్యాచారం, హత్యకు గురైందని ప్రాథమికంగా పోలీస్ దర్యాప్తు చేపట్టారు. ఇవి లోకానికి తెలిసొచ్చిన అఘాయిత్యాల్లో కొన్ని మాత్రమే. బయటికి రానివి ఇంకా ఎన్ని ఉన్నాయో తెలీదు. మహిళలపై నేరాలు ఇంతగా పెచ్చుమీరడానికి ఉన్మాదులు యథేచ్ఛగా చెలరేగిపోవడానికి ప్రధాన కారణం నేరం చేయకూడదన్న భయం లేకపోవడమే. సత్వర దర్యాప్తు, నిందితులకు చట్ట ప్రకారం శిక్షలు పడితేనే నేరాలు అదుపులోకి వస్తాయి. ఉదాహరణకు జూన్‌లో బాపట్ల జిల్లాలో మహిళ హత్యాచారానికి గురైతే ఇప్పటికీ కేసు అతీగతీ లేదు. అలాంటిదే ఇంకో ఘటన జరిగాక తీరిగ్గా ఇప్పుడు ప్రత్యేక కోర్టులని, హైకోర్టుకు లేఖ రాస్తామంటున్నారు ముఖ్యమంత్రి, హోం మంత్రి. ఆడపిల్లపై చేయి వేసిన వాడికి అదే చివరి రోజవతుందని సి.ఎం, హోం మంత్రి నాలుగు మాసాల్లో ఎన్నో సార్లు హూంకరించినా ఘోరాలు ఆగింది లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలపై, చిన్న పిల్లలపై నేరాలు 74 జరిగాయన్నది ఒక లెక్క. ఆరుగురు హత్యకు గురికాగా, మరో ఐదుగురు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అలాగని ఈ ప్రభుత్వం వచ్చాకనే మృగాళ్లు పుట్టుకొచ్చారని కాదు. గత ప్రభుత్వంలోనూ మహిళలపై కిరాతకాలు జరిగాయి. దిశ పోలీస్‌స్టేషన్లు, యాప్ అన్నా ఘోరాలు నిరాటంకంగా జరిగాయి. ప్రస్తుత ప్రభుత్వం వల్లిస్తున్న ఫాస్ట్ ట్రాక్, స్పెషల్ కోర్టులు, నేరస్తులపై ఉక్కుపాదం వంటివి కూడా ఆ కోవలోనివే. అప్పుడూ ఇప్పుడూ మహిళలే సమిధలవుతున్నారు. కేంద్రంలో మోడీ పాలన వచ్చాక దేశ వ్యాప్తంగా, ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై అఘాయిత్యాలు ఒక ధోరణిగా మారిపోయాయి. నయా–ఉదారవాదం, మతోన్మాదాలే మహిళలపై హింసను ప్రేరేపిస్తున్నాయన్నది వాస్తవం. మణిపూర్‌లో కొన్ని నెలలపాటు కీచకపర్వం నడిచింది. ఇంకా నడుస్తోంది. అందుకు బాధ్యుడైన తమ సి.ఎం ను మార్చకుండా బిజెపి, మోడీ వెనకేసుకొచ్చారు. గుజరాత్‌లో ఆరేళ్ల బాలికపై స్కూలు హెడ్ మాస్టర్ లైంగికంగా హింసించి హత్య చేశాడు. మహారాష్ట్రలో ఇద్దరు విద్యార్థినులపై లైంగిక దాడి జరిగింది. 'బేటీ పఢావ్ బేటీ బచావ్' అంటే ఇదేనా? స్త్రీలకు ఎటువంటి విలువ లేదని చెప్పే సనాతన, మనువాదుల ఏలుబడిలో మహిళలకు రక్షణ ఉంటుందా? వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు, పిల్లలు అదృశ్యమయ్యారని బాధపడ్డ జనసేనాని, తాను పాలనలోకొచ్చాక ఆ విషయాన్ని మర్చిపోవడానికి, ప్రస్తుతం రాష్ట్రంలో స్త్రీలపై జరుగుతున్న దుర్మార్గాలపై మౌనం బిజెపి సనాతన ధర్మాన్ని భుజానేసుకున్నందుకేనేమో! ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు చరిస్తారన్నది ఒక శ్లోకం. పూజించటం మాటేమోగాని స్త్రీలను బతకనివ్వని చెరబట్టే విపత్కర రోజులు దాపురించాయి. మహిళలకు రక్షణ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రభుత్వాలకు ఆ బాధ్యత తెలియజెప్పేందుకు ఉద్యమాలే శరణ్యం.

# సకల సౌకర్యాలతో సిద్ధమవుతున్న హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్

**పతి గదిని పరిశీలించి పని విధానాన్ని సూచించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు**



**హుజురాబాద్ నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఏది చేసిన కొత్తగా ఉంటుంది. అందులో భాగంగానే హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కూడా సకల సౌకర్యాలతో ప్రజలకు అన్ని విధాల ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నారు. శుక్రవారం హుజురాబాద్ క్యాంప్ ఆఫీసు పనులను పరిశీలించిన ఆయన ప్రతి గదిని ఎలా డిజైన్ చేయాలో సూచించారు. ప్రజల అవసరాల నిమిత్తం క్యాంప్ ఆఫీసుకు వస్తే అన్ని విధాల ఏర్పాటు చేసేలా తీర్చిదిద్దుతున్నారు. ప్రజలతో మాట్లాడడానికి ప్రత్యేక ఆఫీస్ తో పాటు మీటింగ్ లో పెట్టుకునేందుకు అనుగుణంగా ఉండేందుకు కాన్ఫరెన్స్ హాల్ ని కూడా అత్యధికంగా తీర్చిదిద్దుతున్నారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున షెడ్ ఏర్పాటు చేసి వాహనాలను కూడా నిలిపేందుకు వీలుగా నూతన నిర్మాణం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలోనే హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ అన్ని ఏర్పాట్లతో ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి అవసరాలు, సమస్యలున్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చు అన్నారు. సమస్యల కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు



తలెత్తకుండా మంచి నీటి ఏర్పాటుతోపాటు భోజన సదుపాయం కూడా కల్పించేలా వసతులు చేపడతామని అన్నారు. ఇకపై నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న ఇబ్బంది ఉన్న క్యాంప్ ఆఫీస్ కి వచ్చి సమస్య తెలిపితే వెంటనే ఆ సమస్య పరిష్కారం చేసేందుకు సిద్ధంగా ఉంటానని అన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ముస్తాబు అవుతున్న కల్వల గ్రామం

**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 22( తెలంగాణ పత్రిక)**68 వ ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఇయర్స్ బాల,బాలికల నెట్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు కల్వల గ్రామంలో జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 23, 24,25 తేదీలలో జరగనున్న ఈ పోటీలు ఉమ్మడి పది జిల్లాల నుండి సుమారుగా 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 19 ఇయర్స్ గట్కా క్రీడలు మరియు అండర్ 17 ఇయర్స్ నెట్ బాల్ క్రీడా పోటీలు నిర్వహించనున్నారని నిర్వాహకులు తెలిపారు. కాగా క్రీడల ఏర్పాట్లను ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, మరియు గ్రామ పెద్దలు, విద్యావంతులు,ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా నరేందర్, మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలను క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి పక్కా ప్రణాళికతో ఉండాలని, నిర్వాహకులను కోరారు. ఈ పోటీలను విజయవంతం చేయడానికి గ్రామస్తులు కూడా సహకరించాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లెం వీరారెడ్డి, ఆర్ ఏకాంబరం టి. సదానందము, బీడీలు సిహెచ్ ఐలయ్య విజయ్ చందర్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, సి అర్ పి .ఉదయ్, గ్రామ పెద్దలు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల.

# డిసెంబర్ 1న అథ్లెటిక్స్ పోటీలు ..

**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 22**నిజామాబాద్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 01 రోజున ఉదయం 7 గంటలకు స్థానిక పాలిటెక్నిక్ క్రీడా మైదానంలో 30 సంవత్సరాల పై బడిన నుండి 80 సం పైబడిన వారి విభాగంలో పురుషులు, మహిళా క్రీడాకారులకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్, నిజామాబాదు జిల్లా అధ్యక్షులు డాక్టర్ శీను నాయక్, జనరల్ సెక్రటరీ బద్ధం గోపిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అథ్లెటిక్స్ పోటీలో 100 మీటర్లు, 200 మీటర్లు, షాట్ పుట్, డిస్క్ త్రో, లాంగ్ జంప్ మరియు 5 కిలోమీటర్ల విభాగంలో నడక, రన్నింగ్ ఎంపిక పోటీలు ఉంటాయని వారు తెలిపారు. ఈ పోటీలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఎంపిక అయిన క్రీడాకారులను త్వరలో హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ సారి ఓవరాల్ చాంపియన్ మెన్, ఉమెన్ కి ప్రైజ్ మనీ కూడా ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని తెలియజేశారు. ఆసక్తితి గల క్రీడాకారు 200 ఫీజులు చెల్లించి ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్ కుమార్ 9440007576, ప్రధాన కార్యదర్శి బద్దం గోపిరెడ్డి 9949585065, కోశాధికారి నీతారెడ్డి 9603876541 సంప్రదించాలన్నారు. ఈసారి నేషనల్స్ తేది.31-01-2025 నుండి 03-02-2025 వరకు కేరళ నందు నిర్వహించబడును అని తెలియజేశారు.

# జూనియర్ కళాశాల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ

**విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి**

**వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత వాటి గడువు తేది పరిశీలన**

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 22 తెలంగాణ పత్రిక** వనపర్తి జిల్లా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం వెల్టురులోని జ్యోతిభా పులే రెసిడెన్షియల్ పాఠశాల,కొత్తకోట మండలం అమడబాకుల



జూనియర్ కళాశాల వసతి గృహాన్ని కలక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత వాటి గడువు తేది పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టరును పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు అవి ఎన్ని వచ్చాయి,వాటి నాణ్యత ఎలా ఉంది అనేది విద్యార్థుల కమిటీ ద్వారా పరిశీలన జరిపి రిజిస్టరులో వారి సంతకం తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా,మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా,నవంబర్ 22 ):** అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో ప్రజా పాలన విజయోత్సవ సంబురాలపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం. ఈ సమావేశానికి హాజరైన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే కేశవరావు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి

**తొగుట, నవంబర్ 22, (తెలంగాణ పత్రిక):**తొగుట మండలములోని కాన్గల్, లింగంపేట గ్రామాలలో పిఏసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతుల సంక్షేమం ధ్యేయంగా బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ముందుకు సాగారని గుర్తు చేశారు. రాష్టంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎంతగానో మేలు చేశారన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో రైతులు ధాన్యాన్ని సిద్దిపేట మార్కెట్ యార్డుకు తరలించి దాదాపుగా పది పదిహేను రోజులుగా రైతులందరూ ఇబ్బందులు పడ్డారన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటవక ముందు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొనేవారని పేర్కొన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. లాభాలు ఉన్నప్పుడు మాత్రమే ప్రైవేటు వ్యాపారులు రైతుల నుండి ధాన్యాన్ని



కొనుగోలు చేస్తారని, రైతులందరూ గమనించాలన్నారు. లాభంతో సంబంధం లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు 50 లారీల ద్వారా 400 మంది రైతుల నుండి 15,294 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించి రైస్ మిల్లులకు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమరయ్య, సొసైటీ డైరెక్టర్ శ్రీధర్, సీఈఓ గంగారెడ్డి, ఉప్పరి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే

# బండారి లక్ష్మారెడ్డి పూజలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 23 ( తెలంగాణ పత్రిక)** హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .మల్కాజ్ గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు, బీజేపీ నాయకులు గడ్డం సాయి కిరణ్ డివిజన్ మాజీ అధ్యక్షుడుడాక్టర్ చారి, మాజీ ప్రధాన కార్యదర్శి సోమి రెడ్డి, పవన్ శంకర్, చాంద్ పాషా , దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత.. అధిక దిగుబడులు..

**- ప్రత్తి సాగు, ఆయిల్ ఫాం సాగుపై అవగాహన**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 22, (తెలంగాణ పత్రిక):**రైతు వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో అధిక సాంద్రత ప్రత్తి సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు కీటక శాస్త్ర నిపుణులు డాక్టర్ రవి మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో చీడ పీడల యాజమాన్యం గురించి చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు తెలిపారు. అదేవిధంగా ఎరువుల యాజమాన్యం, మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటుక్లోరైడ్(చమత్కార్) దాని యొక్క ఉపయోగాలు, రైతుల సందేహాలకు సలహాలు సూచనలు ఇచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి రాధిక మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి, సబ్సిడీపైన ఆయిల్ పామ్ పంటసాగు గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు అయిన డాక్టర్ విజయ్



ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ పల్లవి అగ్రానమీ శాస్త్రవేత్త ఏడిఏ బాబు నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి, యంగ్ ప్రొఫెషినల్స్, విత్తన కంపెనీ బృందం, రైతులు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్ నమోదు కొరకు స్పెషల్ క్యాంపైన్ డే

**- ఇల్లంతకుంట తాసిల్దార్ రాణి**

**హుజురాబాద్ నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)**తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రంలో నూతన ఓటర్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఇల్లందకుంట తాసిల్దార్ రాణి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి



యువకులు మీ గ్రామంలో తేదీ 23 నవంబర్ 2024, 24 నవంబర్ 2024 రెండు రోజులు ప్రత్యేకంగా ఓటరు నమోదు కోసం ఎఫ్ 6, 7, 8, సంబంధించిన అర్జీలను స్వీకరించడానికి, గ్రామాల్లో బూత్ లెవెల్ ఆఫీసర్స్ పోలింగ్ లో అందుబాటులో ఉంటారని ఈ యొక్క అవకాశాన్ని నూతనంగా ఓటు హక్కు పొందే యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలి

**- ప్రాజెక్టులపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు**

**- గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి**



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 22, (తెలంగాణ పత్రిక)** :కొండపోచమ్మ సాగర్ కేసీఆర్ ఫాం హౌస్ కోసమే చేసుకున్నారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే బేషరతుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపమని చెప్పాలని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ ప్రాజెక్టుల ద్వారా లక్షల ఎకరాగలగు సాగునీరు అందిస్తూ, హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్న కొండపోచమ్మ మల్లన్న సాగర్ గోదావరి నీళ్లపై మతిభ్రమించి ముఖ్యమంత్రి, మంత్రి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అవినీతి కుంభకోణాలు చేస్తున్నది కాంగ్రెస్ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ మంత్రులేనన్నారు. వారికి ప్రాజెక్టులపై అవగాహన లేదని, కొండపొచమ్మ సాగర్, కృష్ణ పరీవాహక ప్రాంతమని, మధ్యన ఉన్నదన్నారు. కొండపోచమ్మసాగర్ నుండి నిజాంసాగర్ వరకు గ్రావిటీ కింద నీళ్ళు పంపవచ్చని తెలిపారు. ఆలేరు, భువనగిరి, కామారెడ్డి, రామాయంపేట, సంగారెడ్డి వరకు నీళ్ళు వెళ్తున్నాయన్నారు. కొండపోచమ్మ నుండి తెలంగాణలో అన్ని ప్రాంతాలకు నీరు పంపవచ్చని నిర్మాణం చేసారని పేర్కొన్నారు. కేసీఆర్ ఫాంహౌస్ కోసమే నిర్మాణం చేశారని అనడం విడ్డూరంగా ఉందన్నారు. హరీష్ రావుపై భూములు కబ్జా చేశారని అంటున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని దమ్ముంటే హరీష్ రావు నిన్న చెప్పిన సవాల్ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వీకరించాలని ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పాలన గాడి తప్పిందని మండిపడ్డారు. కేసీఆర్ పేరు చెప్పుకోకపోతే బతికే పరిస్థితులలో రేవంత్ రెడ్డి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కానీ మంత్రులు కానీ లేరని ఇద్దేవా చేశారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా వాటిని మభ్యపెట్టేందుకు కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడవే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ప్రజలు ఏమి అనుకుంటున్నారో మీరు చూడాలని, వారు అన్ని గమనిస్తున్నారని, మీకు సరైన టైంలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం వడ్లు కొనుగోలు, ఆరు గ్యారంటీలు, 24 గంటల కరెంటు ఇవ్వడంలో విఫలం అయ్యిందన్నారు. బిఆర్ఎస్ నుండి వెళ్లిన ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి తిరిగి ఎన్నికలకు రండి, ఒక్కరూ కూడా గెలవరని జోష్యం చెప్పారు. మీ తాటాకు చప్పట్లకు జూట మాటలకు అదిరేది బెదిరేది లేదని ప్రతాపరెడ్డి మండిపడ్డారు. కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, వైస్ చైర్మన్ జక్యుద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల దుర్గాప్రసాద్, అల్వాల బాలేష్, శ్యామల మల్లేశం, సీనియర్ నాయకుడు నర్సింగరావు, ఆర్కే శీను, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు దయాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మామిడి శ్రీధర్, కటిక శీను, మాజీ కో ఆప్షన్ ఖాసీం, నాయకులు ఉమర్, అహ్మద్ తదితరులున్నారు.

# ఇన్ ఫార్మర్ నేపంతో ఇద్దరు ఇద్దరు వ్యక్తులపై హత్య

**- గొడ్డలితో నరికి చంపిన మావోయిస్టులు**

**-వాజేడు ఏరియా కార్యదర్శి శాంత పేరుతో లేక విడుదల**



**తెలంగాణ పత్రిక నవంబరు 22.** ఇన్ ఫార్మర్ నేపంతో ఇద్దరు వ్యక్తులను అర్ధరాత్రి సమయంలో మావోయిస్టు నరికి చంపారు. ఈ ఘటన ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు కాలనీలో జరిగింది. పేరూరు గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్న ఊయిక రమేష్ అతని తమ్ముడు ఊయిక అర్జున్ పోలీసు ఇన్ ఫార్మర్లు పని చేస్తూ మావోయిస్టుల సమాచారం చేర వేస్తున్నారని నే పంతో నిన్న రాత్రి 11 గంటలకు పెనుగోలు కాలనీలో ఇంట్లో నిద్రిస్తున్న ఆ ఇద్దరినీ మావోయిస్టులు గొడ్డలితో నరికి చంపారు. ఈ ఘటనలో అర్జుఅక్కడక్కడే మృతి చెందారు. కోన ఊపిరితో ఉన్న రమేష్ ను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు గతంలోనే పద్ధతులు మార్చుకోవాలని వీరిద్దరిని మావోయిస్టులు హెచ్చరించినట్టు సమాచారం. ఈ ఘటనపై వాజేడు వెంకటాపురం ఏరియా మావోయిస్టులు కార్యదర్శి శాంత పేరుతో లేఖ విడుదల చేశారు. రమేషు వాళ్ళ తమ్ముడు అర్జును ఇద్దరు పోలీసులు యూనిఫారం గా పనిచేస్తున్నారని హెచ్చరించిన మారలేదని అందుకే కతం చేస్తున్నామని. లేఖ వ్రాసి విడుదల చేశారు అని పేర్కొన్నారు.




# గర్భస్థ మహిళల మరణాలను నిర్మూలించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**-కలెక్టర్ అభిలాష అభినవ్**

**ఏఎన్ఎం, ఆశ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు హైరిస్కు గర్భిణుల గుర్తింపుపై-శిక్షణ**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-22-తెలంగాణ ప్రతినిధి:-** శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో గర్భస్థ మరణాలపై వైద్యశాఖ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గర్భస్థ మహిళల మరణాలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే గర్భస్థ మహిళల మరణాలను నియంత్రించేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో హై పవర్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఏఎన్ఎం, ఆశ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు హైరిస్కు గర్భిణుల గుర్తింపు, గర్భస్థ మరణాల నియంత్రణకు చేపట్టవలసిన చర్యలపై వారానికి కొందరు వైద్యులు, సిబ్బంది చొప్పున విస్తృత శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. హై రిస్క్ గర్భస్థ మహిళలకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ హెల్ప్ లైన్ కేంద్రాల ద్వారా నలుగురు ఏఎన్ఎం, సిబ్బంది గుర్తించిన హై రిస్క్ గర్భిణీ మహిళాలకు ఒక్కొక్కరిగా ఫోన్లు చేసి, వారి ఆరోగ్య స్థితి గతుల వివరాలను తెలుసుకొని, వారికి అవసరమగు వైద్య సేవల వివరాలను తెలియజేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే హైరిస్క్ గర్భిణులకు సంబంధించిన వివరాలు, వారి స్థితిగతులకు సంబంధించి సమాచారాన్ని తెలుసుకోవడానికి నెలవారీగా సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు హైరిస్కు గర్భిణుల ఆరోగ్య వివరాలను తెలుసుకుంటూ, మెరుగైన వైద్య సేవలను సూచిస్తూ గర్భస్థ మరణాలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గర్భిణులలో హృదయ సంబంధ సమస్యలు గుర్తించినట్లయితే ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో టూడీ ఎకో వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి సంబంధిత వైద్యాన్ని అందించనున్నట్లు తెలిపారు. గర్భం దాల్చిన వెంటనే మహిళలందరూ అవసరమైన మేరకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. వైద్యుల సూచనల మేరకు వివిధ రక్త పరీక్షలను చేసుకొని మందులను వాడాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.రాజేందర్, వైద్యులు సురేష్, శ్రీనివాస్, సౌమ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## క్షతగాత్రులను ఆస్పత్రికి చేర్చిన ఏసిపి సుమన్ కుమార్

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 22, (తెలంగాణ పత్రిక):** రోడ్డు ప్రమాదంలో గాయాలకు గురైన క్షతగాత్రులను చూసి వెంటనే ఆస్పత్రికి తరలించి తక్షణ వైద్యం అందించి సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి హేమంత్ కుమార్ మానవత్వం చాటుకున్నారు. శుక్రవారం రాజీవ్ రహదారిపై పొన్నాల వద్ద ముందుగా వెళ్తున్న ఆటోను వెనుక నుండి వచ్చి డీసీఎం ఢీకొట్టడంతో ఆటో పల్టీ కొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు పిల్లలతో పాటు మరో ముగ్గురు గాయాలకు గురయ్యారు. అటుగా వెళుతున్న ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ ఈ ప్రమాదాన్ని గుర్తించి వెంటనే క్షతగాత్రులను మరో ఆటోలో సిద్దిపేట ఆసుపత్రికి తరలించి వైద్యం అందేందుకు ఏర్పాటు చేశారు. డీసీఎం డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడమే కాకుండా ప్రమాదాన్ని చేసి పారిపోతున్నట్లు గుర్తించిన ఏసిపి సమీప పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించారు. కాగా సదరు డిసిఎంను పట్టుకోనున్నట్లు ఆయన తెలిపారు.



# బిఆర్ఎస్ పాలనలాగే కాంగ్రెస్ పాలన కొనసాగుతోంది

**- దేశాన్ని మోదీ ముందుకు తీసుకెళ్తుంటే రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకెళ్తున్నారు**

**- రేవంత్ రెడ్డి స్థాయిని మర్చిపోయి మాట్లాడుతున్నారు**

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 22, (తెలంగాణ పత్రిక):** రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలాగే కాంగ్రెస్ పాలన కొనసాగుతూ ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకున్నదని, మోదీ ప్రభుత్వం దేశాన్ని ముందుకు తీసుకెళ్తుంటే, రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకెళ్తున్నారని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఒకటి రెండు ప్రారంభించినా గ్యారంటీ అమలు చేయలేక పోయారని, కొనుగోలు కేంద్రాలు ఇంత వరకు ప్రారంభించనేలేదని, రైతులు 25 శాతంకు పైగా దళారులకు అమ్మేసుకున్నారని అన్నారు. మహిళలకు ఇస్తానన్న హామీ, కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఇంత వరకు ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రధాని మోదీపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు ఏ విధంగా బుద్ధి చెప్పారో అలాగే రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్తారన్నారు. రేవంత్ రెడ్డి స్థాయిని మరచిపోయి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ 1 నుండి 5 వరకు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నామని, ప్రభుత్వ వైఫల్యాలపై ర్యాలీలు నిర్వహించి నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామని,13 సంవత్సరాల పాలనలో రావలసిన వ్యతిరేకత కేవలం 12 నెలలకే ఈ ప్రభుత్వంపై వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎరుపుల వెంకటరమణ, పూదారి నందన్ గౌడ్, యెల్లు రాంరెడ్డి, బీజేపీ మెదక్ పార్లమెంట్ కోకన్వీనర్ నలగామ శ్రీనివాస్, బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, బీజేపీ ఏస్సి మోర్చా అధ్యక్షులు శివకుమార్, సిద్దిపేట జిల్లా కార్యదర్శి శశిధర్ రెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, మండలాల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, రామ్ రెడ్డి, బాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, ఐలయ్య యాదవ్, మన్నె శ్రీనివాస్, నీల సత్యం, అసెంబ్లీ కో కన్వీనర్ సురేష్ నాయకులు కోదాండం శ్రీనివాస్ రెడ్డి, కట్ట భాగ్యలక్ష్మి, పెండ్యాల శ్రీనివాస్, నాయిని సందీప్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మాదిగల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన మంగపేట మండలం అంబేద్కర్ యువజన సంఘం

**మంగపేట నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)** మంగపేట మండల కేంద్రంలో మాదిగల మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఈ నాయకులు అంబేద్కర్ యొక్క విగ్రహా న్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసే దాంట్లో డబ్బులు ఇచ్చిన వారి పేర్లను మాత్రమే ఈ శిలాఫలకాల మీద గాని అంబేద్కర్ యొక్క ఉత్సవాలలో గాని కలుపుకుంటామని అంబేద్కర్ సంఘంలో ఉండబడిన సీనియర్ నాయకులు అయినా పెద్దలు మాదిగలను అవమానపాలు చేసినారు అందులో భాగంగానే వారు తీసిన కరపత్రాలలో గాని మాదిగ సామాజిక వర్గాలకు చెందిన నాయకులను గాని గ్రామ కమిటీ అధ్యక్షులను గాని ఆ కరపత్రాలలో పెట్టకుండా మాదిగలను కించపరచడం జరిగింది అదేవిధంగా ఈ మండల కేంద్రంలో మాకు అవమానం జరుగుతుంటే మా మాదిగ సామాజిక వర్గం అందరం కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని ఆ యొక్క అంబేద్కర్ సంఘము యొక్క వారిని మేము ప్రత్యేకించి ప్రశ్నిస్తున్నాం ఎందుకంటే మాదిగ సామాజిక వర్గం మంగపేట మండలంలో పూర్తిస్థాయిలో లేరా లేకపోతే ఒకే సామాజిక వర్గం మాల సామాజిక వర్గం నేతకానీ సామాజిక వర్గమే ఉన్నదా అనేది మేము ముక్క కంఠం తోటి ప్రశ్నిస్తున్నాం ఈ మండలంలో దళితుల మధ్య స్విచ్చులు పెడుతున్నది అంబేద్కర్ సంఘంలో ఉండబడిన సీనియర్ నాయకులే మాల మాదిగని విభేదాలు తీసి గొడవలకు దారితీస్తున్నారు కాబట్టి అతి త్వరలో మంగపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద మాదిగల నుండి అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టడానికి మాదిగలమంతా తీర్మానించుకోవడం జరిగింది అలాగే ఈ మండలంలో మాదిగలు ఆదివాసీల తోటి పూర్వం నుండి కలకలసి వారితోటే ఉంటున్నం కాబట్టి మేము వారికి పూర్తిస్థాయిలో అన్ని విషయాలలో మద్దతుగా ఉంటామని ముక్తకంఠం తోటి మేము తెలియజేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో వేంపల్లి మల్లేష్ మాదిగ పరికి శీను మాదిగ ఎల్ పి రవి మాదిగ ఎమ్మెల్యే చంద్రరావు మాదిగ గుగ్గిళ్ళ సురేష్ మాదిగ వ్యాసం హరీష్ మాదిగ ఇసంపెల్లి సురేందర్ మాదిగ గుగ్గిళ్ళ నరసింహారావు మాదిగజర్ల రాజు మాదిగ పాలమాకుల సోమనసయ్య మాదిగ గాజర్ల శీను మాదిగ ఎమ్మెల్యే సారయ్య మాదిగ లంజపల్లి రాజు మాదిగ లంజపెల్లి పెద్ద శీను మాదిగ లంజపల్లి చిన్న శీను మాదిగ మరియు మాదిగ సామాజిక వర్గం పాల్గొన్నారు.



# రేపటి నుంచి బాచారంలో ఉర్సు ఉత్సవాలు

**బాచారం దర్గా పీఠాధిపతి సోఫి షా ఎస్దాని శుత్తారి ఖాద్రి పిలుపు**

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 22: తెలంగాణ పత్రిక:** పాపన్నపేట మండల పరిధిలోని బాచారం గ్రామంలో హజరత్ ఆరిఫ్ ఏ కామీళ్ సోఫి షా మహమ్మద్ ఉస్మాన్ అలీ శుత్తారి ఖాద్రి సరమది సర్ మస్త్ ఖలందరి రహమతుల్లా అలై 50వ ఉర్సు షరీఫ్ ఉత్సవాలను పురస్కరించుకుని. ఉర్సు ఉత్సవాల కరపత్రాలను కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఉర్సు ఉత్సవాల యొక్క గంధం వివరాలు తేదీ 24-11-2024 ఆదివారం సాయంత్రం 5 గంటల అసర్ ప్రార్ధనల నుండి రాత్రి ఇషా ప్రార్ధనల వరకు ఉంటుంది మధ్యలో ఫాతెహా కూడా నిర్వహిస్తారు తర్వాత భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఉర్సు ఉత్సవాలలో పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉర్స్ ఉత్సవాలు శహెజదఏ గులాం నవాజ్ హజరత్ సోఫిషా మహమ్మద్ జాకీర్ హుస్సేన్ జిషాన్ పాషా అల్ మారుఫ్ నవాజ్ అలీ షా ఖాద్రి శుత్తారి సజ్జద నశిన్ సూఫీ నగర్ నిర్మల్ అద్దిక్షత వహిస్తారుని అన్నారు. ఈ ఉర్సు ఉత్సవాల్లో సయ్యద్ కాశిఫ్ పాషా బందనవాజి హైదరాబాద్ నుంచి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేకంగా భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. కాబట్టి భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని బాచారం దర్గా పీఠాధిపతి సోఫి షా ఎస్దాని. శుత్తారి ఖాద్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉర్సు ఉత్సవాల కరపత్రాలను దర్గా కమిటీ విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.



# కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న రాచపల్లి, నాగంపేట ప్రధాన రహదారి కల్వర్టు

**- శిథిల వ్యవస్థకు చేరిన కల్వర్టు**

**- ఏదైనా ప్రమాదం జరిగితే గాని పట్టించుకుంటారా?**

హుజురాబాద్ నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)ఇల్లందకుంట మండల పరిధిలోని రాచపల్లి నుండి నాగంపేట మధ్యన ఉండే ప్రధాన రహదారి కల్వర్టు శిథిలావస్థకు చేరింది. దీంతో ఎప్పుడు కులుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఏదైనా ప్రమాదం జరుగుతేనే పట్టించుకుంటారా అని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ కల్వర్ట్ మీదుగా ప్రధానంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు వెళ్లే భారీ వాహనాలు రాకపోకలు ఎక్కువగా సాగిస్తుంటారు. గత సంవత్సరం వర్షాల వరదల తాకిడికి ఈ కల్వర్టు పూర్తిగా కుంగి ధ్వసంమైంది. ఈ మార్గం ప్రధానంగా నాగంపేట, రాచపల్లి మీదుగా వంతడుపుల, వావిలాల, బుజునూర్, సీతంపేట ను కలుపుతుంది. స్కూల్ బస్సులు కూడా ఈ మార్గం గుండానే వెళుతూ ఉంటాయి. ఇంత రద్దీగా ఉండే కల్వర్టును ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం పోవడం ఏమిటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు ఈ కల్వర్టును తొలగించి కొత్తగా కల్వర్టును నిర్మించి అందుబాటులోకి తేవాలని స్థానిక గ్రామాల ప్రజలు ప్రయాణికులు, రైతాంగం కోరుతున్నారు.



# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న ముద్దముల పరమేశ్వర్ రెడ్డి,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)** రామంతాపూర్ వెంకట్ రెడ్డి నగర్ లో శ్రీ శ్రీ శ్రీ త్రీ శక్తి నల్ల పోచమ్మ దేవాలయం విగ్రహా శిఖర కలశ ధ్వజ ప్రతిష్ట మహోత్సవం లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమం లో దేవాలయం ఛైర్మెన్ గడ్డం సాయికిరణ్ ,అధ్యక్షులు ఆవుల సుధాకర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ యండపల్లి సుదర్శన్ రెడ్డి,తొఫిక్ పచ్చిమాటల్లా అనిల్ గౌడ్ ,ఎడమ నవీన్ రెడ్డి,వెంకట్ రెడ్డి నగర్ కాలనీ పెద్దలు బిలకంటి యాదయ్య, నరసింహ ,శ్రీరాములు ,శ్రీనివాస్ చారి,జి స్వామి ,ఏ స్వామి ,పాశం రవీందర్ రెడ్డి నరసింహ. బాల్లయ.చెవెల్లి కిషోర్, సురేష , సునీల్,సిద్దులు,రాఘు,మల్లేష్ చందు, భను, రాజేష్ , భాస్కర్ ,సుమిత్,శివ , అశోక్ , రాజశేఖర్, నారాయణ, పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్




**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)**బొంగ అన్న చందంగా బి ఆర్ఎస్ నాయకుల తీరు ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ అన్నారు. శుక్రవారం తొర్రూర్ లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా దోపిడి చేసిన బీఆర్ఎస్ కుహన నేతల్లారా మీరు చెప్పే మాయమాటలకు ఈ తెలంగాణ ప్రాంత ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరనే సంగతి మరిచిపోవద్దన్నారు. విధానాల వల్లనే తెలంగాణ ప్రాంత ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి పార్లమెంటు ఎన్నికల్లో బొందపెట్టిన మీ తీరు మారకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆనాడు మీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజల బాధలు కనిపించలేదా అని ఆయనప్రశ్నించారు. మీ పాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసగించిన నీచ చరిత్ర మీది అన్నారు. ధరణి పేరుతో వేలాది ఎకరాల భూములను కబ్జా చేసి ఆర్థిక దోపిడీకి పాల్పడ్డ చరిత్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులది అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నిష్పక్షపాతంగా పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ఏకైక లక్ష్యంగా, ఎలాంటి స్వార్థ రాజకీయాలకు తావు లేకుండా సేవా దృక్పథంతో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలు బరిలో పోటీ చేసి గెలుపొందిన సమ్మక్క సారక్క వారసులు చాకలి ఐలమ్మ సాహసం కలిగిన వీర వనితలు యశస్విని ఝాన్సీ రెడ్డిలన్నారు. పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో పని చేస్తున్న నిస్వార్థ నాయకురాళ్లపై, కాంగ్రెస్ పార్టీ, పై బురద జల్లాలని చూస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులకు రాజకీయ పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఇందిరమ్మ పాలనలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆకాంక్షించి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వడం జరిగిందని, ఆయన ఈసందర్భంగా గుర్తు చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు రాష్ట్రంలో ఏ ఒక్కరి కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయకుండా,ప్రజలకు ప్రశ్నించే అధికారం లేకుండా చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ,నిరంకుశ పాలన కొనసాగించిన బి ఆర్ఎస్ నాయకులు అధికారం పోయి 11 నెలలు గడవకముందే "గుమ్మడికాయ దొంగలు ఎవర్రా అంటే జబ్బలు చరుచుకున్న తీరుగా " బి ఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సరికాదన్నారు. అటవీ ప్రాంతంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా గిరిజనులపై ఫారెస్ట్ అధికారులతో దాడులు చేసిన నీచ సంస్కృతి బి ఆర్ఎస్ పార్టీ నాయకులదన్నారు. ఇలాంటి "వ్యక్తులే అవ్వకు బువ్వ పెట్టలేని వాడు చిన్నమ్మకు బంగారు గాజులు చేపిస్తానన్న చందంగా" మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ నాయకుల్లారా కాంగ్రెస్ పార్టీ పైన గాని ఎమ్మెల్యే ఝాన్సీ రెడ్డి ల పైన కానీ తప్పుడు మాటలు మాట్లాడితే, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మీ మాటల్లో గాని మీపార్టీ మాటల్లో ఏదైనా నిజం ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులమైన మేము బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జాటోత్ రవి, ధర్మారం మహేందర్, నడిగడ్డ సంపత్, మొగిలి, బానోత్ సాగర్, మధు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాజన్న ఆలయ ఉద్యోగికి పదోన్నతి కల్పించిన ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి.....



**వేములవాడ నవంబర్ 22 రాజన్న సిరిసిల్ల జిల్లాతెలంగాణ దినపత్రిక**వేములవాడ రాజన్న ఆలయంలో రికార్డు అసిస్టెంట్ పనిచేస్తున్న నీలి సుశీల్ కుమార్కు జూనియర్ అసిస్టెంట్ పదోన్నతి కల్పిస్తూ ఈవో కె వినోద్ రెడ్డి చేతులమీదుగా సుశీల్ కుమార్ కు జూనియర్ అసిస్టెంట్ గా ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్ ,పర్యవేక్షకురాలు పూజిత,సీనియర్ అసిస్టెంట్ పురాణం వంశీ మోహన్ ,లు ఉన్నారు.

## కొండపోచమ్మ దేవస్థానం పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 22, (తెలంగాణ పత్రిక):** పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం కొండపోచమ్మ దేవస్థానం పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రముఖ అడ్వకేట్ గోపాలరావు పంతులు, ములుగు అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, తీగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, మైనార్టీ నాయకులు ఇక్బాల్ , సంపత్ సేటు, జానీ, యువజన నాయకులు అనిల్, కరుణాకర్ రెడ్డి, సేవల అధ్యక్షులు క్యాసారం బాబా, మామిడి కృష్ణ, జింతం శ్రీనివాస్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):** క్రీడలు మనోధైర్యాన్ని మరియు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అన్నారు. ప్రతి ఏటా డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించే క్రమంలో భాగంగా శుక్రవారం మహిళ శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. స్వయంగా దివ్యాంగులతో క్యారమ్స్ , చెస్ మరియు షార్ట్ పుట్ వేసి దివ్యాంగులను ప్రోత్సాహపరిచారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయిలో జరగబోయే క్రీడల పోటీలో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని శారద మాట్లాడుతూ దివ్యాంగులను ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి ఏటా జిల్లా స్థాయిలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేటగిరి వారిగా సీనియర్స్, జూనియర్స్ విజేతలను ఎంపిక చేసి జిల్లా స్థాయిలో నిర్వహించబోయే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజు విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఇన్చార్జి జయదేవ్, సెవెంత్ వార్డు కౌన్సిలర్ ముత్యాల శ్రీదేవి బుచ్చి రెడ్డి, సెక్టోరియల్ ఆఫీసర్ రంగనాథ్, సౌందర్య పిడి మరియు ఎస్జీఎఫ్ సెక్రెటరీ పిఈటిలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగులు అభయ జ్యోతి సచిన్ సంస్థ మరియు మనో చైతన్య స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

# డఫోడిల్స్ పాఠశాలలో ఎన్ సీ సీ దినోత్సవ వారోత్సవాలు

## దేశ సేవకు ఎన్‌సీసీ అనేది ఒక చక్కని వేదిక
## డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాలలో
## కరస్పాండెంట్ చింతల నరేందర్




**నర్సంపేట నవంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**దేశ సేవకు ఎన్‌సీసీ అనేది ఒక చక్కని వేదిక అని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరేందర్ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలో డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరేందర్,కేర్ టెకర్ వెంకటరత్నం ఆధ్వర్యంలో ఎన్‌సీసీ దినోత్సవ వారోత్సవాలుఘనగాం నిర్వాహించి ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ...భవిష్యత్ తరాలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదు... మంచి వాతావరణం అని మొక్కలు నాటడం ప్రతి విద్యార్థి జీవితంలో అలవర్చుకోవాలని విద్యార్థులు ఎన్ సి సి ద్వారా వ్యక్తిత్వ వికాసం నాయకత్వ లక్షణాలు నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధికమించ వచ్చని మానసికంగా, శరీరకంగా బలపడి పోలీస్, ఆర్మీ, సివిల్స్ ఉద్యోగాలపై కూడా ఆసక్తి పెరుగుతుందని ముఖ్యంగా సేవా దృక్పథం పెరిగి సమాజంలో సేవా చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# జై వాసవి.. జై జై వాసవి,, రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య మహా సభ.. ప్రమాణ స్వీకార మహోత్సవం ..

**వేములవాడ నవంబర్ 22రాజన్న సిరిసిల్ల జిల్లాతెలంగాణ దినపత్రిక** సంఘ శ్రేయోభిలాషి ఐన మిమ్మలను జిల్లా కార్య వర్గ సభ్యులకు గా తీసుకోవడం జరిగింది.. కావున మీరు మీ కుటుంబసభ్యులు మరియు మిత్రులు అందరూ, ప్రమాణ స్వీకారా కార్యక్రమం కు ఆహ్వానిస్తున్నము,, ( హాజరు కాగలరని కోరుతున్నాము.)????స్థలం. శ్రీ రాజ రాజేశ్వర వాసవి కళ్యాణ మంటపం, వాసవి సత్రం వేములవాడ, సమయం. 12.00 గ. కు సత్రం లొ కార్తీక మాసం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దర్శనం చేసుకొని,భోజనం చేసుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య అధ్యక్ష కార్యా వర్గ ప్రమాణ స్వీకారా కార్యక్రమం లొ పాల్గొందాం.. జై వాసవి, జై జై వాసవి .. మీ బుస్సా దశరథం అధ్యక్షులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య మహా సభ. మరియు కార్య వర్గం. ఒక కార్యక్రమం లో పేర్కొన్నారు




# విద్యార్థులకు ప్రతి శుక్రవారం స్ఫూర్తి పేరుతో కెరీర్ గైడెన్స్

## - విద్యార్థులు బాల్యం నుంచే ఒక నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకోవాలి
## - పదవ పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షలను ఎలాంటి భయం లేకుండా రాయాలి
## - ఇప్పటి నుంచే ఒక పద్ధతి ప్రకారం చదివితే సులువుగా మంచి మార్కులు సాధించవచ్చు
## - అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్




**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 22 తెలంగాణ పత్రిక** వనపర్తి జిల్లా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటికి అనుగుణంగా చదవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ సూచించారు.జిల్లాలోని అన్ని కే.జి.బి.వి లు,ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ప్రతి శుక్రవారం స్ఫూర్తి పేరుతో కెరీర్ గైడెన్స్,పరీక్షల సన్నద్ధత పై తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం వనపర్తి కస్తూర్బా బాలికల విద్యాలయంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ప్రేరణ తరగతి నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే ఒక నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకోవాలని వాటికి అనుగుణంగా చదవాలని సూచించారు.డాక్టర్ కావాలన్న,బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగం సంపాదించాలన్న ఎలాంటి కోర్సులు తీసుకోవాలి,వాటికి ఏ విధంగా సిద్ధం కావాలి అనేది విద్యార్థులకు వివరంగా వివరించారు. వైద్య రంగంలో ఎన్ని రకాల కోర్సులు ఉన్నాయి వాటినీ సాధించడానికి పోటీ పరీక్షలు ఏవిధంగా ఉంటాయో తెలియజేశారు.పదవ పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షలను ఎలాంటి భయం లేకుండా రాయాలని,ఇప్పటి నుంచే ఒక పద్ధతి ప్రకారం చదివితే సులువుగా మంచి మార్కులు సంపాదిస్తారని సూచించారు.జిల్లా వైద్య అధికారి డా.శ్రీనివాసులు, ఎన్.సి.డి.ప్రోగ్రాం ఆఫీసర్ డా.రామచంద్ర రావు సైతం వైద్య విద్య పై తమ విద్యా అనుభవాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జి.సి.డి ఓ శుభలక్ష్మి, స్కూల్ అసిస్టెంట్ కిరణ్,పల్ల శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గజ్వేల్ పేరును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలి

## - గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 22, (తెలంగాణ పత్రిక):** క్రికెట్ లో మరింతగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గజ్వేల్ పేరును నిలబెట్టాలని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. జాతీయస్థాయి క్రికెట్ ఇండియా టీంకు సెలెక్ట్ అయి ఛాలెంజర్ ట్రోఫీ టీం 24 ఇండియా బి టీంలో ఆడుతున్న గజ్వేల్ కు చెందిన ప్రశాంత్ ను శుక్రవారం క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రశాంత్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి గజ్వేల్ కు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రశాంత్ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ లో రాణించి గజ్వేల్ కు పేరు తీసుకురావాలని పలువురు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, వైస్ చైర్మన్ జక్యోద్దిన్, బిఆర్ఎస్ నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగరావు, బెండ మధు, నవాజ్ మియా, ఉప్పల మెట్టయ్య, దుర్గ ప్రసాద్, గంగిశెట్టి రాజు, మల్లేశం, దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఖాసిం, అజీజ్, ఉమర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# 55వ డివిజన్ భీమారం లో బిఆర్ ఎస్ అధ్యక్షులు అటీకం రవీందర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దాస్యం జన్మదిన వేడుకలు




హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 22(తెలంగాణ పత్రిక)హనుమకొండ జిల్లా 55 వ డివిజన్ భీమారం లో బిఆర్ఎస్ అధ్యక్షులు అటికం రవీందర్ ఆధ్వర్యం లో మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే, హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు సంగాల విక్టరీ బాబు మాట్లాడుతూ దాస్యం వినయ్ భాస్కర్ కు బి ఆర్ ఎస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో రైతులకు ప్రజలకు ఎంతో మేలు చేశారని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారని కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వృద్ధాప్య పింఛన్లు ఇలాంటివి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. రానున్న రోజుల్లో కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ముందుకు తీసుకు వస్తారా అని ప్రజలు బి ఆర్ యస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింతల లక్ష్మణ్ యాదవ్, పోగుల రమేష్, నాతి సమ్మయ్య రాయి కంటి సురేష్, గుంజే సాయికుమార్, పోరెడ్డి శ్రీనివాస్, సంగాల సరోజన, బేతల్లి యాకయ్య, నమ్మిండ్ల రవి, బూర రాంరాజ్, బూర కిట్టు, ఉప్పు ప్రభాకర్, ఉప్పు రమేష్, దేవర సమ్మయ్య, మెరుగోత్తు రఘు, జక్కుల శెంతన్, గడ్డం భగత్, గాదే మహిపాల్, పల్లపు రవికుమార్, కొండేటి హరీష్, ఫెరోజ్ బి ఆర్ యస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభాయ ఆంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవం లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)**శుక్రవారం రామంతపూర్ లోని లక్ష్మి నారాయణ కాలనీ లో గల శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవస్థానం వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి,కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్త లూకాస్ ,అధ్యక్షులు నాగేశ్వరరావు , బిక్షపతి చారి మధుబాబు సుధాకర్ సురేందర్ రెడ్డి శ్రీధర్ ప్రసాద్ ఎస్కే జాకీర్ అరవింద్ బాబు కాగితపల్లి శ్రీను వేణు వి ఎన్ వి కే ప్రసాద్ బ్రహ్మాచారి నామని నాగరాజు నరసింహులు చారి యాదగిరి చాట్ల శంకరయ్య పాండురంగ చారి బెస్త రవి కేశవరెడ్డి శ్రీశైలం మల్లు బాయ్ లక్ష్మి శిరీష నర్మదా ఝాన్సీ స్వరూప ప్రకృత జయ పుష్పలతసభ్యులు తదితరులు పాల్గొన్నారు



# మతిస్థిమితం లేని గోపమ్మ ను చేరదీసిన సఖి సెంటర్ నిర్వాకులు

–పాస్టర్ రుబెన్ , జన్ను శ్రీను



**నర్సంపేట నవంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ పల్లెపాడు దామోదర్ ఆధ్వర్యంలో నడుస్తున్న సఖి సెంటర్ సెంటర్ నర్సంపేట మండలం సంజీవ నగర్ కు చెందిన మతిస్థిమితం లేని మధ్యల గోపమ్మ వయసు 29 సంవత్సరాలు తన అమ్మా నాన్న ఇద్దరూ చనిపోయారు తోబుట్టువులు ఎవరూ లేరు తనకి చిన్నతనంలోనే తలకి బలమైన దెబ్బ తగిలి అప్పటినుంచి మానసిక స్థితి బాగా లేదని చుట్టుపక్కల వాళ్ళు తెలియజేశారు, గత పది రోజుల కిందట తన తల్లి చనిపోవడంతో అనాధగా మిగిలిన ఆ మహిళను చూసి ఆ కాలనీ సభ్యులు పాస్టర్ రుబెన్ , జన్ను శ్రీను , సఖి సెంటర్ వరంగల్ వారిని సంప్రదించగా సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ వల్ల శ్రీలత , వెంటనే స్పందించి వారి స్టాఫ్ అయిన కేసు వర్కర్ తిరుమల మరియు సిబ్బందిని నర్సంపేటకు పంపించి స్థానికులు మరియు నర్సంపేట పోలీస్ స్టేషన్ టౌన్ సిఐ రమణమూర్తి ఎస్సై గూడ అరుణ్ ల సహాయంతో మధ్య గోపమ్మను రెస్క్యూ చేయటం జరిగింది, అలాగే తనకు శాశ్వత వసతి కూడా కల్పించడం జరిగినది, స్థానికులతో ఇందులో భాగంగా సఖి సెంటర్ సేవల గురించి వర్కర్ తిరుమల మాట్లాడుతూ... సఖి సెంటర్ ద్వారా బాధిత మహిళలకు 24 /7 ఉచితంగా మహిళలకు మరియు పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల బాలికల రక్షణ మరియు భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్ సహాయం న్యాయ సహాయం వైద్య సహాయం తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తున్నామని మరియు అత్యవసర పరిస్థితులలో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైఫ్ 181 కి కాల్ చేసినట్లయితే రిస్కు చేయడం జరుగుతుందని చెప్పడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది డ్రైవర్ రాజు ఉష మధ్యల రారాజు సంజీవ నగర్ లో ఉన్న మహిళలు పురుషులు జన్ను బాబు అనాధకు సహకరించడం జరిగింది.

## భవిష్యత్ భారత రాజకీయాలపై రాజకీయ శిక్షణ తరగతులుడాక్టర్ సుదర్శన్ బాలబోయిన



**దుబ్బాక ప్రతినిధి,నవంబర్22(తెలంగాణ పత్రిక):**భవిష్యత్తు భారత రాజకీయాలపై నాలుగు రోజులపాటు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు పూలే-అంబేడ్కర్ సెంటర్ ఫర్ పిలసాఫికల్ అండ్ ఇంగ్లిష్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బాలబోయిన సుదర్శన్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కేంద్రంలో డిసెంబర్ 5 నుంచి 8 వ తేదీ వరకు నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు.తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి 20 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అన్ని వర్గాల వారు దరఖాస్తులు చేయవచ్చని ఆయన తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 24 వరకు %ఖుంఎవం2022ఏస్త్రమ్ఖిఅశ్రీ. ఎశీఎ% కు పంపాలని సూచించారు. ఇందుకు కనీస విద్యార్హత డిగ్రీ ఉండాలని పేర్కొన్నారు. సామాజిక కార్యకర్తలకు, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ ఆర్గనైజేషన్ లో పనిచేసే వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు ఆయన వెల్లడించారు. కేవలం రూ.150 మాత్రమే చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి నాలుగు రోజులపాటు ఉచిత భోజనం, వసతి కూడా కల్పిస్తారని వెల్లడించారు. ఆసక్తి గల యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రాత్రిపూట ఇళ్లలో దొంగతనాలు చేసే అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

### 25 లక్షల విలువ గల 37 తులాల బంగారం 8 తులాల వెండి మరియు ఒక టీవీ స్వాధీనం







**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 22 (తెలంగాణ పత్రిక )**నేరస్తుని వివరములు మాలోతు హాచ్య ఏ చిరంజీవి ఏ రమేష్ తండ్రి హంజరియా వయసు 37 కులం లంబాడి ట్రాక్టర్ డ్రైవర్ వడ్డేపల్లి చర్చి హనుమకొండ.నేటివ్ ప్లేస్ నడిగడ్డ తండా చెన్నారావుపేట మండలం వరంగల్ జిల్లా హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ ఇట్టి నేరస్థుడు గతంలో తిరుపతికి వెళ్లి అక్కడ అనుమానాస్పదముగా అరెస్టు కావడం జరిగింది. ఆ తర్వాత పెళ్లి చేసుకొని నడిగడ్డ తండా చెన్నారావుపేట మండలం నుండి 15 సంవత్సరాల క్రితం వడ్డేపల్లి కి వచ్చి కిరాయికి ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్ గా, కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇట్టి కూలీ డబ్బులు తన వ్యసనాలకు సరిపోక దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు ట్రాక్టర్ డ్రైవర్ గా మరియు కూలి పనికి వెళ్ళినప్పుడు తాళం వేసిన ఇళ్లను గమనించి దొంగతనాలు చేసేవాడు ఇలా 2019 నుండి ఇప్పటివరకు మొత్తము 11 దొంగతనాలు కే యూ సి ఇంతజగ్గర, మడికొండ, స్టేషన్ఘన్పూర్, పోలీస్ స్టేషన్ల పరిధిలో చేయడం జరిగింది. ఇట్టి దొంగలించిన సొత్తు నుండి తన జల్సా లకు మరియు వ్యక్తిగత అవసరాలకు వాడుకోగా మిగిలిన దొంగ సొత్తును తన వద్ద దాచి పెట్టుకున్నాడు ఇట్టి చోరీలపై అప్ర మత్తమైనా పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి పోలీసులకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించి నిందితుడిని గుర్తించడం జరిగింది. శుక్రవారం నేరస్థుడు తన వద్ద ఉన్న దొంగ సొత్తును వరంగల్ ప్రాంతంలో బంగారు షాపులలో అమ్ముటకు వెళుతుండగా కేయుసి క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా ఇట్టి వ్యక్తి చేతిలో ఒక సంచి పట్టుకొని అనుమానస్పదముగా వెళుతుండగా అతనిని పట్టుకొని విచారించగా తను చేసిన నేరాలు ఒప్పుకున్నాడు వెంటనే ఇట్టి వ్యక్తిని మధ్యవర్తుల సమక్షంలో విచారించి తన వద్ద ఉన్న వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో చేసిన 11 కేసులకు చెందిన దొంగ సొత్తు 37 తులాల బంగారం మరియు ఎనిమిది తులాల వెండి మరియు ఒక టీవీ స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి కేసులను ఛేదించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి బాలాజీ వరప్రసాద్ కే యూ సి ఇన్స్పెక్టర్ ఎస్ రవికుమార్ సిసిఎస్ సిబ్బంది ఏఎస్ఐ శివకుమార్ హెడ్ కానిస్టేబుల్ లో మొన్న వేణుగోపాల్ కానిస్టేబుల్ సదానందం కేయుసి క్రైమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నర్సింగరావు అహ్మద్ పాషా కానిస్టేబుల్ రవిప్రసాద్ లను ప్రత్యేకంగా ఏసిపి దేవేందర్ రెడ్డి అభినందించారు.

## సర్కార్ దవాఖానాలపై దృష్టి సారించాలి.. ప్రైవేట్ దోపిడీ అరికట్టాలి..పి వై ఎల్




( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 22:సర్కార్ దవాఖానాలపై దృష్టి సారించి సకల సౌకర్యాలు కల్పించాలని పి.వై.ఎల్ జిల్లా కార్యదర్శి కందాల రంగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల సర్వేలో భాగంగా పీవైఎల్ నాయకులు శుక్రవారం స్థానిక పిహెచ్సి ని సందర్శించారు. ఈ మేరకు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రైవేటు ఆసుపత్రులు పేద ధనిక తేడా లేకుండా అవసరం లేని టెస్టులు, స్కానింగ్ ల తో దోచుకుంటున్నాయన్నారు. అన్ని గవర్నమెంట్ ఆసుపత్రులలో అన్ని రకాల ఆధునిక యంత్రాలతో పాటు డాక్టర్లను, వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు. జిల్లా దవాఖానాలను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే దశలవారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో జానకి రాములు.,ఆనంద్, అశోక్,సాంబయ్య, సాగర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ఆత్మహత్యల నివారణకై చర్యలు చేపట్టండి- ఎమ్మెల్యే

- ట్రిపుల్ ఐటి ఆకస్మిక తనిఖీ సౌకర్యాలపై ఆరా
- వైస్ ఛాన్సర్ తో సమస్యలపై చర్చ
- ఆత్మహత్యలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచన
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే



**నిర్మల్ జిల్లా బాసర (లోకేశ్వరం) నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):** ఇటీవల బాసర ట్రిపుల్ ఐటీలో స్వాతి అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం, పెద్ద మొత్తంలో విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టడంతో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ట్రిబుల్ ఐటీని సందర్శించి సమస్యలపై ఆరా తీశారు. ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయన్న విషయంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకొని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ఏదైనా సమస్యలుంటే తనకు నేరుగా కాల్ చేయాల్సిందిగా సూచించారు. ఏదైనా కష్టం వస్తే ఆత్మహత్య పరిష్కారం కాదని సమస్యను తోటి మిత్రులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకుల దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యతో ఏదైనా సాధించగలుగుతామని, మనిషికి ఆస్తులు, అంతస్తుల కంటే విద్యనే ప్రాధాన్యమని చెప్పారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ట్రిపుల్ ఐటీలో బోధన, క్రీడా, ఇతరత సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ తో సమావేశమయ్యారు. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు అందుతున్న ప్లేస్మెంట్స్ ను అడిగి తెలుసుకున్నారు. ఏయే కంపెనీల్లో విద్యార్థులు ఉద్యోగాలకు సెలెక్ట్ అవుతున్నారన్న విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రిబుల్ ఐటీ అధ్యాపకులు ఎమ్మెల్యేకు కొన్ని సమస్యలను తెలియజేశారు. సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. తాను ఇచ్చిన మాట ప్రకారం విద్య పైనే ప్రధాన దృష్టి సారిస్తానని అందులో భాగంగానే పలుమార్లు ట్రిపుల్ ఐటీని సందర్శించడం జరిగిందని, సమస్యలపై మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తానన్నారు. ఆయన వెంట భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, నాయకులు వెంగల్ రావు తదితరులు ఉన్నారు.

## ఫోటోగ్రాఫర్ కు ఆర్థిక సాయం



**పాలకుర్తి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):**పాలకుర్తి మండల కేంద్రంలోని ఈరవెన్ను గ్రామంలో తోటి ఫోటోగ్రాఫర్ మిత్రుడు సట్ల మహేందర్ తండ్రి సట్ల ఉప్పలయ్య ఇటీవల మరణించండంతో పాలకుర్తి మండలంలోని ఫోటోగ్రాఫర్లు రూ 12వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పట్టూరి శ్రీనివాస్, మండల అధ్యక్షులు రాపోలు రాము, కార్యదర్శి గజ్జి రాజు, గౌరవ అధ్యక్షులు ఎడవల్లి వెంకన్న, బెల్లి బాలరాజు, ఎండీ పాషా, చిలువేరు మహేష్, ఆక్కల రమణశ్రీ, కాకర్ల రమేష్ పాల్గొన్నారు.

# చదువుతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యం ఎస్సై రాజేష్

### సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్,







**టేక్మాల్ నవంబర్ 22: తెలంగాణ పత్రిక:**టేక్మాల్ చదువుతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని ఎస్సై రాజేష్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో టేక్మాల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రభుత్వ మోడల్ స్కూల్ లో మహిళల రక్షణ- వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ రాజేష్, ఉప్పులేటి నరేష్ హాజరై ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మారుమూల గ్రామాలలో బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి చదువుతూనే సమాజంలో ఉన్నంత స్థానం సాధించవచ్చని విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అప్పుడే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారన్నారు. మీరు చదువుకున్న పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు కావాలని మీరు సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థిని విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం శ్రీలత, సౌమ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిలు, భారతి, పోలీస్ సిబ్బంది రామకృష్ణారెడ్డి, కృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

# రైతులు ధాన్యాన్ని పంటక్షేత్రాల్లోనే ఆరబెట్టి తేవాలి





**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 22( తెలంగాణ పత్రిక)**మండలంలోని ఉప్పరపల్లి కాట్ర పెల్లి వెంకటగిరి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను దన్నసరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మర్రి రంగారావు మరియు వ్యవసాయ అధికారి బి వెంకన్న శుక్రవారం ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూరైతులు తమ ధాన్యాన్ని పంట క్షేత్రాల్లోనే తుర్పాల పట్టి, మట్టి పెల్లలు లేకుండా శుభ్రపరచి తేమశాతం ఎక్కువగా లేకుండా,ఆరబెట్టుకొని రావాలని తద్వారా ధాన్యం కొనుగోలు ఆలస్యం కాకుండా ధాన్యం కాంటాలు నిర్వహించబడతాయని త్వరగా ఎగుమతులు జరుగుతాయని ధనసరి వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మర్రి రంగారావు అన్నారు. ఉప్పరపల్లి, కాట్రపల్లి, వెంకటగిరి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సన్న రకాలు ఈ సీజన్లో అధిక సంఖ్యలో పండించారని రైతులు ధాన్యాన్ని తమ పంట క్షేత్రాల్లోనే మాయిచ్చర్ వచ్చేలాగా తీసుకువస్తే వెంటనే కాంటాలు అవుతాయని కొనుగోలు కేంద్రాలకు సరైన నాణ్యతతో వస్తే ప్రభుత్వ మద్దతు ధర కూడా లభిస్తుందని ఈ సందర్భంగా వారు వ్యవసాయ అధికారి వెంకన్న రైతులు సన్నాలను దొడ్డు రకాల ధాన్యాలను వేరుచేసి తీసుకురావాలని, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుకు మద్దతు ధర లభిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అధికారి అజయ్ ప్రవీణ్, సహకార బ్యాంక్ సీఈవో మల్లారెడ్డి,ఏఈఓ శ్రీనివాస్,సహకార సంఘం డైరెక్టర్లు పబ్బతి సారంగం,మంచాల వీరన్న,లేదల్ల సత్యనారాయణ,వెట్టు రవీందర్, సారయ్య,తండ సంపత్,సత్యనారాయణ,వెంకన్న, రైతులు షబ్బీర్, సత్యనారాయణ, సెంటర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులను ఇబ్బంది పెడుతున్న బోయినిపల్లి యూనియన్ బ్యాంకు

**- నిలబడి నిలబడి ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాధుడే లేడు.**

**- రైతులను అవస్థలు పెడుతున్న యూనియన్ బ్యాంకు సిబ్బంది.**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,22)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లోని యూనియన్ బ్యాంకు లో హిందీ మాట్లాలాడే సిబ్బంది తో ఖాతాదారులు, రైతులు, అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. అలాగే బ్యాంకు లో సిబ్బంది లేక ఉన్నవారు మాటల్లాడే బాష అర్ధం కాక అవస్థలుపడుతున్నారు.డబ్బులు బ్యాంకు లో చదువు రాని వారు ముసలి వారి ఆడవారి అవస్థలు వర్ణనాతీతం. అలాగే వృద్ధులు, చదువు రాని, వారు వస్తే సంతకం లేదు ఫోన్ నంబర్ లేదు. అకౌంట్ నంబర్. కరెక్ట్ గా రాయలేదు అని గంటలు గంటలు నిలబెట్టి వాళ్ళ ప్రాణాలు తోడేస్తున్నారు.క్రాఫ్ లోన్ డబ్బులు.అకౌంట్ లోజమచేసిన రసీదు పై స్టాంప్ వేయలేదని రైతులు ఆందోళన చెడుతున్నా రు.ఐదు రూపాయలు తీసుకోవాలన్న చెక్ ఆగుతున్నారని ఒక్క అకౌంట్ నుండి వేరే అకౌంట్ కు ట్రాన్సర్ చేయాలంటే చెక్కు లేనిదే చేయడం లేదని, అలాగే ఖాతాదారులను బెదిరించడం నిలబెట్టడం వల్ల ఖాతాదారులు యూనియన్ బ్యాంకు అకౌంట్ క్లోజ్ చేసుకొని వేరే బ్యాంకు వైపు మొగ్గు చూపుతున్నారు అందుకే ఖాతాదారులకు ఇబ్బంది కలగకుండా హిందీ సిబ్బందిని తొలగించి మేనేజర్ చెపితే వినని స్టాప్ ను ఇక్కడ నుండి వేరే వైపు పంపించి తెలుగు వచ్చిన స్టాప్ ను ఖాతాదారులను ఇబ్బంది పెట్టని ఉద్యోగాలను పెట్టాలని అంటున్నారు.

# సుద్దాల గ్రామంలో ఉరివేసుకొని విద్యార్థి ఆత్మహత్య



కోనరావుపేటట, తెలంగాణ పత్రిక నవంబర్ 22 కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన అలువాల వెంకటేష్ (16) అనే విద్యార్థి ఇంట్లో ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అలువాల శ్రీనివాస్ అంజవ్వలకు చెందిన చిన్న కుమారుడు వెంకటేష్. సుద్దాల ప్రభుత్వ పాఠశాలలో 10వ. తరగతి చదువుతున్నాడు. కొడుకు మృతితో బోరుణ విలపిస్తున్న కుటుంబ సభ్యులు. పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించిన పోలీసులు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు..

# సామూహిక వివాహాలు నిర్వహించడం సంతోషంగా ఉంది

**- మాజీ నగర మేయర్ ధర్మపురి సంజయ్**



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 22నిజామాబాద్ మాజీ తొలి నగర మేయర్ ధర్మపురి సంజయ్ 53వ జన్మదిన వేడుకల సందర్భంగా రెండు గంటలకు సామూహిక పెళ్లిలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సామూహిక వివాహాలను జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. 2005 వ సంవత్సరం ప్రారంభమైన సామూహిక వివాహాలు 2024 వరకు సుమారు 135 కి పైగా పెళ్లిళ్లను జరపడం జరిగిందన్నారు.ఈ ప్రక్రియ ఇక ముందు కూడా కొనసాగుతుందని తెలిపారు. ఐటిఐ కాలేజీ వద్ద నివాసం ఉన్న మరాఠీ ప్రజలు సుమారు 30, 40 సంవత్సరాల అనుబంధం ఉండడంతో అక్కడున్న ప్రజలతోపాటు నాగారం ప్రాంత ప్రజలను కూడా కలుపుకొని వివాహాలను చేయడం జరుగుతుందన్నారు.ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరిపే ఈ వేడుకలకు కొద్దిగా నిరాశ కలిగినప్పటికీ విజయవంతంగానే కొనసాగుతూ ముందుకు వెళ్లడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ పెళ్లిళ్ల ద్వారా ఈరోజు ప్రతి ఒక్కరిని కలుసుకోవడం బాగుందన్నారు.ఇందుకు సహకరించిన నిజామాబాద్ నగర ప్రజలు స్నేహితులు బంధువులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. పెళ్లిళ్లు చేసుకున్న దంపతులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. పెళ్లి బంధువులు అందరూ కలిసి ధర్మపురి సంజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్ కులకర్ణి, సాయిలు, ఆకుల చిన్న రాజేశ్వర్, ఫైనాన్సు రాము, వెంకట్, సాగర్, అనిల్, పెళ్లి పెద్దలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగరంలో డిప్యూటీ కమిషనర్ పర్యటన



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 22 నిజామాబాద్ నగరంలోని 50వ డివిజన్ శివాజీ నగర్‌లో శుక్రవారం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్రప్రసాద్, కార్పొరేటర్ బట్టు రాఘవేందర్‌తో కలిసి పర్యటించారు. కాలనీవాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా డ్రైనేజీ సరిగ్గా లేని కారణంగా మురికి నీరు ఇళ్ల ముందు చేరుతున్నట్లు స్థానికులు తెలిపారు. కొత్త పైప్ లైన్, సీసీ డ్రైనేజీ నిర్మించాలని కార్పొరేటర్ కోరారు.

# నిజామాబాద్ ధర్నాచౌక్ లో వికలాంగుల రాస్తారోకో



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 22 నిజామాబాద్ నగరంలోని ధర్నాచౌక్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వికలాంగుల పోరాట సమితి అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6 వేల పెన్షన్పెంచుతామని ఇచ్చిన హామీ నెరవేర్చాలనిడిమాండ్ చేశారు. వికలాంగులకు ఉచిత బస్సుసౌకర్యం కల్పించాలని, వికలాంగులకు 2016 చట్టంఅమలు చేయాలని, వికలాంగుల సంక్షేమ శాఖస్వతంత్ర స్వయం ప్రతిపక్తి శాఖ ఏర్పాటు చేయానలిడిమాండ్ చేశారు. రాస్తారోకోతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ మినీ జంబోరి లో గాయత్రి విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు

**-గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్.**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-22 (తెలంగాణ పత్రిక): ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ వేడుకలలో భాగంగా తెలంగాణ స్టేట్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 9 వ తేది నుండి 11 వ తేది వరకు హైదరాబాద్ లో నిర్వహించిన స్టేట్ మినీ జంబోరి లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థినులు గైడ్స్ చంద్రకారి లయవర్ధిని, పొలవేని విష్ణుప్రియ లు పాల్గొని ప్రశంసా పత్రాలు పొందినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో బాల్యం నుండే సేవా గుణాన్ని, దేశ భక్తిని పెంపొందించాలనే ఒక మంచి ఆశయంతో మా పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మేము ఆశించిన దాని కన్నా ఎక్కువ సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ గా తమ పేర్లను నమోదు చేసుకొని పలు సందర్భాలలో తమ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రశంసా పత్రాలు సాధించిన ఇరువురు గైడ్స్ ని, గైడ్ కెప్టెన్ స్రవంతి లను పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ప్రవీణ్ కుమార్ అభినందించారు.

# దేశరత్న అవార్డు స్వీకరించిన అలుక కిషన్...



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 22 ప్రముఖ సామాజిక కార్యకర్త, సాంఘిక సంక్షేమానికి చేసిన విశేష కృషికి అలుక కిషన్ కు ప్రతిష్టాత్మక దేశరత్న అవార్డుతో సత్కరించారు. న్యూఢిల్లీలో గురువారం జరిగిన దేశ్ రత్న అవార్డు, %ఎ% దిగ్గజ పరోపకారి రతన్ టాటా పేరు మీద దేశం యొక్క సామాజిక నిర్మాణానికి గణనీయమైన, శాశ్వతమైన కృషి చేసిన వ్యక్తులను సత్కరించింది. ఇందులో భాగంగా నిజామాబాద్ టీజీవో జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ కు దేశ్ రత్న అవార్డును ప్రధానం చేశారు. సామాజిక న్యాయం, సమాజ అభ్యున్నతికి అంకితమైన కొత్త తరం మార్పుదారులను ప్రేరేపించేందుకు ఈ అవార్డు లక్ష్యమన్నారు. ఈ వేడుకలో అందించబడిన ఈ అవార్డు, సామాజిక కార్యరంగంలో భారతదేశం యొక్క అత్యున్నత గుర్తింపులలో ఒకటని, దివంగత గొప్ప సామాజిక కార్యకర్త రతన్ టాటా జీ జ్ఞాపకార్థం అందించబడిందన్నారు.ఈ సందర్భంగా అలుక కిషన్ మాట్లాడుతూ భారతదేశం యొక్క సామాజిక సవాళ్లను పరిష్కరించడంలో సమిష్టి చర్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ తన గురువులు, సహచరులు తాను పనిచేసిన సంఘాలకు కిషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు నాది మాత్రమే కాదని, జీవితాలను మార్చడంలో నాతో పాటు పనిచేసిన ప్రతి వ్యక్తికి చెందినది" అని ఆయన చెప్పారు. దేశ్ రత్న అవార్డు లభించడం సామాజిక మార్పులో భారతదేశం యొక్క ప్రముఖ స్వరంలో ఒకరిగా అసంఖ్యాక పేద వర్గాలకు ఆశాజ్యోతిగా అతని స్థానాన్ని మరింత పటిష్టం చేసిందన్నారు.ఈ అవార్డు ప్రదానోత్సవానికి ప్రముఖ మంత్రులు, బాలీవుడ్ తారలు, సామాజిక కార్యకర్తలు, పారిశ్రామికవేత్తలు, మేధావులు ఈ విశిష్ట సమావేశానికి హాజరయ్యారు.

# విద్యార్థులు పోటీతత్వం పెంపొందించుకోవాలి...

**- రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు**

**- ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్**

**- ప్రిన్సిపల్ కృష్ణప్రియ**



సుల్తానాబాద్, నవంబర్-22 (తెలంగాణ పత్రిక):విద్యార్థులు ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు పోటీతత్వం పెంపొందించుకోవాలని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఏం సంప్రీత్, ఎస్ నిఖిల్, ఏం వశీకర్,ఈరోజు మెదక్ జిల్లా మాసాయిపేట్ లో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులను చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ లు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో రాణించాలని, వివిధ స్థాయి పోటీలలో పాల్గొని విజయాల వైపు అడుగులు వేయాలని తెలిపారు. ఇష్టమైన క్రీడలను ఎంపిక చేసుకుని దానిలో నైపుణ్యాన్ని పొందాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం వారి పిల్లలకు క్రీడల్లో శిక్షణ ఇప్పించి రాణించే ప్రోత్సాహం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ ,సతీష్ పాల్గొన్నారు.

# 119 అక్రమ ఇసుక తరలింపు వాహనాల పట్టివేత

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- 22 లక్షల 18 వేల జరిమానా వసూలు**

**- ఇక నుంచి అక్రమ ఇసుక తరలింపుకు ట్రాక్టర్ కు 25 వేలు, టిప్పర్ కు లక్ష రూపాయల జరిమానా**

**- సాండ్ ట్యాక్సీ ద్వారా 24 గంటల్లో ఇసుక డెలివరి**

**- అక్రమ ఇసుక రవాణా పై ప్రకటన విడుదల చేసిన కలెక్టర్.**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-22 (తెలంగాణ పత్రిక): పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ 21 నాటికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 119 వాహనాలను నిర్బంధించి 22 లక్షల 18 వేల 790 రూపాయల జరిమాన వసూలు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పెద్దపల్లి జిల్లాలో ఆక్రమంగా ఇసుక తరలిస్తున్న 56 ట్రాక్టర్లు, 63 టిప్పర్లను పట్టుకొని కేసులు బుక్ చేశామని, వీరి వద్ద నుంచి ఇప్పటి వరకు 22 లక్షల 18 వేల 790 రూపాయల జరిమాన వసూలు చేశామని అన్నారు. ఇక నుంచి జిల్లాలో అక్రమంగా ఇసుక తరలించే ట్రాక్టర్ నుంచి 25 వేల రూపాయలు, టిప్పర్ నుంచి లక్ష రూపాయల జరిమానా వసూలు చేయడం జరుగుతుందని, ఇదే కాకుండా అక్రమ ఇసుక రవాణా దారుల పై సెక్షన్ 379,21 ఎంఎండిఆర్ యాక్ట్ 1957 , పీడి యాక్ట్ ల క్రింద కేసు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లా ప్రజలు ఇసుకను ఆన్ లైన్ ద్వారా సాండ్ ట్యాక్సీ నందు బుక్ చేసుకోవాలని, బుక్ చేసుకున్న 24 గంటలలో ఇసుక డెలివరీ చేయడం జరుగుతుందని, సాండ్ ట్యాక్సీ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యం...





**- క్రీడా నైపుణ్యాన్ని వెలిగి తీయడానికి ప్రభుత్వం ఈ భూ క్రీడలను నిర్వహిస్తుంది:**

**- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అంకిత్**

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 22దివ్యాంగ విద్యార్థులకు చదువుతో పాటు క్రిడలు ఎంతో ముఖ్యం వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ప్రభుత్వం ఈ క్రీడలు నిర్వహిస్తుంది అని,దివ్యాంగుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి వారిలో మానసిక ఉల్లాసం కలిగించడానికి దివ్యాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)అంకిత్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు జిల్లా మహిళా శిశు దివ్యాంగ వయోవృద్ధుల, ట్రాన్సజేండార్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యంగా విద్యార్థినీ విద్యార్థులకు పలు రకాల క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు కూడా చదువుతో పాటే అన్ని రంగాల్లో తోపాటు క్రీడల్లో కూడా చక్కని ప్రతిభను రాణిస్తారని అన్నారు. రవీంద్ర జైన్ అంధుడు అయినప్పటికి ఆయన స్వరకర్తగా గేయ రచయితగా గాయకుడు గా రామాయణ సీరియల్ కి పనిచేసారని మనందరం చందు ఛాంపియన్ సినిమా చూడాలని అది ఒక దివ్యంగుడి కి సంబందించిన సినిమా అని ఒక దివ్యంగుడు పారలింపిక్ లో స్వర్ణ పథకం సాధించాడన్నారు. దివ్యంగులు తాము దివ్యంగులమని ఆత్మన్యునత భావానికి గురి కాకుండా మనోధైయిర్యముతో ముందుకు సాగాలన్నారు.మాట్లాడు అనంతరం జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ మాట్లాడుతూ.. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం 2024 సంవత్సరంలో భాగంగా గురువారం విభిన్న ప్రతిభావంతుల క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు.ఈ క్రీడల్లో దివ్యంగులకు వివిధ రకాల పోటీలనునిర్వహించనున్నట్లు తెలిపారు.అందులో క్యారం, రన్నింగ్, షాట్ పుట్, చెస్ క్రీడలను నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు. ఇందులో గెలుపొందిన క్రీడాకారులకు డిసెంబర్ మూడో తేదీన బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు జిల్లాలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక దివ్యంగుల పాఠశాల మరియు అందుల పాఠశాలలకు చెందిన దివ్యంగులు,గ్రేసీ ఆర్గనైజేషన్, ఏపీ పోరానికి చెందిన పాఠశాల విద్యార్థులుక్రీడల్లో పాల్గొనడం జరిగిందన్నారు.సాధారణ వ్యక్తుల కంటే ఈ క్రీడల్లో మానసిక దివ్యంగా విద్యార్థులు ఎంతో అద్భుతంగా ఆటలు ఆడారన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా శిశు సంక్షేమ శాఖ సుపెరిండెంట్ ఇందిరా, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి ఏపీఫోరం సెక్రెటరీ స్వరూప , గ్రేసీ డెఫ్ స్కూల్ నిర్వాహకురాలు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల మూత్రశాలల అవస్థలు



**- ప్రభుత్వంకు గుడి గోపురల పై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ పాఠశాలలపై లేక పాయె**

**- జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్..**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 22 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సారి పడ మూత్ర శాలలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు పాఠశాలలో ఖాళీగా ఉన్న స్థలంలోకి వెళ్లాల్సిన దుస్థితి కనపడుతుంది దీంతో దురువాసనా రావడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అధికారులు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చెయ్యడం లో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు.... మరియు పేరుకే కేజీ టు పీజీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల లో విద్యార్థులు చెప్పుకోలేని పెద్ద సమస్య గ మారింది....మరి ఇ ప్రభుత్వ%శీ% కు గుళ్ళు గోపురాల పై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ పాఠశాలల మీద విద్యార్థుల మీద లేక పాయె ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడకు వచ్చిన సందర్భంలో విద్యార్థుల కోసం మాట్లాడకపోవడం సిగ్గుచేటు జిల్లాలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యల పై పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పై మాట్లాడకపోవడం సరైన పద్ధతి కాదు మరియు ప్రజా పాలన లో విద్య రంగ సమస్యలు ప్రభుత్వ పాఠశాలలు కనబడడం లేదా వెంటనే ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాము లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని ... అడుగు అడుగునా రానున్న రోజుల్లో అధికారులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటాం అంటూ హెచ్చరించారు

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్...

**- దాంపత్య జీవితం వెలగనిద్దాం దేదీప్యంగా, మాది "భరోసా"**

**- రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి ఒకేసారి దాదాపు 50 జంటలను ఏకం చేసిన నిర్మల్ భరోసా కేంద్రం మహిళల సంరక్షణే పోలీసువారి భరోసా కేంద్రాల ప్రధాన ధ్యేయం**

**-ఎస్పీ డా. జి. జానకి షర్మిల**





విడిపోయిన జంటలు కలిసిన అనంతరం వారితో కలిసి జిల్లా-SP



మహిళా పోలీసులు, పోలీసుల కుటుంబ సభ్యులతో-SP



డ్యూటీలో ఉండి తనవారితో అధికారిముందు ఆనందంగా..



నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-22-తెలంగాణ పత్రిక:- నిర్మల్ జిల్లా పట్టణ కేంద్రంలోని భరోసా సెంటర్ ఆవరణలో 22 నవంబర్ 2024 ఉదయం 11 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు భరోసా సెంటర్ సిబ్బంది ఇచ్చిన కౌన్సెలింగ్ ద్వారా తిరిగి కలుసుకున్న అన్ని జంటలతో ఆనందంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒక పండగలాగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నిర్మల్ జిల్లాలో తొలి మహిళా ఎస్పి గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి "నిర్మల్ పోలీస్.. మీ పోలీస్" అంటూ నిర్మల్ పట్టణంలో భరోసా సెంటర్ ను ప్రారంభించి అక్కడ ఉద్యోగస్తులను నియమించుకుని అందరూ అందుబాటులో ఉండే విధంగా నిరంతరం ఎస్పి స్వీయ పర్యవేక్షణలో భరోసా కేంద్రాన్ని నడిపిస్తున్నారు. ఇక్కడ చిన్న చిన్న సమస్యలతో, క్షణికావేశంలో, చిన్న చిన్న మనస్పర్థలతో, ఆర్థిక ఇబ్బందులతో, కుటుంబ కలహాలతో దూరంగా ఉంటున్న కుటుంబ సభ్యులకు మరియు భార్య భర్తలకు భరోసా కేంద్రంలోని నిశ్నాతులచేత, మహిళా ఎస్ఐ పర్యవేక్షణలో కౌన్సెలింగ్ ఇప్పించటం జరుగుతుంది. వారు చెప్పిన మాటలు ఓపిగ్గా విని ఒక్కటికి బదులు 2 సార్లు చెప్పి అయినా వారిని ఒకటి చేయటమే ధ్యేయంగా పని చేయటం జరుగుతుంది. అలా వీరి కృషి ఫలితమే ఇప్పటి వరకు 45 కుటుంబ జీవితాలను నిలబెట్టటం జరిగింది. కలిసిన జంటల మరియు వారి కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. వాళ్ళంతా ఎస్పి స్వీయ నేతృత్వంలో పని చేస్తున్న భరోసా కేంద్రం యొక్క సేవలను కొనియాడారు. ఓపికతో మా బాధలు వినటమే కాకుండా మమ్మల్ని ఒకటి చేయటానికి భరోసా సభ్యులు చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. మా బాధలు మా కుటుంబ సభ్యులే వినేవారు కాదు, సమాజం లోని కొంత మంది సూటి పోటీ మాటలతో మానసికంగా హింసించేవారు. కానీ భరోసా సెంటర్ సభ్యులు ఓపికతో మా కుటుంబ పెద్దల్లాగా విని ఇరువురుని సర్దిచెప్పటమే కాకుండా జీవితాంతం కలిసి ఉండేలా సూచనలు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పి డా. జానకి షర్మిల మాట్లాడుతూ.. మహిళలకు, పిల్లలకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సమస్యలను ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ రాష్ట్ర పోలీసు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళల భద్రతకు భరోసానిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను ఆక్కున చేర్చుకొని, కొండంత ధైర్యాన్నిస్తూ, మహిళల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందని అన్నారు.జిల్లాలోని ఏ ప్రాంతమైనా సరే తప్పకుండా పోలీసులు ఇంటి వారిలాగా పరిగణించి ఏ సమస్య వచ్చినా చెప్పుకుంటే తప్పకుండా సమస్యకి పరిష్కారాన్ని చూపేలా ప్రయత్నం చేయడంలో నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం 100% పని చేస్తుంది అనే నమ్మకం మీలో కలగాలి ఎందుకంటే దాంపత్య జీవితం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు పంచేలాగా ఉండాలి తప్పితే సమస్యల వల్ల విడిపోయి దూరంగా ఉండడం ఇరువురికి ఎంత బాధని కలిగిస్తుందో ప్రతి ఒక్కరికి తెలుసని అందుకొరకై ఎలాంటి సమస్య వచ్చినా తప్పకుండా భరోసా సెంటర్ సిబ్బందిని గాని లేదా జిల్లా ప్రధాన పోలీసు కార్యాలయంలో వచ్చి చెప్పిన కూడా తప్పకుండా తోడుగా ఉండి సమస్యలను పరిష్కరించే దిశగా పని చేస్తామని హామీ ఇస్తున్నాను అని అన్నారు. అలా అని పోలీసులు వారి జీవన శైలి సైతం అందరికీ తెలిసిందే.. వృత్తి ధర్మానికి న్యాయం చేయాలనే కోణంలో ఆలోచిస్తూ చాలా సందర్భాల్లో తమ సొంత కుటుంబాలకు కూడా ఇవ్వలేని సమయాన్ని నిర్మల్ జిల్లా ప్రజల కోసం కేటాయిస్తున్నారు. అందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. భరోసా సెంటర్ ద్వారా వివిధ పోలీస్ స్టేషన్ లో నమోదైన పోక్సో మరియు అత్యాచార కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.పోలీసు స్టేషన్ లో కేసు నమోదు మొదలుకొని, చివరివరకు అన్ని తానై వెన్నంటి ఉంటూ, బాధిత మహిళలకు అండగా ఉంటుందని అన్నారు. మహిళలు మరియు పిల్లల పై జరిగే నేరాలను, హింసను తగ్గించడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం అని కాబట్టి మహిళలు, యువతులు, బాలికలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్. తెలిపారు. మన దగ్గర కూడా షిటీం సభ్యులు కూడా ఉన్నారని వారు బాలికల, మహిళల, విద్యార్థుల భద్రత, రక్షణ కొరకు పనిచేస్తున్నాయని, ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేసిన, మానసికంగా, శారీరకంగా హింసించిన, సోషల్ మీడియాలో ఫోటోలను మార్ఫ్ వేధింపులకు గురిచేసిన వారి వివరాలను షీటీమ్ పోలీసులకు సమాచారం ఇస్తే ఆకతాయిలను పట్టుకొని వారు మైనర్ గా ఉంటే కౌన్సిలింగ్ ఇవ్వడం, మేజర్ గా అయితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అని ఎవరైనా కొత్త వ్యక్తులు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని, సూచించారు. ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, ఫోక్సో చట్టాల గురించి బాల్య వివాహాల గురించి, మానవ అక్రమ రవాణా, బాలలను అక్రమ రవాణా, బాలలను అక్రమ దత్తత లాంటివి చేయకూడదని ఇలాంటి అక్రమ రవాణాలు జరిగినట్టు మీకు దృష్టికి వస్తే వెంటనే జిల్లా షీటీమ్ నెంబర్ 8712659550 కి లేదా డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్.ఎస్ఐ లు, మహిళా ఎస్ఐ సుమాంజలి, సుమలత, జ్యోతిమణి, పెర్సిస్, జిల్లా పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, భరోసా సెంటర్ సిబ్బంది, షి టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు వీ-హబ్ తోడ్పాటు....

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**- వీ-హబ్ ప్రతినిధులతో బేటి నిర్వహించిన కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-22 (తెలంగాణ పత్రిక): జిల్లాలోని మహిళల సాధికారత సాధన కోసం వీ-హబ్ తోడ్పాటు అందిస్తుందని, దీనిని వినియోగించుకొని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వీ- హబ్ ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి సమావేశమయ్యారు. మహిళ సంఘాల చే ఏర్పాటు చేసే చిన్న, కుటీర పరిశ్రమలు, వాటి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడం, లాభసాటిగా మహిళలు వ్యాపారం చేయడానికి అవసరమైన శిక్షణ తదితర అంశాల గురించి చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రసక్తి మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసే వ్యాపారాలకు మంచి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు.వీ-హబ్ ప్రతినిధులు అందించే సహకారాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, మన జిల్లాలో మహిళా సాధికారత దిశగా మనమంతా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీ-హబ్ ప్రతినిధులు సీతా, జహీద్ అక్తర్ షేక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న8500 కోట్ల రూ. ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిఫ్ లను విడుదల చేయాలి

**- ఏ.ఐ.ఎస్.బి, రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్**



వరంగల్ జిల్లా నవంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి)తక్షణమే రాష్ట్రం వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి ఆధ్వర్యంలో రంగసాయిపేట జంక్షన్ లో ధర్నా చేపట్టడం జరిగింది .ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ మాట్లాడుతూ... విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు గత కొన్ని ఏళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం విడుదల చెయ్యకపోవడం వలన పేద మధ్య తరగతి విద్యార్థులు ల భవిష్యత్తు కష్టతరంగా మారిందని ఆయన ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, మరో పక్కన డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమవుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం వలన ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు కళాశాలల ను మూసివేసి నిరవధిక సమ్మె కు పిలుపునిచ్చిన సందర్భంలో విద్యార్థుల భవిష్యత్తు ప్రశాంతంగా మారిందని ఆయన అన్నారు, తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి ఉమ్మడి జిల్లా కన్వీనర్ రోహిత్, నగర నాయకులు సోహాన్, ఇర్ఫాన్ , రాజు ,సుమన్ , నవీన్ మోహన్ , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దాస్యం పుట్టినరోజు వేడుకలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 22 (తెలంగాణ పత్రిక) హన్మకొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ చీఫ్ విప్ మాజీ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ జన్మదినం పురస్కరించుకుని హన్మకొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ హాసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రాజీని కుమార్, జి డబ్లు ఎంసీ 65 వ డివిజన్ యూత్ అద్యక్షులు దామెర సాగర్ మరియు పార్టీ శ్రేణులు దాస్యం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత...



పాలకుర్తి,నవంబర్22 (తెలంగాణ పత్రిక)పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ సట్ల మహేందర్ తండ్రి సట్ల ఉప్పలయ్య ఈ నెల 15 న మృతిచెందిన విషయం తెలుసుకుని శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ (రిటైర్డ్) గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు,ఎడవెల్లి సునీల్ మహాజన్, జర్నలిస్ట్ లు గూడూరు లెనిన్, పాషా, భూమ ఋషి, బాలరాజు, మహమ్మద్ జమాలుద్దీన్, గజ్జి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మండల కేంద్రంలో యాక్సిడెంట్ల బాధ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు మండల కేంద్రంలోని గూడూరు గ్రామ పంచాయతి వాసులు బాలగోని శ్రీధర్, పానుగంటి రామకృష్ణ, వేముల సంపత్ కుమార్ లను, వేర్వేరు ప్రాంతాల్లో ఆక్సిడేంట్లు జరగగా వారికి చేతులు విరిగి, పలు గాయాల బారిన పడి, చికిత్స తీసుకుంటూ స్వగృహం లోనే ఉన్న విషయం తెలుసుకున్న, గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, వారి స్వగృహాలకు చేరుకొని, వారిని కలిసి, పరామర్శించి తగు జాగ్రత్తలు చెప్తూ, పలు సూచనలు ఇచ్చారు. వారితోపాటు రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. యాకుబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, పానుగంటి వీరస్వామి, మాజీ వార్డు సభ్యులు హెచ్చు శివ,గోపగాని యాదగిరి, గూడూరు మాజీ సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, నూకల శ్రీనివాస్, ఇనుముల శ్రీనివాస్, గొడుగు మూణేష్, మందుల ప్రవీణ్, దోమ శీను, బొల్లంపల్లి నితిన్, దారావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మినిమం టైం పేస్కేల్ అమలు చేయాలి...

**- సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగస్థులు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి 23 మహబూబ్నగర్ జిల్లా.తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల అత్యవసర సమావేశాన్ని రాజీవ్ విద్యా విషయం మెట్టుగడ్డలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు దీని,ముఖ్య ఉద్దేశం ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సార్ గారు గతంలో పిసిసి అధ్యక్షుడు ఉన్నప్పుడు మేము సమ్మె చేస్తున్నప్పుడు వరంగల్ సమ్మెలో పాల్గొని వంద రోజుల లోపల మీ సమస్యలన్నీ, మినిమం టైమ్స్ స్కేలు ఇస్తామని హామీ ఇచ్చి సంవత్సరం కావస్తున్న ఇంతవరకు, రిష్కరించినందున ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇవ్వడానికి అందర్నీ సంసిద్ధం చేయడానికి ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులు మరియు ప్రధాన కార్యదర్శి యాదగిరి ఒక ప్రకటనలో తెలియజేశారు

# దివ్యంగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం...

**-అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉందని, మీరు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాలను సాధించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల క్రీడా మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలసి ఎంపీ డా. కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. సమాజంలో దివ్యాంగులు అందరితో పాటు సమానమేనని, ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందన్నారు. తాను రాజకీయాల్లోకి రాకముందే స్వచ్ఛంద సంస్థలతో దివ్యాంగులకు అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. బ్యాటరీ సైకిల్స్, కృత్రిమ కాలు, చేతులు అవయవాలు అంద జేశామన్నారు. చిన్నారుల్లో జన్యుపర లోపాలను అంగన్ వాడీ సెంటర్లలో ముందస్తుగానే గుర్తించాలన్నారు. వారికి ప్రత్యేకంగా స్పీచ్ థెరపీ, మానసిక వైద్య నిపుణుల ద్వారా చికిత్స అందిస్తే 80% వ్యాధి బారి నుండి బయటపడే అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లలో 5శాతం దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించి మంజూరు చేశారన్నారు. ఈ



కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, ఇంచార్జి డివైఎస్ఓ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు మహేందర్, దివ్యాంగ ప్యారా జెనరల్ సెక్రటరీ ప్రశాంత్, రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ఈసీ మెంబర్ ఇ.వి శ్రీనివాస్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వనభోజనాలను విజయవంతం చేయాలి

**- అనంతుల రమేష్ గౌడ్**



వరంగల్ జిల్లా నవంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్, హన్మకొండ జిల్లా ల గోపా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24 న ఖిలా వరంగల్ లోని మధ్య కోటలో పిల్లల పార్క్ లో జరిగే కార్తీక వనభోజనాల కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిదర్ రావు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ను తన క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక ను అందించి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్బంగా వరంగల్ జిల్లా గోపా కోశాధికారి అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గౌడ కులస్తుల ఆరాధ్య దేవత లైన కంట మహేశ్వరస్వామి, కౌండిన్య మహర్షి, రేణుక ఎల్లమ్మ, వనం మెసమ్మ లను పూజించుకొని గౌడులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విదంగా కార్తీక మాస పూజ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గీత కార్మికులు, గౌడ ఉద్యోగులు వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్ట్ సోదరులు, గౌడ సంఘాల నాయకులు, న్యాయవాదులు, డాక్టర్లు ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ... వనభోజనాల కార్యక్రమానికిదేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,బీసీ వెల్ఫేర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడ్,టీ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్వర్ గౌడ్, మాజీ మంత్రి విరాసనోళ్ల శ్రీనివాస్ గౌడ్, కనకముడి స్వామి గౌడ్, మాజీ ఎం పి. బూర నర్సయ్య గౌడ్,స్టేట్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,వరంగల్, హన్మకొండ జిల్లా ల శాసనసభ్యులు హాజరువుతున్నారని వరంగల్ జిల్లా గోపా కోశాధికారి అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపా అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాల - మాల కులాల ఆత్మగౌరవ సభ కరపత్ర ఆవిష్కరణ..

**- తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో..**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 22:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో "కరపత్ర ఆవిష్కరణ" కార్యక్రమం నిర్వహించారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ రేపు శనివారం రోజున మాల –మాల –ఉపకులాల ఆత్మగౌరవ సభ ఛలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో లహరి ఫంక్షన్ హాల్ జరిగే సభను విజయవంతం చేయాలని. తెలంగాణ రాష్ట్రంలో మాల మరియు మాల ఉపకులాలు అన్ని రంగాలలో వెనుకబడి పోయినారు ముఖ్యంగా గత 40 సంవత్సరాల నుండి ఏ ఒక్క ప్రభుత్వ సంక్షేమ పథకం కూడా అందలేదు గత 30 సంవత్సరాల నుండి విద్యా మరియు ఉద్యోగ రంగాలలో కూడా వెనుకబడి పోయినారు ఈ విషయాన్ని ప్రభుత్వ గణాంకాల (లెక్కల) ఆధారంగా చెబుతున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అంటే 2 జూన్ 2014 నుండి ఇప్పటివరకు విద్య ఉద్యోగ ఉపాధి సంక్షేమ ఆర్థిక రాజకీయ ఇలా అన్ని రంగాల్లో మాల మరియు మాల అనుబంద కులాలకు తీరని అన్యాయం జరిగింది దళిత బంధు మూడెకరాల భూమి ప్రభుత్వ పథకాలలో మాలలకు తెలంగాణ ప్రభుత్వం మొండి చేయి ఇచ్చింది కావున ఈ తెలంగాణ రాష్ట్రంలోని



30 లక్షలకు పైబడి ఉన్న మాలలు రానున్న కాలంలో విద్య ఉద్యోగ ఉపాధి సంకేతిక వ్యాపార మరియు రాజకీయ రంగాలలో ముందుకు సాగడానికి కదం తొక్కాలని మాల సమాజానికి విజ్ఞప్తి చేస్తు సిరిసిల్లలో జరుగు మాల మాల అనుబంద కులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయగలరని మాల సమాజాన్ని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి దోసల ఉపేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రాజ్ కుమార్ మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు గంభీరావుపేట పట్టణ అధ్యక్షుడు జంగ రాకేష్ బండ నవీన్ గాదం శంకర్ పెండల బాలయ్య తోడేటి సుదర్శన్ దోసల రామచంద్రం నాందేడ్ మనోజ్ కుమార్ జక్కుల రాజు బంటు శంకర్ మద్దెల బాలరాజు నల్ల శ్రీధర్ దోసల శంకర్ దుబాసి శివరాజం తదితరులు పాల్గొన్నారు

# బాసర ఐఐఐటీ ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రామరావ్ పాటిల్

**- విద్యార్థులతో కలిసి సౌకర్యాలపై ఆరా....**

**- ఐఐఐటీ వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ తో సమస్య ల పై చర్చ**



నిర్మల్ జిల్లా ప్రతినిధి–(బాసర)– నవంబర్–22–తెలంగాణ పత్రిక:– బాసర త్రిబుల్ ఐటీ ని ఎమ్మెల్యే రామారావు పాటిల్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఇటీవలే త్రిబుల్ ఐటీ లో స్వాతి ప్రియ అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం, పెద్ద మొత్తంలో విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఆయన శుక్రవారం బాసర త్రిబుల్ ఐటీ కి వెళ్లి విద్యార్థులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయన్న విషయంలో ఆరా తీశారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకొని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ఏదైనా సమస్యలుంటే తనకు నేరుగా కాల్ చేయాల్సిందిగా సూచించారు. ఏదైనా కష్టం వస్తే ఆత్మహత్య పరిష్కారం కాదని, సమస్యను తోటి మిత్రులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకుల దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యతో ఏదైనా సాధించగలుగుతామని, మనిషికి ఆస్తులు, అంతస్తుల కంటే విద్యనే ప్రాధాన్యమని చెప్పారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, త్రిబుల్ ఐటీ లో బోధన, క్రీడా, ఇతరత సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ తో సమావేశమయ్యారు. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు అందుతున్న ప్లేస్మెంట్ లను అడిగి తెలుసుకున్నారు. ఏయే కంపెనీల్లో విద్యార్థులు ఉద్యోగాలకి సెలెక్ట్ అవుతున్నారన్న విషయంపై చర్చించారు. దానికి త్రిబుల్ ఐటీ అధ్యాపకులు ఎమ్మెల్యేకు కొన్ని సమస్యలను తెలియజేశారు. సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని ఎమ్మెల్యే రామారావు పాటిల్ అన్నారు. తాను ఇచ్చిన మాట ప్రకారం విద్య పైనే ప్రధాన దృష్టి సారిస్తానని అందులో భాగంగానే పలుమార్లు త్రిబుల్ ఐటీ ని సందర్శించడం జరిగిందని, సమస్యలపై మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట డి.ఆర్.డి.ఓ విజయలక్ష్మి, భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, నాయకులు వెంగల్ రావు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మహర్షి విద్యార్థి



పాలకుర్తి,నవంబర్ 22(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలం లోని మహర్షి విద్యా మందిర్ చెన్నూరు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి దుర్గా ప్రసాద్ అండర్ 14 పోటీలలో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం పి వెంకటాచారి, కరస్పాండెంట్ నరేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ నెల 23,24 తేదీల్లో మెదక్ జిల్లా మాసాయిపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో దుర్గ ప్రసాద్ పాల్గొన నున్నారని హెచ్ఎం తెలియజేశారు.

# శివలింగ ధ్వంసంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**- షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ సూచన**



తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట వివేకానంద కాలనీలోని బసవన్న దేవాలయంలో శివలింగం ధ్వంసం చేయడం తీవ్ర ఆగ్రహాన్ని రేపింది. ఈ సంఘటనను మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ స్వయంగా పరిశీలించి, దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.చైర్మన్ వ్యాఖ్యలుహిందూ మనోభావాలు దెబ్బతినడంపై ఆవేదన: దేవాలయాలపై ఈ తరహా దాడులు హిందువుల మనోభావాలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని చెప్పారు.ప్రభుత్వ స్పందనపై విమర్శ: ఈ దాడుల విషయంలో ప్రభుత్వం మౌనం వహించడం విచారకరమని, హిందూ దేవాలయాలపై దాడులను అరికట్టడంలో విఫలమవుతోందని విమర్శించారు.కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం: "ఈ ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. హిందూ దేవాలయాలను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు అమలు చేయాలి" అని నరేందర్ హితవు పలికారు.ప్రజల్లో ఆందోళన ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు మరియు ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడంతో హిందూ సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. సంఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులను తక్షణమే పట్టుకోవాలని డిమాండ్ చేశారు.శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.మున్సిపల్ చైర్మన్ సూచనలుదేవాలయాల భద్రత కోసం ప్రత్యేక సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.హిందూ దేవాలయాలపై దాడులను నియంత్రించడానికి ప్రభుత్వ నిబంధనలను పునర్విమర్శించాలని కోరారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. హిందూ సంఘాలు, ప్రజాప్రతినిధులు కలిసి దేవాలయాల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి.

# శిథిలావస్థకు చేరువలో కొప్పునూర్ జెడ్పిహెచ్ఎస్ తగిన క్లాస్ రూములు లేక పెచ్చులూడుతున్న గదుల్లోనే బోధన

వనపర్తిజిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి(తెలంగాణ పత్రిక)22 చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలోని జెడ్పిహెచ్ పాఠశాలలోని తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి.పాఠశాలలోని ఒకవైపు ఉన్న తరగతి గదులు దాదాపు పెచ్చులూడి ఇనుప కడ్డీలు తేలడంతో ఊపాధ్యాయులు మరియు విద్యార్థులు భయాందోళనకు గురిఅవుతున్నారు.మరొకవైపు ఉన్న గదులు అన్నితరగతులకు సరిపోవకపోవడంతో పెచ్చులూడుతున్న గదుల్లోనే విద్యార్థులకు పాఠాలు భోదిస్తున్నారు.ప్రభుత్వం ఈ పాఠశాలకు అదనపు తరగతి గదులు నిర్మించాలని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కోరారు.అదే విధంగా పాఠశాల వెనుకవైపు ఉన్న ప్రకృతి వనంలో ప్రమాదకరమైన కొనొకార్పస్ చెట్లు ఉన్నాయని వాటి ద్వారా వచ్చే గాలిని పీల్చినట్లయితే ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ఆ చెట్లను కూడా తొలగించాలని కోరారు.మరోవైపు విద్యార్థుల కొరకు పూర్వ విద్యార్థులు శు



ద్ధజలయంత్రాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 22 (తెలంగాణ పత్రిక) హంటర్ రోడ్ లోని కల్వారి టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్వారి గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. మానవాళి ఏసు క్రీస్తు బోధనలను పాటించి ప్రశాంత జీవనం సాగించాలని ఎంపీ.డా. కడియం కావ్య అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పండుగ క్రిస్మస్ అని ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు లక్షల కోట్ల మంది కుల మతాలకు అతీతంగా పండుగ సంబరాలు జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. అన్ని మతాలను కాంగ్రెస్ పార్టీ గౌరవిస్తుందన్నారు. రాష్ట్రంలో ఎంత ఆర్థిక సంక్షోభం ఉన్నా సంక్షేమ కార్య క్రమాలన్నీ అమలు చేసి తీరుతామన్నారు. ఇప్పటి సమాజానికి యువతకి ఏం కావాలో అనే సందేశాన్ని, ఎన్నో గొప్ప జీవిత సత్యాలు దైవజనులు సతీశ్ చెప్పారన్నారు. ప్రతి ఏడాది క్రిస్మస్ సెలబ్రేషన్స్ తాను జరుపుకుంటానని ఎంపీ తెలిపారు. మణిపూర్ చర్చీలు కులగొడుతున్నారని ఇలాంటి సమయంలో మనమందరం కూడా శాంతి నెలకొల్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదర, సోదరీ మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. జీసస్ ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖ



సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. అనంతరం వేడుకల్లో దైవజనులు పి.సతీష్‌కుమార్ హాజరై క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ డిన్నా, శ్రీనివాస్ గౌడ్, ప్లాస్టర్లు, క్రైస్తవులు, ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించి న నాకు బృందం

**- న్యాక్ గుర్తింపు రావడం సంతోషకరం**

**- ప్రిన్సిపాల్ సుక్క సునీలా**

తెలంగాణ పత్రిక సూర్యాపేట నవంబర్ 22 : జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మొదటి ప్రయత్నంలో న్యాక్ బి ప్లస్ గ్రేడ్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ సుక్కా సునీల తెలిపారు. న్యాక్ బృందం నవంబర్ 11 ,12 వ తేదీల్లో కళాశాలను సందర్శించి విద్యా ప్రమాణాలను పరిశీలించిందన్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్స్ తో పాటు వారి తల్లిదండ్రులతోనూ బృందం సభ్యులు సమావేశం అయ్యారు.కాలేజీలో గిరిజన బాలిక విద్యాభివృద్ధికి అమలవుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రిన్సిపల్ సుక్కా సునీల తెలిపారు. న్యాక్ గుర్తింపు రావడం సంతోషకరమని



దీంతో కళాశాల మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు

# మన సంస్కృతిని కాపాడుకుందాం



## - 26న టిటిడి ఆవరణలో కార్తీక దీపోత్సవం

కరీంనగర్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 22, తెలంగాణ పత్రిక :–మన సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని బిజెపి నేత పి. సుగుణాకర్ రావు అన్నారు. దాని విశిష్టతను చాటి చెప్తూ భావితరాలకు అందజేయాలనే ఉద్దేశ్యంతో ఈనెల 26న కరీంనగర్ తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో కార్తీక దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. శుక్రవారం గాంధీరోడ్ లోగల టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ నిర్వహణ సారథ్యంలో అంగరంగ వైభవంగా కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నామని చెప్పారు. మన సాంప్రదాయాలలో కార్తీక మాసానికి చాలా విశిష్టత ఉందని శివ,కేశవులు ఇరువురిని ఆరాధించడం ఈ మాసం ప్రత్యేకత అని గుర్తుచేశారు. చీకటిని తొలగించి వెలుగుని నింపినట్లు సమాజంలోని చెడును తొలగించి మంచిని ప్రోత్సహించుటయే దీపోత్సవ లక్షమని స్పష్టం చేశారు. ప్రతి పండుగ, ఆచారం మానవాళి హితం కోసమే మన పూర్వీకులు ప్రారంభించారని, అలాంటి వారసత్వాన్ని మన భావితరాలకు అందజేయాలనే తపనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఆధ్యాత్మిక భావనతో, సాంస్కృతి, సాంప్రదాయ వైభవాన్ని తెలియపరిచే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. దిపోత్సవ కార్యక్రమానికి వచ్చే మహిళలకు ప్రమిదలు, నూనె, వత్తులు ఉత్సవ సమితి ద్వారా అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాజకీయాలతో సంబంధం లేదని, ధర్మ బద్ధంగా, సంప్రదాయాలకు అనుగుణంగా, ఆధ్యాత్మిక భావాలకు తగ్గట్టుగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్తీక దీపోత్సవ సమితి వ్యవస్థాపక సభ్యులు గంప జగన్, హరికుమార్ గౌడ్, బేతి మహేందర్ రెడ్డి, మారుతి, తాడూరి బ్రహ్మం, జెడి భగవాన్, పసుల మహిపాల్, కామారపు నరహరి, పిట్ల స్వామి, తోట రాజేందర్, మొలగూరి కిషోర్, నడిగొట్టు కుమార్, పరశురాములు, కాచం రాజేశ్వర్, భాగ్య, శైలజల తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న 8,200 కోట్ల రూపాయలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### - సంక్షేమ హాస్టల్స్ గురుకుల సమస్యలు పరిష్కరించాలి

### - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజినీకాంత్

తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం నవంబర్ 22 ఈరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ మాట్లాడుతూలి వరుసగా గురుకులాలో ఫుడ్ పాయిజన్ జరుగుతున్న జిల్లా అధికారులు అలాగే రాష్ట్ర ప్రభుత్వం వాళ్లకు కనీసం గురుకులాలోకి వెళ్లి సందర్శించి వాళ్ళ సమస్యలు ఏమున్నాయని ఇప్పటి వరదాకా ఏ ఒక్క అధికారి కూడా పోలేనటువంటి పరిస్థితి ఉంది . తక్షణమే ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అన్ని గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందించాలి. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8,200 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయన్నారు రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి దీక్షలు చేపట్టారన్నారు ప్రైవేటు యజమాన్యాలు కళాశాలలు బందు పెట్టడం వలన విద్యార్థులు అయోమయంలో పడుతున్నారన్నారు ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వారి యొక్క ప్రభుత్వం ఎందుకు విద్య రంగా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేవన్నారు అద్దె భవనాల్లో ఉండడం వలన దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం ఆ అద్దె భవనాల కిరాయి చెల్లించకపోవడంతో అక్కడ ఉన్నటువంటి భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు . రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ ను అలాగే స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ



గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి అని అన్నారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు, అర్జున్ , హరీష్, శ్రీను, ఎస్ఎఫ్ఐ నాయకులు , నవీన్, కుమార్,రాజురెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# 24 వ మండల పూజలో 09వ రోజు దివ్య పడిపూజతో మహా అన్నదానం...

### - దివ్య పడిపూజ దాత బాదం అనిల్, ఇందు

నర్సంపేట నవంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణం యందు శుక్రవారం 22 నవంబర్ 2024 శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహ అన్నదానంలో దాతలుగా అనిల్ కుమార్ ఇందు, బాదం ప్రవీణ్ కుమార్ లక్ష్మి బాదం రంజిత్ కుమార్ శ్రావణి బాదం ఆగయ్య అడ్డగట్ల చంద్రమౌళి పద్మా లు ఆలయంలో అర్చకులు పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో పడమట్లపై జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహాఅన్నదానం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ మండల పూజ మహోత్సవంలో జరిగే 41 రోజు మహానదనంలో దాతలు విశిష్ట దాతలు తలదాతలు అన్నదాతలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మండల ప్రజా మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శబరిమలై వెళు ్ల భక్తులు మాలదార స్వాములు నర్సంపేట ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని డిపో మేనేజర్ ద్వారా కల్పించబడువు సౌకర్యాలు వినియోగించుకోవాలని కోరారు. దాతలుగా భక్తులు తదితరులు పాల్గొని ఆలయ అభివృద్ధి కోరారు పాల్గొన్న వారు చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా,మాదారపు చంద్రశేఖరం గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య,వరంగల్ హనుమకొండ రైస్ మిల్లర్స్ ములుగు రైస్ మిల్లర్స్ దేవునూరి అంజయ్య గుప్తా ఇరుకు కోటేశ్వరరావు బండారి దామోదర్, బాదం ప్రవీణ్ కుమార్, భూపతి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, బండారుపల్లి చెంచారావు, శ్రీరాం కిరణ్ పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీను, అనంతుల రాము శ్రీరాముల శంకరయ్య,దొడ్డ వేణు, మల్యాల రాజు ప్రవీణ్, శ్రీరాముల కార్తీక్, భరత్ స్వామి కాట రఘు స్వామి ల తో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు, గందె సంజీవరావు, మద్రి



యాదగిరి, బోట్ల నాగరాజు, కోడూరి రాయసఫ్ గుమస్తా దేశి రాము, శ్రీధర్, మద్రి రాజు బీరం నాగిరెడ్డి, భజనగాణ బృందం మంచోజు కళ్యాణ రాముడు బృందం వంటశాల బృందం గోపి రాజు సుమన్ లక్ష్మమ్మ తో పాటు మాలదార స్వాములు భక్తులు 2000 పై తదితరులు పాల్గొన్నారు.

# పర్వతనేని మాధవరావుకు నివాళులర్పించిన ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు..





### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 22: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంప్లాయి పర్వతనేని మాధవరావు దశదినకర్మ ను గురువారం గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని రంగ ఫంక్షన్ హాల్లో పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రామాణా రావు పావని రావు , శ్రీధర్ రావు గీతరావు దంపతులు నిర్వహించారు దశదినకర్మ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని మాధవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు, మొదటగా లింగన్నపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు, వారి పేరిట ఆలయ అర్చకులు రాములు పంతులు గారు హారతి అర్చన చేశారు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు ఆశీర్వచనాలు అందజేశారు, దర్శించుకున్న అనంతరం మాధవరావు ఇంటికి వెళ్లి కుమారుడు శ్రీధర్ రావును ఆయన కోడలు గీతారావు పావని రావును కుటుంబ సభ్యులను శ్రీధర్ బాబు ఆది శ్రీనివాస్ పరామర్శించారు పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రామణా రావు కు స్వయానా మామ మాధవరావు ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి హమీద్ బీసీ రాష్ట్ర నాయకులు పర్ష హనుమాన్లు తోపాటు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి- ప్రతాప్ సింగ్

టేక్మాల్ నవంబర్ 22: తెలంగాణ పత్రిక: టేక్మాల్ మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో శుక్రవారం ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్ హాజరైనారు. లీవ్ ఫామ్ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ పంట సాగు చేయాలన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల తరువాత పది నుంచి పన్నెండు టన్నుల దిగుబడి వస్తుందని ఒక ఎకరా వరి పంట నీళ్ళతో ఐదు ఎకరాల ఆయిల్ పంట పండియవచ్చని ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా సంబధిత కంపెనీ కొనుగోలు చేస్తారని, ఆయిల్ పామ్ పంటకు కోతుల బెడద ఉండదని కాబట్టి రైతులందరూ ముందుకు వచ్చి



ఆయిల్ పంట సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. ఆయిల్ ఫామ్ తోటల సాగు వల్ల రైతులకు అధిక లాభం పొందవచ్చని దీర్ఘ కాలిక ఆదాయం వస్తుందని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్,



వ్యవసాయ ఉప సంచాలకులు టెక్నికల్ విజయ్, రాష్ట్ర ఫామ్ సలహాదారులు డాక్టర్ రంగనాయకులు, నర్సాపూర్ ఉద్యాన అధికారి సంతోష్, ప్రాజెక్ట్ మేనేజర్ కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ ఫామ్ విస్తరణ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారిగా చేరికలు....

### - భారీగా కాంగ్రెస్ పార్టీ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి 23 మహబూబ్నగర్ జిల్లా.కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందని మెండె నాగరాజు యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ కి చెందిన మెండె నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చిన్నదర్పల్లి, లచ్చి రాం తాండా నుంచి శు క్రవారం నాడు ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా పెద్దలందరూ కూడా ఈ చేరిక కార్యక్రమానికి వచ్చారంటే నాగరాజు గారి మీద వారికున్న నమ్మకాన్ని తెలియజేస్తుందని ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రతి ఎలక్షన్లలో కూడా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలనీ, పాత కొత్త అనే తేడా లేకుండా అందరిని కూడా కలుపుకొని గ్రామంలో అందర్నీ కూడా ఏకతాటిపైకి తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేయాల్సిన అవసరం ఉందని వాటన్నిటిని కూడా పూర్తి చేసుకోవాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని ఆయన స్పష్టం చేశారు . కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ అమలు చేసిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు సిలిండర్ అందిస్తున్నామని, త్వరలో అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, వృద్దులకు వికలాంగులకు అందరికీ పెన్షన్లు అందిస్తామని ఆయన తెలిపారు. అందరినీ ఆదరించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాబట్టి కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలవాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్



ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తేమ' పరీక్షలో పత్తి రైతు చిత్తు తీవ్రంగా నష్టపోతున్న రైతన్న తేమ పేరుతో అధికారులు ఇబ్బందులు....

### -తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి

తెలంగాణ పత్రిక ఖమ్మం: తల్లాడ (నవంబర్ 22)పట్టణంలోని (సీసీఐ) కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన రైతు జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తెచ్చిన పత్తిని మాయిశ్చరైజింగ్ ఎక్కువగా ఉందని రద్దు చేస్తున్నారని, ఆరోపించారు, తేమశాతం కొలిచే పరికరంలో లోపం ఉందని ఎక్కువ శాతం చూపిస్తుందని ఆరోపించారు, రైతులను ఇబ్బందులకు గురిచేసి దళారుల పత్తిని కొనుగోలు చేస్తూ రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారన్నారు, ఈనెల 12 నుండి సాఫ్ట్వేర్ పనిచేయడం లేదు అని గత రెండు రోజులుగా నాలుగు టి ఆర్ లు చేశారన్నారు, కొనుగోలు కేంద్రంలో టెక్నీషియన్ లేదు మేయర్ లేదు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులకు అందడం లేదన్నారు, గత్యంతరం లేని పరిస్థితిలో రైతులు దళారులకు విక్రయించి గిట్టుబాటు ధర లభించక, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అన్నారు, దళారులు



సిబ్బంది లోపాయి కారిఒప్పందాలు చేసుకొని, రైతులను నిలువునా ముంచుతున్నారన్నారు, రైతుల పత్తిని కొనుగోలు చేయాలని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో, మండల నాయకులు అయినాల రామలింగేశ్వర రావు, చల్లా నాగేశ్వరరావు, సత్తనపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం చైర్మన్ పై డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది





ముస్తాబాద్ నవంబర్ 22 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ సహకార సంఘం చైర్మన్ పై తొమ్మిది మంది డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. ముస్తాబాద్ సహకార సంఘం చైర్మన్ తీరుని నిరసిస్తూ తొమ్మిది మంది డైరెక్టర్లు గత నెల 29వ తేదీన జిల్లా సహకార సంఘం అధికారి రామకృష్ణకు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందించారు. దీంతో 15 రోజుల వ్యవధి తర్వాత ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని సింగిల్ విండోలో డిసిఓ రామకృష్ణ నేతృత్వంలో ప్రత్యేక పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. కోరం సభ్యులు ఉండడంతో చైర్మన్ పై ఓటింగ్ ను నిర్వహించగా 9 మంది సభ్యులకు గాను 8 మంది సభ్యులు హాజరై చైర్మన్ రాజేందర్ రెడ్డి కి వ్యతిరేకంగా ఓటింగ్ చేసినప్పటికీ అవిశ్వాసం నెగ్గడానికి ఒక్క ఓటు తక్కువ ఉండడంతో అట్టి అవిశ్వాసం వీగిపోయినట్లు డిసిఓ రామకృష్ణ వెల్లడించారు. యధాతరంగా ప్రస్తుత చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి సొసైటీ చైర్మన్గా కొనసాగుతున్నట్లు ప్రకటించారు. అనంతరం ఎనిమిది మంది డైరెక్టర్లు మీడియాతో మాట్లాడుతూ%ొ% చైర్మన్ ఇష్టారాజ్యంగా సొసైటీ డబ్బులు వృధా చేయడంతో పాటు తనకు నచ్చిన వ్యక్తులను సంఘంలో ఉద్యోగులుగా నియమించడాన్ని నిరసిస్తూ అవిశ్వాస తీర్మానాన్ని పెట్టినట్టు వెల్లడించారు. కొంతమంది డైరెక్టర్లను ప్రలోభాలకు గురిచేసి వారి వైపు తిప్పుకున్నారని పేర్కొన్నారు. కానీ సాంకేతికంగా ఓడిపోయినప్పటికీ నైతికంగా తామే గెలిచినట్లు వెల్లడించారు. పదవి కాలం ఉన్నంతవరకు సంఘం బలోపేతంతో పాటు సొసైటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అడుకుంటూ రైతులకు మేలు జరిగే విధంగా తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మల రవి, డైరెక్టర్లు కొండం వేణు రెడ్డి, గాడిచెర్ల రామచంద్రం. మిడిదొడ్డి దేవయ్య, బద్దిపడిగే బాల్ రాజేందర్ రెడ్డి, ఆరుట్ల భాగ్యమ్మ, పెంజర్ల బాల్ రెడ్డి, గాడిచర్ల రామచంద్రం,యారపు భూమయ్య పాల్గొన్నారు

# ప్రభుత్వ విజయాలు వివరించేందుకు కళాయాత్ర

**- తెలంగాణ సాంస్కృతిక సారధి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్.**



నర్సంపేట నవంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి) చెన్నారావుపేట, ఖాదర్పేట్ గ్రామాలలో,సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజపాలన కళాయాత్ర నేడు చెన్నారావుపేట మండల కేంద్రంకు చేరుకోవడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ పాల్గొని మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్ కళాకారులు తమ ఆటా ....పాటలు, నాటికలు ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి రోజు మూడు గ్రామాల్లో ఆటపాటలు, నాటిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలను ఆకర్షించేలా ప్రదర్శనల ప్రణాళిక రూపొందించుకున్నామని ప్రణాళికల ప్రకారం కళాయాత్ర నడుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ మీద వంట గ్యాస్ ను, అందించడం జరుగుతుందని,మహిళలు ఆర్టీసీ బస్సులలో ఆధార్ కార్డు చూయించి ఉచితంగా ప్రయాణం చేసేటటువంటి సౌలతి కల్పించిందని,రైతన్నలకు ముఖ్యంగా రెండు లక్షల రుణమాఫీ చేసి రంది పడే రైతుల కళ్ళల్లో ఆనందాలు నింపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండదండగా నిలిచిందని అన్నారు. ఐ కే పి సెంటర్ ల ద్వారా వడ్లు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి సన్న వడ్లకు అదనంగా 500లు బోనసిస్తూ గిట్టుబాటు ధరకే ప్రభుత్వం వడ్ల ను కొంటుందని అన్నారు.స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ, నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసి, నిరుద్యోగులు బతుకుల్లో చిరువెలుగులు నింపింది అని అన్నారు. కావున ప్రజలంతా కూడా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చేటుటువంటి సంక్షేమ పథకాలను అర్హులైన వాళ్ళు లబ్ది పొంది ప్రయోజకులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ కళాకారులు యోచన, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, గాదెపాక బాబు , బరిగల రవీందర్, తాళ్ల పెల్లి అశోక్ మరియు మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు అందేలా చర్యలు





**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- 24 గంటల వ్యవధిలో ట్రక్ షీట్ జనరేట్ చేయాలి.**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-22 ( తెలంగాణ పత్రిక): రైతుల వద్ద నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు సకాలంలో రైతులకు అదేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని, రామగిరి మండలాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామం, మంథని మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి కొనుగోలు చేసిన ధాన్యం రిజిస్టర్ లను పరిశీలించారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులతో ఎన్ని ఎకరాలలో పంట సాగు చేశారు, ఎంత దిగుమతి వచ్చింది, కోనుగోలు కేంద్రాలకు పంట తెచ్చి ఎన్ని రోజులు అవుతుంది, తేమ శాతం ఎంత ఉంది, టార్పాలిన్ కవర్లు ఇస్తున్నారా మొదలగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం 24 గంటలు వ్యవధిలో ట్రక్ షీట్ జనరేట్ చేయాలని అన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో అందేలా చూడాలని అన్నారు.సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా క్వింటాళ్లుకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఇది ప్రత్యేకంగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం అమ్మే సమయంలో రైతులు సమర్పించిన బ్యాంకు ఖాతాల్లో బోనస్ డబ్బులు పడ్తాయని అన్నారు.మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. 17 శాతం తేమ రాగానే వడ్లకు కాంటా వేయాలని, కోనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి మండల తహసిల్దార్ రామచందర్ రావు, మంథని ఏడిఎం అంజలి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలకు నిప్పు పెట్టడంతో పర్యావరణానికి ముప్పు

**-జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి**

**- వరి కొయ్యలు నేలలో కలియ దున్నే పద్దతి అవలంభించాలి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-22 ( తెలంగాణ పత్రిక): వరి పంట కోత అనంతరం పంట అవశేషాలకు నిప్పు పెట్టడం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో వరి పంట కోత అనంతరం వరి గడ్డిని కోసి గడ్డి వాములుగా దాచుకొని పశువులకు మేతగా వాడుకునేవారని, కూలీల కొరత, హార్వెస్టర్ వినియోగం పెరిగాక, పై పై నే వరి గడ్డిని కోయడం వలన గడ్డి కట్టలు కట్టేందుకు పనికి రాక, అలానే వదిలి వేసి తర్వాతి పంట వేసుకునేందుకు పంట అవశేషాలను కాల్చడం చేస్తున్నారని, ఈ చర్యతో పర్యావరణానికి పెను ప్రమాదం అని అన్నారు.పంట అవశేషాలు తగలబెట్టడం వల్ల ఉత్పత్తి అయ్యే వేడి భూమిలోకి దాదాపు ఒక సెంటీమీటర్ లోతు వరకు వ్యాపించడం వలన భూమి ఉష్ణోగ్రత 33.8 డిగ్రీల నుండి 42.2 డిగ్రీల వరకు పెరిగి, భూమిపై ఉండే పొరలలో తేమ ఆవిరైపోవడంతో పాటు, ఉపయోగకరమైన బ్యాక్టీరియా శిలీంద్రాలు నశించిపోయి భూమి సారం, సేంద్రియ నాణ్యత దెబ్బతింటుంది అన్నారు.వరి కొయ్యలు నేలలో కలియ దున్నడం వల్ల ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుందని, మొక్కలకు 2 శాతం యూరియా,4 శాతం పాస్ఫరస్ అదనంగా లభిస్తుందని, సేంద్రియ ఎరువుగా ఉపయోగపడి, సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు ఐదు నుంచి పది శాతం పెరుగుతాయన్నారు. ఒకసారి కొయ్య కాళ్ళను కాల్చితే వ్యవసాయం 20 ఏళ్లు వెనుకబడినట్లేనని, మట్టిలో కోటాను కోట్ల సూక్ష్మ జీవులు ఉంటాయని, పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు కూడా కొయ్య కాళ్ళను తగలబెట్టినప్పుడు చనిపోతాయని ఆయన తెలిపారు.రోటవేటర్ తో దున్నడం వల్ల కొయ్య కాళ్ళను చిన్న చిన్న ముక్కలుగా పౌడర్ గా మార్చవచ్చని, తర్వాత రెండు బస్తాల సూపర్ వేసి దున్నితే భూమి సారవంతంగా మారుతుందని, దీని వల్ల 10 ట్రాక్టర్ల మట్టి వేసినట్లు అవుతుందని, ఎకరాకు భూసారం పెరిగి పంట దిగుబడి పెరుగుతుందని ఆయన తెలిపారు.భూ భౌతిక స్థితికి పెను విఘాతం కలిగే పనులు చేయరాదని, పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల కలిగే నష్టాల పై అవగాహన కలిగి వరి కొయ్యలు నేలలో కలియ దున్నే పద్దతి అవలంభించాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఆదిరెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# రైల్వే గేటు తాత్కాలికంగా మూసివేత...



హుజురాబాద్ నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)ఉప్పల్ నుండి హసన్ పర్తి రైల్వే స్టేషన్ల మధ్య లెవెల్ క్రాసింగ్ గేట్ నెం: 09 ఇ లో అత్యవసర మరమ్మతుల కారణంగా కమలాపూర్ నుండి బావుపేట్ గ్రామాలను కలిపే రోడ్డులోని గేటు తేదీ 23-11-2024 నుండి 26 -11-2024 వరకు మూసి వేయబడుతుందని సెక్షన్ సీనియర్ ఇంజనీర్ నార్త్, కాజీపేట ఒక ప్రకటనలో తెలిపారు.

# సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులు

**- ప్రేయర్ సమయానికి ఇద్దరు ముగ్గురు టీచర్లతో మామ**

**- విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రుల ఆందోళన**



జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 22 : ఝరాసంగం మండల్ పరిధిలోని కుప్పానగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులు, శుక్రవారం ఉదయం ప్రేయర్ సమయానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కేవలం ముగ్గురు ఉపాధ్యాయులే పాల్గొన్నారు. ప్రైమరీ పాఠశాలలో ప్రేయర్ సమయానికి కేవలం ఇద్దరూ ఉపాధ్యాయులే పాల్గొనడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చస్తున్నారు. వారి సొంత పనులు పూర్తి చేసుకున్నకే ప్రభుత్వ పాఠశాలకు టైం ఇస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు నాశనం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గా మల్లారపు అరుణ్ కుమార్....

**- సిపిఎం 3వ జిల్లా మహాసభల్లో ఎన్నిక...**

**- హర్షం వ్యక్తం చేసిన సిపిఎం మండల కమిటీ...**



వీర్నపల్లి (తెలంగాణ పత్రిక నవంబర్ 22)రాజన్న సిరిసిల్లా జిల్లా వీర్నపల్లి మండల మాజీ ఎంపిటిసి మల్లారపు అరుణ్ కుమార్ భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్టు) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు .మల్లారపు అరుణ్ కుమార్ ఎన్నిక పట్ల సిపిఎం మండల కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ విప్లవఅభినందనలు తెలియజేశారు గతంలో 15 సంవత్సరాలనుండి నమ్ముకున్నా సిద్ధాంతం కోసం నిలబడ్డాడని,మండలంలో కార్మిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నరాని అన్నారు. పోడు భూముల పోరాటంలో అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ లు చేసిన కోర్టులా చుట్టూ తిప్పిన పోడు భూములు పోరాటంలో నిలబడి పోరాటం చేస్తున్నారని అన్నారు.ఇల్లు లేని నిరుపేద లను ఇల్లు ఇవ్వాలని పోరాటం చేశాడని గుర్తు చేశారు. అనంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ మండలంలో పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తున్నాడాని అన్నారు. మండలములో పేద ప్రజాల కోసం జిల్లా మహాసభల్లో నిర్ణయయించిన తీర్మానలపై ఉద్యమం చేస్తామని సిపిఎం మండలం కమిటి తరుపున తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరేందర్, రాజేల్లయ్య,మనోజ్ కుమార్, రాజు, దేవయ్య, రాజాం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిగాముషం రమేష్ ఏకగ్రీవ ఎన్నిక




సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 22: రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిగా ముషం రమేష్, ఏకగ్రీవ ఎన్నిక 19,20 తేదీల్లో జరిగిన సిపిఎం పార్టీ మహాసభ లో సిపిఎం జిల్లా కార్యదర్శిగా ముషం రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముషం రమేష్, మాట్లాడుతూ రెండవసారి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గా ఎన్నుకున్నందుకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు, సిపిఎం పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా సభ్యులందరికీ జిల్లా ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. రాబోయే కాలంలో జిల్లాలోని ప్రజా సమస్యలపై బడుగు బలహీన కార్మిక వర్గం కోసం వారి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి నా వంతు బాధ్యతగా పోరాటం చేస్తానని అన్నారు .ఈ మహాసభ విజయవంతం కోసం. సహాయ సహకారాలు అందించిన పట్టణ ప్రజలకు వాణిజ్య వ్యాపార వర్గాలకు మేధావులకు కార్మిక వర్గానికి పత్రికా మిత్రులందరికీ సిపిఎం జిల్లా కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ...

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 22: కామారెడ్డి నియోజకవర్గం పట్టణము లోని విద్యానగర్ కు చెందిన ప్రియ శైలేష్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60 వెలు 56 వెలు రెండు చెక్కులు వారికి పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, కౌన్సిలర్ అన్వర్ అహిమద్, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అధ్యక్షులు పంపరి లక్ష్మన్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి



నర్సంపేట నవంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట నియోజకవర్గంఖానాపూర్ మండలం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు.మండలకేంద్రంలోని హరితమిత్ర రైతు సంఘం ఏం ఏ సి ఎస్ కు చెందిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, బుధరావుపేట పద్మావతి ఆఫ్ ఓ పి కేంద్రాన్ని, ధర్మారావుపేట గణపతి ఏం ఏ సి ఎస్, రంగాపురం శ్రీ హనుమాన్ ఎం ఎ సి ఎస్ కు చెందిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బ్లాక్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు లు ప్రారంభించారు. ఈ కార్ర్యమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు, సెంటర్ ఇంచార్జీ లు పాల్గొన్నారు.



## చిరంజీవి సినిమాను వెంకటేష్‌తో చేయబోతున్న డైరెక్టర్..?

సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో ఒక హీరో చేయాల్సిన సినిమాని మరో హీరో చేయడం ఎన్నోసార్లు చూస్తూ ఉంటాం. ఇక ఇలా చేసి సూపర్ హిట్ కొట్టిన సందర్భాలు కూడా చాలా ఉన్నాయి. ఇక ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోగా కొనసాగుతున్న వెంకటేష్ కూడా మరో సీనియర్ హీరో చేయవలసిన సినిమాను చేసేస్తున్నాడట. గత కొంతకాలం నుంచి సోలో సినిమాలకు దూరమైన వెంకటేష్ సైంధవ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కానీ ఈ సినిమా ఫ్లాప్ అయింది. దీంతో తన తర్వాత సినిమాతో ఎలాగైనా సక్సెస్ కొట్టాలి అని పట్టుదలతో ఉన్నాడు వెంకటేష్. ఈ క్రమంలోనే తనకు అప్పటికే 2 హిట్స్ ఇచ్చిన అనిల్ రావిపూడి కి అవకాశం ఇచ్చాడు. ఇక ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ కూడా జరుగుతుంది. అయితే ఈ సినిమా షూటింగ్ పూర్తయిన వెంటనే.. ఇక మరో స్టార్ డైరెక్టర్ దర్శకత్వంలో సినిమా చేయడానికి వెంకటేష్ ఇప్పటికే సన్నాహాలు చేసుకుంటున్నాడట. ఇప్పుడు అందుతున్న సమాచారం ప్రకారం వెంకీ కుడుముల దర్శకత్వంలో ఒక సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట సీనియర్ హీరో వెంకటేష్. కాగా ప్రస్తుతం వెంకీకుడు ముల అటు నితిన్ హీరోగా తెరకెక్కుతున్న రాబిన్ హుడ్ తెరకెక్కించడంలో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన భీష్మ సినిమా సూపర్ హిట్ అయింది అన్న విషయం తెలిసిందే. మధ్య రాంబిన్ హుడ్ తెరకెక్కుతుంది. అయితే ఈ మూవీ పూర్తయిన వెంటనే..వెంకటేష్‌తో ఒక భారీ ప్రాజెక్టు చేయడానికి డైరెక్టర్వెంకీ కుడుముల సన్నాహాలు చేస్తున్నాడు.

# 'అవకాశాల కోసం కమిట్‌మెంట్'

## అనన్య నాగళ్ల అదిరిపోయే సమాధానం



అనన్య నాగళ్ల ప్రస్తుతం పొట్టేల్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది. తంత్ర, డార్లింగ్ సినిమాలతో అలరించిన అనన్య మరోసారి అభిమానులను అలరించనుంది. సాహిత్ మోతూకూరి డైరెక్షన్‌లో వస్తోన్న పొట్టేల్ మూవీలో అనన్య లీడ్ రోల్‌లో కనిపించనుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ రిలీజైంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. అయితే ఈవెంట్‌కు హాజరైన అనన్య నాగళ్లకు ఊహించని ప్రశ్న ఎదురైంది. ఓ జర్నలిస్ట్ క్యాస్టింగ్ కౌచ్ గురించి అడిగింది. తెలుగు అమ్మాయిలు ఇండస్ట్రీలోకి రావాలంటే భయపడతారు? ఇండస్ట్రీలో అవకాశాలు ఇవ్వాలంటే కమిట్‌మెంట్ అడుగుతారని టాక్ ఉంది.. మీకు ఇలాంటి అనుభవం ఎదురైందా? అని అనన్యను ప్రశ్నించింది. దీనిపై అనన్య మాట్లాడుతూ..'నాకైతే ఇలాంటి అనుభవం ఎదురుకాలేదు. మీరు తెలుసుకోకుండా వందశాతం ఉంటుందని ఎలా చెబుతున్నారు. ఇండస్ట్రీలో అలా జరుగుతుంది అని చెప్పడం వందశాతం తప్పు. అవకాశం రావడం కంటే ముందే కమిట్‌మెంట్ అనేది టాలీవుడ్‌లో లేదు. ఎక్కడైనా పాజిటివ్, నెగెటివ్ అనేది సమానంగా ఉంటాయి. మీకు అనుభవం లేకపోయినా ఎలా అడుగుతున్నారు.. నటిగా నేను చెబుతున్నా క్యాస్టింగ్ కౌచ్ పరిస్థితులైతే ఇండస్ట్రీలో లేవు' అని అన్నారు. కాగా.. అనన్య నటించిన పొట్టేల్ సినిమా ఈనెల 25న థియేటర్లలో సందడి చేయనుంది.

## వయ్యారాల వలలు విసురుతున్న విరూపాక్ష బ్యూటీ..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ మూవీలో సెకండ్ హీరోయిన్?గా నటించి ఆకట్టుకుంది. ఇందులో సంయుక్త కనిపించింది తక్కువ సమయమే అయినా ఫుల్ క్రేజ్ సొంతం చేసుకుంది. అందం, అమాయకత్వంతో ఆకట్టుకుంది ఈ అమ్మడు. మలయాళంలో అనేక చిత్రా ల్లో నటించిన సంయుక్త మీనన్ తెలుగులో పవర్ స్టార్ తో పరిచయం అ య్యింది.పవన్ కళ్యాణ్,రానా హీరోగా నటించిన భీమ్లానాయక్ తో హీరో యిన్ గా టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ మూవీలో సెకండ్ హీరోయిన్‌గా నటించి ఆకట్టుకుంది. ఇందులో సంయుక్త కనిపించింది తక్కువ సమయమే అయినా ఫుల్ క్రేజ్ సొంతం చేసుకుంది. అందం, అమాయకత్వంతో ఆకట్టుకుంది ఈ అమ్మడు. తన అందంతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. దీంతో ఈ బ్యూటీకి యూత్ లో మంచి క్రేజ్ వచ్చేసింది.ఆతర్వాత సాయిధరమ్ తేజ్ సరసన విరూపాక్ష, ధనుష్ జోడిగా సార్ చిత్రాలతో హిట్స్ అందుకుంది. వరుసగా హిట్స్ అందుకుంటూ గోల్డెన్ బ్యూటీగా పేరు సొంతం చేసుకుంది.అయితే సంయుక్తకు తెలుగులో మాత్రం అంతగా అవకాశాలు రాలేదు. నటనపరంగా మంచి మార్కులు కొట్టేసిన ఈ ముద్దుగుమ్మకు కెరీర్ మాత్రం ఇప్పుడు సైలెంట్ అయ్యింది. చివరగా కళ్యాణ్ రామ్ సరసన డెవిల్ చిత్రంలో కనిపించింది సంయుక్త. ప్రస్తుతం నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న స్వయంభూ చిత్రంలో నటిస్తుంది. తాజాగా ఈ అమ్మడు గ్లామర్ గేట్లు ఎత్తేసింది. మొన్నటి వరకు పద్ధతిగా పక్కింటి అమ్మాయిగా కనిపించిన ఈ వయ్యారి.ఇప్పుడు అందాలు ఆరబోస్తూ సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసింది. దాంతో ఈ అమ్మడు కూడా గ్లామరస్ పాత్రలకు ఓకే చెప్పడానికి రెడీ అవుతుందని అంటున్నారు నెటిజన్స్. ఏదేమైనా సంయుక్త అందాలు అదుర్స్ అంటున్నారు కుర్రకారు...

## కైపెక్కిస్తున్న కీర్తిసురేష్..



తెలుగులో నేను శైలజతో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ.. తొలి తోనే ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది. బ్యాక్ టు బ్యాక్ కుర్రహీరోల సరసన లు చేసింది. తెలుగులో తక్కువ సమయంలో క్రేజ్ తెచ్చుకున్న భామల్లో కీర్తిసురేష్ ఒకరు. కీర్తి సురేష్..తెలుగు, తమిళం భాషలలో వరుస లు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటుంది. తెలుగులో నేను శైలజ తో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ.. తొలి తోనే ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది. బ్యాక్ టు బ్యాక్ కుర్రహీరోల సరసన లు చేసింది. అలాగే మహానటి తో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయింది. అలాగే ఇప్పుడు స్టార్ హీరోల ల్లోనూ నటిస్తుంది. తెలుగు, తమిళ్ తో పాటు హిందీలోనూ చేస్తోంది. ఇప్పటివరకు హిందీలో ఆమె నటించిన ఫస్ట్ మూవీ విడుదల కాలేదు. కానీ ఇప్పటికే అక్కడ అవకాశాలు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తుంది. కీర్తి ఫస్ట్ బాలీవుడ్ మూవీ ఇప్పుడు షూటింగ్ జరుపుకుంటుంది. కీర్తి రెమ్యునరేషన్ కూడా భారీగా అందుకుంటుంది. ఇదిలా ఉంటే ఈ ఆమధ్య కీర్తి తన అందాలతో ఆకట్టుకుంటుంది. బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వనున్న ఈ భామ తన అందాలతో కుర్రాళ్ళ మతి పోగొడుతోంది. అయితే ఈ అమ్మడికి అప్పడే బాలీవుడ్ నీళ్లు పడ్డాయి అని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. హిందీలో ఆఫర్స్ కోసమే కీర్తి అందాలు ఆరబోస్తుంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు...

## ఇందులో భాగమైనందుకు ఆనందంగా ఉంది: సమంత

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన వారితో కలిసి పని చేసే అవకాశం ఉన్న సినీ పరిశ్రమలో భాగమైనందుకు ఆనందంగా ఉందని ప్రముఖ నటి సమంత అన్నారు. ఇండస్ట్రీలో మహిళల భవిష్యత్తు ఎలా ఉంటుందన్న ప్రశ్నపై స్పందిస్తూ సమాధానమిచ్చారు. తన కొత్త వెబ్‌సిరీస్ 'సిటడెల్: హనీ- బన్నీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడారు. "ఇండస్ట్రీలో అందరికీ సమాన అవకాశాలు రావాలని కోరుకుంటున్నా. ఇప్పటికే కొంత మార్పు వచ్చింది. అందులో నేనూ భాగమైనందుకు సంతోషంగా ఉంది. మన ప్రతిభే మనమేంటో తెలియజేస్తుంది" అని పేర్కొన్నారు. 'సిటడెల్' గురించి మాట్లాడుతూ.. "స్పై జానర్‌కు సంబంధిం చిన వెబ్‌సిరీస్ అయినా సినిమా అయినా ఎప్పుడూ పురుష పాత్రలకే ప్రాధాన్యం ఉంటుంది. వారే యాక్షన్ చేస్తారు. డైలాగ్స్ చెబుతారు. దానికి భిన్నంగా ఈ సిరీస్‌లో నేను కొంతమేర యాక్షన్ చేశా" అని తెలిపారు. సిరీస్‌లో హీరోగా నటించిన వరుణ్ ధావన్ మాట్లాడుతూ.. "లాక్‌డౌన్ సమయంలో దర్శక- నిర్మాత ఆదిత్య చోప్రాను కలిశా.
ఆ సమయంలో ఆయన 'టైగర్ 3' సినిమా (సల్మాన్ ఖాన్ హీరో) పనుల్లో బిజీగా ఉన్నారు. 'సర్.. ఎందుకు యంగ్ హీరోలతో మీరు యాక్షన్ మూవీస్ చేయరు?' అని అడిగా. బడ్జెట్ లెక్కలుంటాయంటూ ఆయన సమాధానమిచ్చారు.



సమంత

## రూ.2000 కోట్ల కలెక్షన్స్.. 'కంగువా'పై నిర్మాత ధీమా



తాను నిర్మించిన కొత్త సినిమా 'కంగువా' పై కేఈ జ్ఞానవేల్ ధీమా వ్యక్తం చేశారు. బాక్సాఫీసు వద్ద ఆ చిత్రం రూ. 2000 కోట్ల వసూళ్లు చేస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. ఆ మూవీ డైరెక్టర్ శివతో కలిసి యూట్యూబ్ ఛానల్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. 'కంగువా.. రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరుతుందా?' అనే ప్రశ్నకు నిర్మాత బదిలిస్తూ రూ. 2000 కోట్లని పేర్కొన్నారు.
"ఈ సినిమాలో సూర్య.. రెండు పాత్రల్లో కనిపిస్తారు. ఒకటి కంగువ కాగా మరొకటి ఫ్రాన్సిస్. పవర్‌ఫుల్ కంగువ క్యారెక్టర్ స్క్రీన్ ప్రెజెన్స్ 2 గంటలు (గతం). ఫన్ పంచే ఫ్రాన్సిస్ రోల్ 25 నిమిషాలు ఉంటుంది (వర్తమానం). రెండింటిలోనూ సూర్య మునుపెన్నడూ చూడని విధంగా ఉంటారు. ప్రమాదవశాత్తూ ఓ రోప్ కెమెరా అత్యంత వేగంతో సూర్య భుజాన్ని ఢీ కొట్టింది. నొప్పి తట్టుకోలేక కిందపడి పోయారు. నడవడానికీ ఆయనకు శక్తి చాల్లేదు. అలాంటి స్థితిలోనూ 'షాట్ ఓకేనా? రీటేక్ చేద్దామా?' అని అడిగారు. పనిపట్ల ఆయన ఎంత అంకితభావంతో ఉంటారో దాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు" అని శివ అన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ప్రభుత్వ విజయాలు వివరించేందుకు కళాయాత్ర...

**- తెలంగాణ సాంస్కృతిక సారధి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్.**

నర్సంపేట నవంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి) చెన్నారావుపేట, ఖాదర్పేట్ గ్రామాలలో,సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజపాలన కళాయాత్ర నేడు చెన్నారావుపేట మండల కేంద్రంకు చేరుకోవడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ పాల్గొని మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్ కళాకారులు తమ ఆటా ....పాటలు, నాటికలు ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి రోజు మూడు గ్రామాల్లో ఆటపాటలు, నాటిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలను ఆకర్షించేలా ప్రదర్శనల ప్రణాళిక రూపొందించుకున్నామని ప్రణాళికల ప్రకారం కళాయాత్ర నడుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ మీద వంట గ్యాస్ ను, అందించడం జరుగుతుందని,మహిళలు ఆర్టీసీ బస్సులలో ఆధార్ కార్డు చూయించి ఉచితంగా ప్రయాణం చేసేటటువంటి సౌలతి కల్పించిందని,రైతన్నలకు ముఖ్యంగా రెండు లక్షల రుణమాఫీ చేసి రంది పడే రైతుల కళ్ళల్లో ఆనందాలు నింపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండదండగా నిలిచిందని అన్నారు. ఐ కే పి సెంటర్ ల ద్వారా వడ్లు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి సన్న వడ్లకు అదనంగా 500లు బోనసిస్తూ గిట్టుబాటు ధరకే ప్రభుత్వం వడ్ల ను కొంటుందని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ, నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసి, నిరుద్యోగులు బతుకుల్లో చిరువెలుగులు నింపింది అని అన్నారు. కావున ప్రజలంతా కూడా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చేటుటువంటి సంక్షేమ పథకాలను అర్హులైన వాళ్ళు లబ్ది పొంది ప్రయోజకులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ కళాకారులు



యోచన, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, గాదెపాక బాబు , బరిగల రవీందర్, తాళ్ల పెల్లి అశోక్ మరియు మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కల్వకుంట్ల కవిత ను మర్యాదపూర్వకంగా కలిసిన దాసరి ఉష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-22 (తెలంగాణ పత్రిక): తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను బంజారాహిల్స్ లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపెల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష. ఈ సందర్భంగా దాసరి ఉష కల్వకుంట్ల కవితను యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కవిత పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి తదితర అంశాల గురించి దాసరి ఉషను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టాన్ని రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ విధులు నిర్వర్తించాలి

**- విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకున్న 149 మంది ఎస్సీటీపీసి కానిస్టేబుళ్ళు**
**- ప్రజలకు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలి**
**- సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావలి**
**- నీతి నిజాయితీలతో విధులను నిర్వర్తించాలి**
**- చట్టాన్ని ఉల్లంఘించకుండా రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ విధులను నిర్వర్తించాలి.**
**- పోలీసు సేవలో ప్రతి ఒక్కరూ అంతర్భాగమే, పోలీసు వ్యవస్థలో విజయం సాధించాలంటే కుటుంబ సభ్యుల సహకారం తప్పనిసరి**
**- మెదక్ జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి**

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 22: తెలంగాణ పత్రిక: శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 149 మంది ఇందులో 52 మంది సివిల్ కానిస్టేబుళ్లు, 26 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 56 మంది సాయుధ ధళ కానిస్టేబుళ్లు,15 మంది సాయుధ ధళ మహిళా కానిస్టేబుళ్లు, వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు జిల్లాకు రావడం జరిగిందని అన్నారు. సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం ఉన్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ఈరోజు నుండి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. అప్పగించిన భాధ్యతలు సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాల ముఖ్యమని అన్నారు. అదే విధంగా అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు అదరిస్తారని అన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. ఈ ట్రైనింగ్ అనంతరం కూడా రోజు వ్యాయామం చేసి ఫిట్ గా ఉండాలన్నారు. పోలీసు శాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు





అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని ట్రైనీ కానిస్టేబుల్స్ కు సూచించారు. పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్దమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలని. పోలీసింగ్ కు ముఖ్యమైనది క్రమశిక్షణ అంతే కాకుండా పోలీస్ అంటేనే త్యాగనిరతి అని మీరు సమాజంలో నేరాలు కట్టడి చేస్తూ సమాజంలో చెడును నిర్మూలిస్తూ సమాజంలో పోలీస్ విధులు నిర్వహిస్తారు కాబట్టి మీరు చేసే ప్రతీ పనిని సమాజంలో ప్రతీ ఒక్కరు గమనిస్తుంటారని అందుకే మీరు మంచి నడవడికతో పోలీసు ప్రతిష్టను పెంపోందించడానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. మీ యొక్క సత్రవర్తన వ్యవహారశైలితో ప్రజల ఆత్మగౌరవానికి ఎలాంటి భంగము కల్పించదకుండా పోలీసు శాఖ యొక్క పేరు ప్రతిష్టలను పెంచుతారని ప్రతీ ఒక్కరూ ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని మనసార భావిస్తానని జిల్లా అన్నారు. జిల్లాకు మన రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్. మహేందర్, సాయుధ ధళ డిఎస్పీ రంగ నాయక్, ఏ.ఓ మణి, సూపరింటెండెంట్ వలియా నాయక్, ఆర్.ఐ శైలేందర్, అల్తాఫ్, ఎస్సైలు నరేష్ , మహిపాల్ , మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలి



**-అదనపు కలెక్టర్ వి.విక్టర్**

తెలంగాణ ప్రత్యేక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 22:శుక్రవారం తాడ్వాయి జిల్లా పరిషత్ హైస్కూల్ ను ఆయన సందర్శించారు. మధ్యాహ్నం భోజన పథకం క్రింద విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా, నాణ్యతగా, రుచికరమైన భోజనం పెట్టాలని అన్నారు. బియ్యం, పప్పులు, కూరగాయలు ఒకటికి రెండు సార్లు కడగాలని తెలిపారు. వంట వండే సమయంలో ఏమైనా అందులో పడకుండా ఎప్పటికప్పుడు మూతలు పెట్టాలని, వంట తయారు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని వంటలు తయారు చేసే కుక్ లకు తెలిపారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకొని తయారుచేసే వంటకాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు భోజనం అందించే సమయానికి ముందు వార్డెన్ ఆ వంటకాన్ని రుచి చూడాలని తెలిపారు. ఆయన వెంట హెడ్ మాస్టర్ శ్రీనివాస్ ఉన్నారు

## 23 24 తేదీల్లో ప్రత్యేక ఓటర్ శిబిరాలు



తెలంగాణ పత్రిక నవంబర్ 22సంగారెడ్డి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 23 24 తేదీలలో ప్రత్యేక ఓటర్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం తెలిపారు ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ కేంద్రంలో బిఎల్ఓ లు అందుబాటులోనే ఉంటారని చెప్పారు కొత్త ఓటర్ నమోదు అడ్రస్ అడ్రస్ మార్పు తదితర వాటికోసం దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు

# రాష్ట్ర అభివృద్ధి మా ప్రభుత్వ లక్ష్యం...

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజల నుండి సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు..**
**- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 22:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో పత్రిక సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలోరాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరై మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ కు పట్టం కట్టారు. దానికి అనుగుణంగానే ప్రణాళిక బద్దంగా పని చేస్తున్నాం. అందులో భాగంగానే సీఎం వచ్చి అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం లు, శంకుస్థాపన లు చేశారు.అధికారం లోకి వచ్చి ఏడాది కావొస్తున్న సందర్భంగా ప్రజల ఆశీర్వాదం తీసుకుంటున్నాం. ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతం.మహిళకు ఉచిత బస్ ప్రయాణం లో భాగంగా ఏడాదిలో కోటి 20 లక్షల టికెట్స్ ఇవబడం జరిగింది. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం వాళ్లకు జీరో బిల్స్ ఇస్తున్నాం.500 కె గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం రాజీవ్ ఆరోగ్యశ్రీ లో 10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నాం.రైతులకు 2 లక్ష ల వరకు రుణ మాఫీ చేస్తూ.. ముందుకు సాగుతున్న%శీ%. సన్నాలు కు క్వింటాలు కు మద్దతు ధర తో పాటు రూ.500 బొనుస్ ఇస్తున్నాం2లక్ష ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పినాము. నెలకు సగటున 10 వేల చొప్పున 50వేల మందికి ఉద్యోగాలు ఇచ్చాం -బి ఆర్ ఎస్ ఎన్ని అవరోధాలు సృష్టించిన చిత్త శుద్ధి తో గ్రూప్ పరీక్షలు నిర్వహించాం.అస్తవ్యస్తంగా మారిన ఆర్థిక పరమైన పాలనను గాడిలో పెడుతున్నాం హామీల అమలుకు వెనుకాదం ఉద్యోగ అవకాశాలు కోసం నైపుణ్యం కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాంఅనవసరమైన రాదంతం చేస్తున్నారు. పరిశ్రమల ఏర్పాటు తో ఉద్యోగ అవకాశాలు వస్తాయి..అధికారుల పై దాడులు చేస్తున్నారు.కళ్ళు తెరచి సహకంరించండి, సలహాలు ఇవ్వనుంది స్వీకరిస్తాం అవరోధాలు కల్పించడం మాన%శీ%డి ప్రజాస్వామిక విధానంలో నిరసనలు చేయొచ్చు.. దాడులు చేయడం మానాలి తెలంగాణా అభివృద్ధి చెందవద్దు అని అనుకోని ఇదంతా చేస్తున్నారు.ఎన్ని అవరోధాలు సృష్టించిన ప్రజా సంక్షేమం కోసం పని చేస్తాం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాంరేషమ్ దూకణాల ద్వారా సన్న బియ్యం ఇస్తాం కాళేశ్వరం 9 పూర్తి చేసి ఎగువ



మానేరు ను పర్యటకంగా మార్చడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ ప్రకాష్ శ్రావణ్ రావు సంగీతం శ్రీనివాస్ పర్శ హనుమాన్లు హమీద్ బాలయ్య రాజు గౌడ్ రాజశేఖర్ నరసయ్య మల్లయ్య తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వార్డ్ మెంబర్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:22( తెలంగాణ దినపత్రిక ) శివంపేట్ మండల్ అల్లిపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ పుల్లేర యాదగిరి మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు ఆపద్బాంధవుడు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల రఘు గౌడ్ మాజీ సర్పంచ్ వెంకటయ్య మాజీ ఉప సర్పంచ్ నిమ్మల నరసింహులు పెద్ద కృష్ణ కర్ర సాయిలు నిమ్మల కిష్టయ్య నర్రా అశోక్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# రివ్యూ సమావేశనికి హాజరైన డాక్టర్ మాలతి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి /ఖమ్మం ఈ రోజు అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యులు, సిబ్బంది మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అసంక్రమణ వ్యాధులపై రివ్యూ సమావేశం జరిగింది. అర్బన్ లో స్క్రీనింగ్, ఫాలో అప్,అభా జెనరేషన్ లు తక్కువగా నమోదు అవుతున్నాయని, వాటిని పురోగతి సాదించాలి అలాగే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి చెప్పారు.అలాగే మాతా శిశు సంక్షేమం, వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమంలో కోల్డ్ చైన్, మెయింటైన్, ఎం సి పి కార్డ్స్ నింపటం, చేసిన సేవలు అప్డేషన్ లాంటివి సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని చెప్పారు.లక్ష్యాలు సాదించాలని ముఖ్యంగా అభా జనరేషన్ జరుగటల్లేదని దాని పై వైద్యులు దృష్టి పెట్టాలని %ష్ట్రశీ% కన్సల్టెంట్ డాక్టర్ సత్యేంద్రనాథ్ తెలిపారు అనంతరం మంచుకొండ పి వైద్యులు సిబ్బంది కి జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ చందునాయక్ రివ్యూ తీసుకొని మాట్లాడుతూ(సెషన్ జరిగే కార్యక్రమంలో )వ్యాది నిరోధక టీకాలు వేసేటప్పుడు వాక్సిన్ ఎక్సపైరీ తేది, కోల్డ్ చైన్, తగిన సూదులు, మరియు రిజిస్టర్లు కలిగి వాటిని సరైన పద్ధతిలో వాడుతున్నారో లేదో వైద్యులు, సూపర్వైజర్లు మానిటరింగ్ చేసి ఎప్పటికప్పుడు యూ విన్ యాప్ నందు అప్ డేట్ చేయించాలని అన్నారు. సూపరవైజర్లకు సబసెంటర్ లను విభజించి వాటి లో జరిగే అన్ని కార్యక్రమాల అమలు భాధ్యతలు



అప్పగించారు. అలాగే జిల్లా లో మంచుకొండ ఆదర్శంగా ఉండి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి (ఎన్ డి ఓ)డాక్టర్ రామారావు, డెమో సాంబశివరెడ్డి, హెచ్ ఈ ఓ సత్యనారాయణ, మురళి మరియు సిబ్బంది పాల్గొన్నారు

# గుర్తుతెలియని వ్యక్తి మృతి దేహం లభ్యం



మేడిపల్లి, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక) మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామ శివారులోని వ్యవసాయ పొలాలలో ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి మృతి దేహం సుమారు 40 సంవత్సరాలు అనునతను చనిపోయి ఉన్నాడు. మృతుడి వివరాలు గాని చిరునామా గాని తెలియదు. ఒకవేళ ఈ వ్యక్తి గుర్చి సమాచారం తెలిసినట్లయితే ఈ మొబ్కెల్ నంబర్ ను 8712656792 సంప్రదించగలరని మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ తెలిపారు. ఈ మృతి దేహాన్ని పంచాయతీ కార్యదర్శి నల్ల ఆదిరెడ్డి సిబ్బందితో కలిసి జగిత్యాల లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

# 29న సిద్ధిపేటలో పీ.డీ.ఎస్.యు అర్ధ శతాబ్దోత్సవ సభ



సిద్దిపేట , నవంబర్ 22(తెలంగాణ పత్రిక): ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) ఏర్పడి యాభై సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నవంబర్ 29న సిద్దిపేటలో పీ.డీ.ఎస్.యు అర్ధ శతాబ్దోత్సవ సభ నిర్వహిస్తున్నట్టు పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్లో కరపత్రాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మరియు టిపిటిఎఫ్ సీనియర్ నాయకుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ జార్జిరెడ్డి స్ఫూర్తితో 50 ఏళ్ల కాలంగా పీ.డీ.ఎస్.యూ శాస్త్రీయ విద్య సాధన,కామన్ స్కూల్ కోసం ఉద్యమిస్తుందని అన్నారు. ఎంతోమంది విద్యార్థి ఉద్యమంలో అమరులు అయ్యారని తెలిపారు. ఈనెల 29న సిద్దిపేటలో పీ.డీ.ఎస్.యూ అర్ధ శతాబ్దోత్సవ సభ నిర్వహిస్తుందని దీనికి ప్రముఖ కవి నందిని సిదారెడ్డి మరియు సినీ నటుడు అభయ్ నవీన్,పీడీఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ తో పాటు ఉపాధ్యాయులు, మేధావులు , పీ.డీ.ఎస్.యూ పూర్వ విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి , పీడీఎస్.యు పూర్వ విద్యార్థి నాయకులు శేఖర్, పులి రాజు, సంఘం నాయకులు గణేష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# చల్లని మనసు చలించింది-బాసర ఐఐఐటీ ని దత్తత తీసుకున్న నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల

## - నిర్మల్ పోలీస్ మీ పోలీస్-మన ఐఐఐటీ మన బాధ్యత - నా కర్తవ్యాన్ని సమర్ధవంతంగా నిర్వర్తిస్తా- ఎస్పీ



నిర్మల్ జిల్లా ప్రతినిధి-(బాసర)- నవంబర్-2-తెలంగాణ పత్రిక:- దక్షిణ భారతదేశంలో కొలువుదీరిన చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో వెలసిన ట్రిబుల్ ఐటీ లో ప్రతి అకాడమిక్ ఇయర్ లో ఎంతోమంది విద్యార్థులు బయటకు వెళ్తుంటారు వేల మంది విద్యార్థులు ప్రవేశాలు పొంది వారి భవిష్యత్ ని బంగారుమయం చేసుకోవడానికి వస్తుంటారు. అలా బాసర ట్రిబుల్ ఐటీ అంటే ఒకప్పుడు అందులో తమ కూతురికి లేదా కొడుక్కి సీటు వచ్చిందంటే తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందన్న సంబరంతో ఉండేవారు. అలా కొన్ని సంవత్సరాలు అందులో చదివిన విద్యార్థులు సైతం అలాంటి ఉద్యోగాలను సంపాదించి వారి భవిష్యత్తును బంగారమయం చేసుకున్న వారు కూడా ఉన్నారు. తర్వాత కాలం గడుస్తున్నా కొద్దీ ట్రిబుల్ ఐటీ లో ఏదేదో కారణాలవల్ల విద్యార్థుల ఆత్మహత్యలు, సరైన భోజన వసతి లేకపోవడం అందులోని విద్యార్థులకి సౌకర్యవంతమైన వసతులు సౌకర్యం కాలక్రమేనా మరుగున పడటం ఇలా ఏదో ఒక అంశంతో సంవత్సరంలో 12 నెలలు ఉంటే నెలకు రెండు సార్లు అయినా మీడియాలో బాసర ట్రిబుల్ ఐటీ గురించిన ఏదో ఒక అంశం కనిపించేది. అందుకే మొన్నీమధ్య స్వాతి ప్రియా ఆత్మహత్య అనంతరం జరిగిన ఘటన బాసర ట్రిబుల్ ఐటీ యాజమాన్యంతో పాటు అందరి హృదయాలను కలిచి వేసిందని చెప్పొచ్చు. అలాంటి గ్రామంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అందులోనూ నిర్మల్ జిల్లా అయ్యాక మొట్టమొదటి మహిళా పోలీస్ ఉన్నత అధికారిగా నిర్మల్ జిల్లా కి వచ్చిన డాక్టర్ జి జానకి షర్మిల తనదైన శైలిలో సామాన్య ప్రజలకు సైతం న్యాయం అందేలా చూసుకుంటూ పోలీస్ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అటు ప్రజలకు ఇది పోలీసులకు ఎవరికి ఇబ్బంది కలిగిన ఒక అమ్మ లాగా చలించిపోయి న్యాయం చేసే దిశగా అడుగులు వేశారు అనడంలో నిర్మల్ జిల్లా ప్రజలు ఒప్పుకొని తీరాల్సిందే అని సగటు మనిషి సైతం అనుకుంటున్నాడు.

### బాసర ఐఐఐటీ ని దత్తత...

ప్రస్తుత నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల జిల్లాలోని ఏ మూలన ఉన్న ప్రతి సమస్యను కొద్ది గంటల్లోనే పరిష్కరించే దిశగా పోలీసులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ తనదైన ముద్రను వేసుకొని ఇప్పుడు మరో బ్రహ్మాండమైన ఆలోచనతో నిర్మల్ జిల్లా ప్రజలతో పాటు ఐఐఐటీ విద్యార్థులే కాకుండా రాష్ట్ర స్థాయిలో పలువురి మన్ననలు పొందేలా బాసర ట్రిబుల్ ఐటీ ని నేడు తాను దత్తత తీసుకొని ఉన్నట్లు శుక్రవారం మీడియా ప్రతినిధులతో చెప్పుకొచ్చారు. చదువుల తల్లి కొలువై ఉన్న బాసర లో ఉన్న ట్రిబుల్ ఐటీ ని తాను దత్తత తీసుకుని అన్ని విషయాల్లో విద్యార్థులకి సహాయ సహకారాలతో పాటు ఎలాంటి అసౌకర్యం లేకుండా వారి చదువుని కొనసాగించి వారి బంగారు భవిష్యత్తుకి బాటలు వేసుకునేలా తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని ఎంతటి సమస్యనైనా అధిగమించి ట్రిబుల్ ఐటీ విద్యార్థులంతా తన పిల్లలుగా భావిస్తున్నట్లు ఎలాంటి సమస్య వచ్చినా తనకు స్వయంగా చెప్పాలని అందుకు తన వంతుగా



తప్పకుండా న్యాయం చేసే విధంగా ముందుండి అండగా ఉంటానని అన్నారు. ఇదే విషయమై "తెలంగాణ పత్రిక నిర్మల్ జిల్లా ప్రతినిధి" ఫోన్ లో నవంబర్-23 న జాతీయ దత్తత దినోత్సవాన్ని పురస్కరించుకొని బాసర ట్రిబుల్ ఐటీ ని దత్తత తీసుకున్న తర్వాత ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అనే నేపథ్యంలో వివరణ కోరగా "తెలంగాణ పత్రిక" తో ఫోన్లో ఇలా సమాచారం ఇచ్చారు. విద్యార్థులు ఈ విషయాన్ని గ్రహించి క్షణికావేశంలో ఎలాంటి తప్పుడు నిర్ణయాలను తీసుకోకుండా సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తప్పకుండా పరిష్కారం చూపేందుకు 100% పనిచేసి చూపిస్తామని అందుకు జిల్లా ప్రజలతో పాటు నాయకులు, విద్యార్థులు, అధికారులు, విద్యార్థి సంఘ నాయకులు సహకరించాలని కోరారు. కానీ ఒక ఎస్పీగా జిల్లా శాంతిభద్రతలను కాపాడుతూనే 33 జిల్లాలలో ఉన్న ఏకైక యూనివర్సిటీ ట్రిబుల్ ఐటీ ని దత్తత తీసుకోవడం ఒక ఛాలెంజింగ్ విషయం. అలాంటిది ఏ ఒక్క విద్యార్థికి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకునేందుకు తాను ఎప్పుడు సిద్ధమేనని ఎస్పీ జానకి షర్మిల తెలిపారు.

# అంబేద్కర్ యువజన సంఘం మరియు ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ కరపత్రం ఆవిష్కరణ...

మంగపేట నవంబర్ 22 (తెలంగాణ పత్రిక) 22/11/2024 రోజున మంగపేట మండల కేంద్రం చౌరస్తా లో 26/11/2024 నాడు జరగబోయి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాన్ని అంబేద్కర్ యువజన సంఘం మంగపేట మండల కమిటీ మరియు మంగపేట ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గొప్ప సమ్మా రావు మాట్లాడతూ డా. బి. ఆర్. అంబేద్కర్ రచించించిన రాజ్యాంగం ద్వారానే ఆదివాసీ లకు గాని, దళితులకు గాని సమస్త వర్గాలకు గాని, సబ్బండ వర్గాలకు గాని రిజర్వేషన్ లు, హక్కులు కల్పించ బడ్డా యని అంబేద్కర్ ని గౌరవించు కోవడం అందరి బాధ్యగా బావించి 26/11/2024 నాడు మంగపేట మండల కేంద్రం లో జరిగే డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని ఆది వాసి, దళిత సబ్బండ వర్గాల ప్రజలకు పిలునిచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ దాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడు తూ విగ్రహ ఆవిష్కరణ చేయాడానికి విచేస్తున్న తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మాత్యులు . ధనసరి అనసూయ సీతక్క గవస్తున్నారని దళిత, ఆదివాసీ, కుల, ప్రజా సంఘాలు,బడుగు, బలహీన వర్గాల ప్రజలు, సబ్బండ వర్గాలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ విగ్రహ కరపతత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, విగ్రహ ధాత చెట్టుపెల్లి వేంకటేశ్వర్లు,విగ్రహ కమిటీ చైర్మన్ యేంపెల్లి సమ్మయ్య, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి బాసారికాని హరికృష్ణ, మరియు ఆదివాసీ సంఘాల నాయకులు గొప్ప స మ్మా రావు సార్, మదెల అంజయ్య, కబ్బాక శ్రవణ్, పోలేబోయిన ఆదినారాయణ, తోలేం నర్సింహారావు, తాటి నాగరాజు, అయ్యోరి యానయ్య, పోడెం నర సింహారావు, కల్తీ రామారవు, చౌలం వెంకటేశ్వర్లు, మరియు మైలా జయరామ్ రెడ్డి, పూజారి సురేందేర్, మరియు పళ్ళికొండ యాదగిరి,ముత్యాలు, యేంపెల్లి వీరాస్వామి, రాజమల్ల సుకుమార్, కర్రి నాగేంద్రబాబు,ఎడ్ల



నరేష్,మురుకుట్ల నరేందర్,కప్పు ముకుందారావు, దొడ్డ బాస్కర్ మెడిద సతీష్, బూర్గుల సతీష్ మైప లాలయ్య, బోడ బొర్రయ్య, దాసరి ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-22-తెలంగాణ పత్రిక:- నిర్మల్ మండలం వెంగ్వా పేట్ గ్రామంలో పిఏసిఎస్ మంజులాపూర్ సొసైటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులను పలు సూచనలు చేశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతులకు కేంద్రాల్లో అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెనువెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట



ఆర్డీఓ రత్న కళ్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం గోపాల్, ఏడి మార్కెటింగ్ శ్రీనివాస్, గ్రామీణ తహసిల్దారు సంతోష్, తదితరులు ఉన్నారు.

# అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడా విద్యార్థులను సన్మానించిన ఎంఈఓ వెంకటాచారి

తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 22 మఠంపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మెదక్ జిల్లాలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలో పాల్గొన్న బాలికలను ఎంఈఓ వెంకటాచారి శాలువాతో సత్కరించారు. మఠంపల్లి మండలంలో జడ్.పి.హెచ్.ఎస్ వర్గాపుర%శీ% అండర్17 బాలికలు మల్లీశ్వరి అండర్14. ఎస్.హర్షిత మరియు జెడ్పిహెచ్ బిల్యానాయక్ నాయక్ తండ అండర్14 జయ మౌంట్ ఫోర్ట్ హై స్కూల్ అండర్14 బి. హర్షిత ఐ.హర్షిత బి. యశ్వంతి పాఠశాలల బాలికలకు చిరు సన్మానం చేయడం జరిగినది. ఇట్టి సమావేశంలో పిడి, పి ఈ టి లు ఎస్ వెంకటేశ్వరరావు, నరేష్, వీరస్వామి, సతీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# కృష్ణమ్మకు హారతినిచ్చిన ఆలయ అర్చకులు

తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 22 శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు శుక్రవారం కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు మరియు కృష్ణ హారతి నిచ్చారు ఇట్టి కార్యక్రమాన్ని దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, ఫణిభూషణమంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.



# వైభవంగా లక్ష తులసి పూజ



తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 22 హుజూర్ నగర్ లోని అతి పురాతనమైన కాకతీయుల కాలంనాటి స్థానిక రామాలయంలో కార్తీకమాసం సందర్భంగా లక్ష తులసి పూజ వైభవంగా జరిగింది. ప్రాతః కారార్చన జరిపి లక్ష తులసిని పట్టణ పురవీధుల గుండా మేళ తాళాలతో ఊరేగింపు చేశారు. శ్రీ వేణుగోపాలస్వామినీ, గోదాదేవి మూలమూర్తులకు పంచామృతాలతో, పంచసూక్తలతో అభిషేకం చేశారు. పట్టు వస్త్రాలతో, పూలు, తులసి మాలలతో అలంకరించి మండపంలో భద్ర పీఠంపై వేంచేసి అర్చక స్వాములు లక్ష తులసి అర్చన జరిపారు. పదిమంది రుత్వికులు విష్ణు సహస్రనామార్చన పారాయణం చేయగా, మరో 10 మంది అర్చక స్వాములు తులసిని



స్వామికి అలంకరించారు. ఇట్టి పూజ సందర్భంగా దేవాలయాన్ని పూలదండలతో అందంగా అలంకరింపజేశారు. ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం వార్షికంగా రైతు మహిళా భక్త బృందం జరిపించడం ఆనవాయితీగా వస్తుంది. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి, పశ్య పిచ్చమ్మ, కోట వెంకట రామమ్మ, కోట లక్ష్మీపార్వతి, కోట సూర్యప్రకాష్ రావు, పొనుగుబాటి అశోక్, కంచర్ల అరవింద్ రెడ్డి, అర్చకులు నరసింహాచార్యులు, మురళీ కృష్ణమా చార్యులు, భాస్కరా చార్యులు, దామోదరా చార్యులు, ఎం వి ఎన్ అచార్యులు,జగన్నాథ చార్యులు, మొదలవారు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో ఓ.పి బ్లాక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 22 హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఓ.పి.బ్లాక్ నిర్మాణానికి రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేయించారు.అంతే గాకుండా ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ షెడ్ తో పాటు,దోబీ ఘాట్ నిర్మాణం, అదనపు ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటుకు ఆయన నిధులు మంజూరు చేయించారు. మంత్రి ఉత్తమ్ ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల 60 లక్షల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



# ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలి



-విధ్యా బోధనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి
-విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి
-విద్యాలయాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 22రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ఆహార పదార్థాల నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించి , విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ప్రిన్సిపాల్ లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ళ లోని తెలంగాణ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయం ఆవరణలో పరిశుభ్రత పనులు పరిశీలించారు. అనంతరం కిచెన్ లోకి వెళ్లి,కూరగాయలు, పండ్లు ఇతర పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పలు కూరగాయలు, పండ్ల నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్ళారు. ఉపాధ్యాయురాలు పాఠాలు బోధిస్తుండగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వారి సందేహాలు నివృత్తి చేశారు. నర్సింహులపల్లి, తంగళ్లపల్లి లోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పై ఆరా తీశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ అంశాల్లో నిష్ణాతులను చేయాలని సూచించారు. స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ చెక్కుల పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..



మంగపేట,నవంబర్,22 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %c% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మంగపేట మండల కేంద్రం లో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం ఆర్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులు ఆక ఉషారాణి వైఫ్ ఆఫ్ రఘు 35,000/- వేల రూపాయలు పెద్దపల్లి రోజ సన్ ఆఫ్ ప్రవీణ్ కుమార్ , 25,000/- వేల రూపాయలు జక్కం విజయలక్ష్మి వైఫ్ ఆఫ్ బుచ్చయ్య గ్రామం బోర్ నర్సాపూర్ 20,000/- వేల రూపాయలు గంగెర్ల సమ్మయ్య సనోఫ్ మాణిక్యం 60,000/- వేల రూపాయలు . రామక్రిష్ణ సన్ ఆఫ్ వెంకట రామ్ నర్సయ్య కమలపురం 39,000/- వేల రూపాయలు మైప. ఉమారాణి వైఫ్ ఆఫ్ రవీందర్ తిమ్మంపేట తిమ్మంపేట 37,000/- వేల రూపాయలు %c%. రమసారయ్యగ్రామంకమలాపురం 49,500/- వేల రూపాయలు .రమ గ్రామంకమలాపురం 42,500/- వేల రూపాయలు వచ్చిన లబ్ధిదారులకు అందించారు ఈ కార్యక్రమం లో..మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎర్రం యణయ్య,జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులుచాదమల్లయ్య,మైనార్టీసెల్మండలఅధ్యక్షులుటీవీహైదయ్యుల్ల, గ్రామకమిటీఅధ్యక్షులుయ్యూసేన్,మండలసీనియర్నకులు..యూత్గ్రాంగ్రె స్ ఉపాధ్యక్షులు బడిశా ఆదినారాయణ, గంగినేని శేషగిరి, గంగెర్లనాగరాజు,మూర్తి,గాదె సమ్మయ్య,తదితరులు పాల్గొన్నరు....

# సిరిసిల్ల జిల్లాలో గల స్కానింగ్ సెంటర్లను తనిఖీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 22: రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వసంతరావు రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ. డాక్టర్ అంజలి పి ఓ ఎం హెచ్ ఎన్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో హాస్పిటల్ నిర్వాహకులకు పి సి పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారము స్కానింగ్ సెంటర్లు నిర్వహించాలని, రికార్డులను పరిశీలించి నిబంధనల అనుసరించి ఉండాలని, స్కానింగ్ సెంటర్ లో పి సి పి ఎన్ డి టి పోస్టర్లు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, పొల్యూషన్, శానిటేషన్ సర్టిఫికెట్లు, డాక్టర్లతో సహా పని చేసే సిబ్బంది వివరాలు , ధరల పట్టికలను గోడలపై ప్రదర్శింప చేయవలెనని నిర్వాహకులకు, హాస్పిటల్ డాక్టర్లకు ఈ సందర్భంగా సూచించినారు. స్కానింగ్ మిషన్లను సర్టిఫికెట్లో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని లేనియెడల స్కానింగ్ మెషిన్లను సీజ్ చేయబడటం జరుగుతుందని మరియు స్కానింగ్ మిషన్ నిర్వహించే డాక్టర్ల పేర్లు, రేడియాలజిస్ట్ పేర్లు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లో పొందుపరచాలని లేనియెడల ఆ స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఫార్మ్ ఆఫ్ ఆడిట్ రికార్డులను, రిపోర్ట్ ను పరిశీలించి నిబంధనలు అనుసరించి సక్రమంగానిర్వహించాలని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ తనిఖీ కార్యక్రమంలో హెచ్. ఈ. బాలయ్య, సి హెచ్ ఓ బాలచంద్రం పాల్గొన్నారు.

# టీడీపీకి పూర్వ వైభవం తీసుకోస్తాం



-అవునూరి దయాకర్ రావు తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల -నియోజకవర్గ ఇంచారిసిరిసిల్ల,

తెలంగాణ పత్రిక నవంబర్ 22:తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు %c% ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 2024-2026 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు సిరిసిల్ల నియోజకవర్గం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి అవునూరి దయాకర్ రావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు1982 లో అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల రాజకీయ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించారని ప్రజలకు ఎన్టీఆర్ ,చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో ఎన్నో పథకాలను అందించి అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు.అవునూరి దయాకర్ రావు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వరకు సిరిసిల్లనియోజకవర్గంలో, ఎల్లారెడ్డిపేట మండలంలో అత్యధిక సభ్యత్వాలను చేపించి పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల మాజీ అధ్యక్షుడు చేట్పూరి నారాయణ గౌడ్,సిరిసిల్ల నియోజకవర్గ అధికార కమిటీ సభ్యులు శీగల శేఖర్ గౌడ్,జిల్లా నాయకులు మాలోత్ సూర్యానాయక్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి లొంక భాస్కర్ శర్మ,మైనంపెల్లి రంగరావు,శనిగరం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కలెక్టర్ ను కలిసిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ములుగు జిల్లా నాయకులు.

ములుగు నవంబర్22 తెలంగాణ పత్రిక (ములుగు జిల్లా ప్రతినిధి )జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ కలిసి వినతి పత్రం అందించిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్అసోసియేషన్ నాయకులు ఈ సందర్భంగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోత్,వెంకన్న మాట్లాడుతూ, జిల్లా అక్రిడేషన్ కమిటీలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులకు అవకాశం కల్పించాలనిప్రభుత్వం డిసెంబర్ నెలలో గిరిజన జర్నలిస్టులకు నిర్వహించబోతున్న శిక్షణ తరగతులలో వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ అవకాశం కల్పించాలని కలెక్టర్ ను కోరిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు ఈ కార్యక్రమంలో , గౌరవ అధ్యక్షులు భూక్యా సునీల్, కార్యదర్శి ముకులోత్ శరత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నేనావత్ సుధాకర్, ఉపాధ్యక్షుడు పోరికసునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద పాలన వ్యతిరేకించాలి..

-వామపక్ష ప్రజాసంఘాల పిలుపు

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 22: బిజెపి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ మతోన్మాద పాలనను తీవ్రంగా వ్యతిరేకించాలని వామపక్ష ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈనెల 26న,ఢిల్లీ లో జరిగే రైతుల ధర్నాకు అదే రోజు సంఘీభావంగా మానుకోటలో నిర్వహిస్తున్న ర్యాలీ ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక విశ్రాంతిభవనంలోఇసంపెల్లి సైదులు అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేక వీరన్న మాట్లాడుతూ..బిజెపి మతకలహాలు రెచ్చగొడుతూ రోజు రోజుకు ప్రజలను ఆర్థిక సామాజికంగా నష్టి విరుస్తూ పాలిస్తోందని మండిపడ్డారు.రైతులు కార్మికులు కర్షకులు మేధావులధిక సంఖ్యలో మానుకోటకు తరలిరావాలన్నారు. ఆలకుంట్ల సాయిలు,పెరుమాండ్ల బాబుగౌడ్,నవీన్,చిర్ర సత్యనారాయణ,ఇరుగు అనిల్, బిక్షపతి పాల్గొన్నారు

# లగచర్ల పై మానుకోటలో ధర్నా-పెద్ద కుట్ర.



-కాంగ్రెస్-వెంకటేశ్వర్లు.

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 22: లగచర్ల సమస్యపై బి ఆర్ఎస్ మానుకోటలో ధర్నా నిర్వహించడం మరో పెద్ద కుట్ర కు తెర లేపడమేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు బి ఆర్ఎస్ తీరుపై రజమెత్తారు.తెలంగాణ రాష్ట్రాన్ని మరో బీహార్ తరహాలో శాంతి భద్రతల సమస్య సృష్టించడానికి బిఆర్ఎస్ ఎత్తుగడ అన్నారు.నెల్లికుదురు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక విశ్రాంతిభవనంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లగచర్ల ఘటనపై మానుకోటలో ధర్నా చేయడం గిరిజనులను దళితులను రెచ్చగొట్టడమేనన్నారు. ఫార్మా కోసం రైతుల తో మాట్లాడటానికి ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ కు చెందిన సురేష్ తో పాటు మరో కొంత మందిని పంపి కలెక్టర్ చంపాలని చూడడం హేయమన్నారు. మానుకోటలో ప్రభుత్వ కార్యాలయాలకు గిరిజనులవి దళితులవి భూములు కేసిఆర్ ప్రభుత్వం గుంజుకున్నప్పుడు బి ఆర్ఎస్ ఎందుకు ధర్నా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రత్నపురపు యాకయ్య,వెన్నం మోహన్ రెడ్డి,పయ్యావుల బిక్షంయాదవ్,ఆకుల నాగన్న ఆకుల కొమురయ్యనరసయ్య,మంచాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# డి.డబ్ల్యూ.ఎస్.ఎం లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి:జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



-డి.డబ్ల్యూ.ఎస్.ఎం సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్
-వరల్డ్ టాయిలెట్ డే పోస్టర్ ఆవిష్కరణ.

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, నవంబర్ -22:డి.డబ్ల్యూ.ఎస్.ఎం లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో డి.డబ్ల్యూ.ఎస్.ఎం (జిల్లా వాటర్ సానిటేషన్ మిషన్) నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా విభాగాలను పర్యవేక్షించేందుకు డి.డబ్ల్యూ.ఎస్.ఎం (జిల్లా వాటర్ సానిటేషన్ మిషన్) ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, జల్ జీవన్ మిషన్ కార్యక్రమాలను డి. డబ్ల్యూ. ఎస్. ఎం పర్యవేక్షిస్తుందని అన్నారు.మన జిల్లాను ఓడిఎఫ్ ం గా ప్రకటించామని, దీనిని నిలబెట్టే విధంగా చర్యలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా జరిగే నూతన ఇండ్ల నిర్మాణాలకు టాయిలెట్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. మన గ్రామాలను ఓడిఎఫ్ం గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా జరగాలని, ప్రతి గ్రామంలో నిర్మించిన కాంపోస్ట్ షెడ్, సామాహిక ఇంకుడు గుంతల పూర్తి స్థాయిలో వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య నిర్వహణ లో భాగంగా నిర్మించిన వసతుల వినియోగం పర్యవేక్షించాలని అన్నారు.ప్రతి మండల స్థాయిలో పారిశుధ్య పై సమావేశం నిర్వహించాలని, బాగా పని చేసేవారిని సన్మానించాలని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా కోసం నరేగా, డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ మొదలగు నిధులు వినియోగించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వరల్డ్ టాయిలెట్ డే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి,సి.ఈ.ఓ. జెడ్పీ వినోద్, డి. ఏ. ఓ.అఫ్జల్ బేగం, డి.పి.ఆర్.ఓ. వి.శ్రీధర్, ఈ.ఈ. ఇరిగేషన్ అమరేందర్ రెడ్డి ఈ.ఈ.మిషన్ భగీరథ జానకి, డి.తో.డబ్ల్యూ. ఓ. జనార్దన్, మేనేజర్, ఎస్.బి.ఎ. సురేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

-రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల జిల్లాప్రతినిధి,తెలంగాణ పత్రిక నవంబర్ 22:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది .రవి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గురుకులాలను నరక కూపంగా మార్చారని.ప్రభుత్వ పాఠశాలల్లో లేక ప్రాణాలు తీసే విషవలయాలా అని, గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యం పాలై ఓ విద్యార్థిని 20 రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్ పై కొట్టుమిట్టాడుతున్నది. అలాగే కొన్ని హాస్టల్ లో పాముకాటుకు గురైన విద్యార్థులుఆసుపత్రిలోచేరుతున్నారు,అలాగే నారాయణ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో 50 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు అని రాష్ట్రంలోని గురుకులాలో ప్రభుత్వ పాఠశాలలో అసలు ఏం జరుగుతున్నది. ప్రభుత్వానికి ప్రశ్నించారు విద్యార్థులు పాఠాలు నేర్చుకోవడం కాదు ప్రాణాలతో బయటపడితే చాలు అనే పరిస్థితిని తీసుకొచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే విద్యాశాఖ గురుకుల శాఖ అంటిపెట్టుకొని ఉన్న విద్యార్థులు వారి సమస్యలు కనిపించడం లేదా అని 11 నెలల కాలంలో 36 మంది విద్యార్థులు చనిపోతే 600కు పైగా ఫుడ్ పాయిజన్ జరిగితే ఇప్పటివరకు ప్రక్షాళన చేసింది లేదు అని ఆయన మండి పడ్డారు. అయ్య రేవంత్ రెడ్డి ఇందుకేనా మీరు విజయోత్సవాలు జరుపుతున్నది.?మీ నిర్లక్ష్య పూరిత వైఖరికి ఇంకెంతమంది విద్యార్థులు బలి కావాలి? ఇప్పటికైనా అధికారులతో రివ్యూ జరిపించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వెంటనే ఆస్పత్రి పాలైన నారాయణపేట విద్యార్థులను హైదరాబాదుకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని బిఆర్ఎస్వీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ నాయకులు కొడం వెంకటేష్,ఒగ్గు అరవింద్ .అనిల్ గౌడ్. మూడ సాయి. కోడి రోహిత్ .శ్యామల శ్రీకాంత్. వెకమల శ్రీనివాస్ .కొండి నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి పనులు పరిశీలించిన నాబార్డ్ మేనేజర్.



కోరుట్ల ,తెలంగాణ పత్రిక నవంబర్ 22.కోరుట్ల కస్బూరిభాగాంధీ ఉన్నత పాఠశాల కల్లూరు లో మన ఊరు మన బడి పనులను శుక్రవారం నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ మేనేజర్ దిలీప్ చంద్ర, జిల్లా సెక్టోరల్ అధికారి సత్యనారాయణలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని డిజిటల్ తరగతి గదులు, త్రాగు నీరు వసతి, మొదలగు వాటిని పరిశీలించారు.5 డిజిటల్ తరగతి గదులలో ఏర్పాటుచేసిన ఇంటరాక్టు ఫ్లాట్ పానెల్ బోర్డులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దృశ్య, శ్రవణ బోధన ద్వారా విద్యార్థులు పాఠాలను సులభంగా అవగాహన చేసుకోగలుగుతారని అన్నారు. పాఠశాలలో మెరుగుపరచాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ కె. సుమలత, సి ఆర్ పి పి. గంగాధర్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీ



-వైద్యాధికారులతో, సూపర్వైజర్లతో, ఆశలతో, ఏఎన్ఎంలతో సమీక్ష సమావేశం

ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 22:రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వసంతరావు రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ. డాక్టర్ అంజలి పి ఓ ఎం హెచ్ ఎన్ రాజన్న సిరిసిల్ల కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలో జరగాలని ఆకస్మికంగా ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శించి మండల వైద్యాధికారులతో, సూపర్వైజర్లతో, ఆశలతో, ఏఎన్ఎంలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ఆరోగ్య ఉప కేంద్రంలోని పనిచేయుచున్న వైద్య సిబ్బందిని కేంద్ర ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆశాలు ,ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే నిర్వహించి గర్భిణీ స్త్రీలను నమోదు చేసుకుని, కాన్పుకు దగ్గర ఉండే గర్భిణీ స్త్రీలను రోజువారీగా సర్వే నిర్వహిస్తూ వారిని ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు అయ్యేటట్లు ప్రోత్సహించాలని సూచించినారు. రక్తపోటు మధుమేహం లతో బాధపడే దీర్ఘకాల వ్యాధిగ్రస్తులను గుర్తించి నమోదు చేసి, ఆరోగ్య సేవలు అందించాలని సూచించినారు. కేంద్ర ఆరోగ్య కార్యక్రమాలను లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ స్రవంతి, సూపర్వైజర్లు, హెచ్. ఈ. బాలయ్య, సి హెచ్ ఓ బాలచంద్రం ,సత్యనారాయణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కలెక్టర్ ను కలిసిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ములుగు జిల్లా నాయకులు.

ఏటూరునాగారం నవంబర్22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ కలిసి వినతి పత్రం అందించిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు ఈ సందర్భంగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోత్,వెంకన్న మాట్లాడుతూ, జిల్లా అక్రిడేషన్ కమిటీలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులకు అవకాశం కల్పించాలనిప్రభుత్వం డిసెంబర్ నెలలో గిరిజన జర్నలిస్టులకు నిర్వహించబోతున్న శిక్షణ తరగతులలో వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ అవకాశం కల్పించాలని కలెక్టర్ ను కోరిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు ఈ కార్యక్రమంలో , గౌరవ అధ్యక్షులు భూక్యా సునీల్, కార్యదర్శి ముకులోత్ శరత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నేనావత్ సుధాకర్, ఉపాధ్యక్షుడు పోరికసునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల మరణించిన బాధితుడి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించిములుగు జిల్లా బి అర్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు,



తెలంగాణ పత్రిక నవంబర్ 22,(ములుగు జిల్లా ప్రతినిధి ) ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ %డ% ములుగు నియోజకవర్గం బి అర్ యస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతక్క,తేది :22.11.2024 రోజున ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఎమ్మార్పియస్ జిల్లా అధికారిపాతినిధి గజ్జల ప్రసాద్ గారి తండ్రి ఐనా గజ్జల దుర్గయ్య, ఇటీవల మరణించగా ఈ రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించినములుగు జిల్లా బి అర్ యస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబుములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ %డ% ములుగు నియోజకవర్గం బి అర్ యస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతక్క,ఈ కార్యక్రమంలో ములుగు %దీ=ా% పార్టీ జిల్లా నాయకులు ప్రదీప్ బాబు బుక్క జంపయ్య గంధాలయ మాజీ చైర్మన్ గోవింద్ నాయక్ శ్రీనివాస్ రెడ్డి జగదీష్ మండలం అధ్యక్షులు దాదుగుల మల్లయ్య ఏటూరునాగారం మాజీ సర్పంచ్ ఈసం రాంమూర్తి మహిళా జిల్లా నాయకులు పూర్రి స్వరూప మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయమునకు రాజపోషకులుగా విరాళం అందించిన దాతలు





కొడిమ్యాల నవంబర్ 22.(తెలంగాణ పత్రిక ) కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ప్రముఖ దేవాలయమునకు భక్తిశ్రద్ధలతో కొడిమ్యల వాస్తవ్యులు గుండేటి రమేష్ -సరస్వతి పెద్దకుమారుడు కోడలు సంతోష్ - హారిక మనుమడు హర్షిత్ సాయి చిన్నకుమారుడు కోడలు విజయ్ తేజస్వి,కూతురు అల్లుడు శ్రవంతి -ప్రవీణ్.మనుమడు హిమాన్ష్ సాయిల కుటుంబం రాజ పోషకులు గా 51,116=00/-(యాభై ఒక్క వేయి నూట పదహారు) ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ, భక్తులు, గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఆలయం నిర్మాణం జరుగుతున్నందున భక్తులు ధన రూపేనా వస్తురూపమైన సహకరించాలని కోరారు.స్వామివారి అనేక అనేక మంగళ శాసనములు.

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం...



అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి. బీజేపీరాష్ట్రకార్యవర్గసభ్యులు,శేరిలింగంపల్లిఅసెంబ్లీఇంఛార్జిరవికుమార్యాదవ్రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,నవంబర్ 22, (తెలంగాణ పత్రిక)లింగంపల్లి డివిజన్,తార నగర్ తుల్జాభవాని ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం లో నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్షతో కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు చేకూరుతాయన్నారు, శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. 41 రోజులు మండలం పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో,ఎన్నో నియమాలతో నిర్వర్తించే ఈ అయ్యప్ప దీక్షను చెప్పిల్లి నిత్య పూజలు, ధ్యానాలతో ఆ స్వామి వారి కృప కటాక్షాలు ఉంటాయన్నారు, ఈ కార్యక్రమంలో అంజనేయులు, విజయ్, శ్రీను, అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జేడీపి అనురాధ

# వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జేడీపి అనురాధ



నర్సంపేట నవంబర్ 22(తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలోని వడ్లు కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాలనుసారం విగ్నేశ్వర "ఎఫ్ పిఓ" నర్సంపేట నందు కొనుగోలు కేంద్రాన్ని జేడీపి అనురాధ చేతుల మీదుగా వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రం లో ఎలాంటి అవకతవకలు జరగకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరైన కాంట పద్దతిలో కొనుగోలు జరిపించాలని సూచించారు. కొనుగోడు కేంద్రాల వద్ద రైతులకు మంచినీటి సదుపాయం కల్పించాలని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు గంధం నరేందర్, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ కార్యదర్శి బండారి దామోదర్, నర్సంపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ బత్తిని రాజేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల సాంబారెడ్డి"ఎఫ్ పి ఓ" అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి,కార్యదర్శి రెమిడీ శ్రీనివాస్,చిలువేరు వెంకటేశ్వర్లు,గంగడి రాజమల్ల రెడ్డి,చిలువేరు కొమ్ములు, కొమురయ్య, సూరయ్య, తౌటి వెంకటనారాయణ,శివకుమార్, రాజేందర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లను పట్టుకున్న ఎస్సై పవన్ కుమార్

పాలకుర్తి,నవంబర్ 22(తెలంగాణ పత్రిక ): పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలోని జోగు అబ్బయ్య ఇంటి పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో పేకాట ఆడుతు న్నారని నమ్మదగిన సమాచారం రాగా పాలకుర్తి ఎస్సైపవన్ కుమార్ వారి సిబ్బంది వెళ్లి మూడు ముక్కల పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. పోలీసు వారిని చూసి ఇద్దరు వ్యక్తులుపారిపోవడం జరిగింది. 2270 రూపాయలను మరియు ఐదు ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది . ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది సంపత్ ,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఆర్మూర్ నారాయణ హైస్కూల్ విద్యార్థి రిషీ ఆత్రేయ ఎంపిక



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 22మెదక్ జిల్లాలోని మాసాయిపేట్ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల లో ఈ నెల 23 నుండి 25 వరకు జరుగుతున్న 9వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ బాయిర ఛాంపియన్ షిప్ కు ఆర్మూర్ నారాయణ హై స్కూల్ విద్యార్థి రిషీ ఆత్రేయ జిల్లా ఎంపికైనట్లు పాఠశాల పిఈటి లు మోహన్,మీనా తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని తెలంగాణ నారాయణ పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి,నిజామాబాద్ జోన్ ఏజిఎం శివాజీ పాటిల్, ప్రిన్సిపల్ రజనీ కుమారి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# చేపల వేటకు వెళ్లి ఒకరు మృతి...



వాజేడు తెలంగాణ పత్రిక నవంబరు 21. వాజేడు మండల కేంద్రంలో లక్ష్మీపురం గ్రామానికి చెందిన లోడిగే రామ్మూర్తి 56 సంవత్సరాలు. సమీపంలో ఉన్న చెరువుకు సహ చారులతో చేపల వేటకు వెళ్లి నీటిలో దిగి ప్రమాదవశాత్తు మునిగిపోయి మృతి చెందారు. చెరువులో గాలించి మృతదేహాన్ని వెతికి తీశారుమృతుడు రామ్మూర్తి కుమారుడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్ చేసినట్లు వాజేడు పోలీసు ఇన్స్పెక్టర్ రుద్ర హరీష్ గురువారం రాత్రి మీడియాకు తెలిపారు

# వనపర్తి లోఎడ్యుకేషనల్ హబ్...

**- వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.విద్యాపరిగా పేరుగాంచిన వనపర్తి కీర్తి కిరీటల్లో మరో అద్భుతం ఆవిష్కృతమైంది.నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు ఆలోచిస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి కృషికి ఫలితం దక్కింది.కాంగ్రెస్ హయాంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ రెసిడెన్షియల్ హబ్ కు వనపర్తి నిలయంగా మారనుంది.వనపర్తి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదముద్ర వేస్తూ శుక్రవారం జీవో జారీ చేసింది. ఈ హబ్ నిర్మాణంతో వనపర్తి నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ స్థాయి ఎడ్యుకేషన్ అందించ వచ్చునని అద్భుతమైన అవకాశాలు ఉండి ఉన్నత విద్యను అభ్యసించలేని విద్యార్థులందరికీ ఈ ఎడ్యుకేషనల్ హబ్ ద్వారా బంగారు భవిష్యత్తును ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి



ప్రదాత ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో వనపర్తిలో ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థులకు భోజనం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ శుక్రవారం సాయంత్రం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో సంక్షేమ శాఖల అధికారులు, విద్యా శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు.ఆశ్రమ పాఠశాలలు, కే.జి.బి.వి లు, వసతి గృహాల్లో మధ్యాహ్న భోజనంలో కలుషిత ఆహారం తిని పిల్లలు అస్వస్థతకు గురయ్యారు అనే వార్తలు వస్తున్నాయని, వనపర్తి జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.దీనిని నివారించేందుకు కొన్ని నిర్దిష్ట ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి వసతి గృహంలో,విద్యాలయాల్లో స్టాక్ రిసిప్ట్ రిజిష్టరు,రోజు వారీగా స్టాక్ ఇష్యూ రిజిస్టర్లు ఖచ్చితంగా పెట్టాలని ఆదేశించారు.అన్నివేళ్లలా ఒక ఫుడ్ సూపర్వైజర్ ను, విద్యార్థులతో మెస్ కమిటీని ఏర్పాటు చేసి ఆహార పదార్థాల బాధ్యతలు అప్పగించాలని సూచించారు. స్టాక్ వచ్చినప్పుడు ఫుడ్ సూపర్వైజర్ తో పాటు మెస్ కమిటీ సంతకాలు చేయాలని సూచించారు. ఆహార పదార్థాల నాణ్యత వినియోగం గడువు ఉందా లేదా చూసుకోవాలని సూచించారు.నీటి కలుషితం కాకుండా చూసుకోవాలని, వండే తప్పుడు ఆహార పదార్థాలను తాగు నీటితో కడిగి తాగు నీటితోనే వంట చేయాలని సూచించారు.వంట గది, ఆహార పదార్థాల స్టోర్ రూమ్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సూచించారు. వంట అయిన తర్వాత ముందుగా ఫుడ్ సూపర్వైజర్ తిని బాగుంటే నే పిల్లలకు పెట్టాలని ఏమైనా తేడాలు ఉంటే తిరిగి వంట చేయించాలని ఆదేశించారు. వంట చేసే వారు శుభ్రంగా సబ్బుతో చేతులు కడుక్కొని వంట ప్రారంభించాలని అదేవిధంగా



పిల్లలు తినే ముందు వారి చేతులు, ప్లేటు శుభ్రంగా కడుక్కునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. చేతులు, ప్లేట్ కడుక్కునే చోట సరిపడ సబ్బులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎక్కడైనా కలుషిత ఆహారం లేదా శుభ్రత లేదు అని తెలిస్తే సంబంధిత ఫుడ్ సూపర్వైజర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు.మధ్యాహ్న భోజనం వంట చేసే పని మనుషులకు వైద్యల్ రక్త పరీక్షలు చేయించాలని ఆదేశించారు. సంక్షేమ శాఖల అధికారులు , ప్రత్యేక అధికారులు తమ తమ పరిధిలోని కే.జి.బి.వి లు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, మోడల్ స్కూల్ సందర్శించి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారులు, మండల విద్యా అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు, ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమిషనర్ వినతి పత్రం...

**- గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో రాష్ట్రంలో, వెనుకబడిన కులాలు సామాజికంగా విద్యాపరంగా స్థితిగతులను సమస్యను పరిష్కరించ నిర్వహించిన సమావేశంలో బీసీ కమిషనర్ కి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గద్వాల నియోజకవర్గం వివిధ కులాలు బోయ వాల్మీకి ,తెలుగు ముదిరాజ్, వడ్డెర, రజక, కుమ్మరి, ఉప్పరి కుల సంఘం నాయకులు లతో కలిసి బీసీ కమిషనర్ కు వినతి పత్రం ను అందజేయడం జరిగినది.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో గద్వాల ప్రాంతంలో బీసీలు వెనుకబడిన కులాలను ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలని కోరారు.గద్వాల ప్రాంతంలో బోయ వాల్మీకి సామాజిక వర్గం కర్ణాటక రాష్ట్రంలో ఎస్టీలుగా గుర్తిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా వాల్మీకు లను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. గతంలో అసెంబ్లీ సమావేశంలో కూడా వాల్మీకి జాబితాలను ఎస్టీ జాబితా చేరాలని అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని కోరారు. బీసీ కమిషనర్ గారు వాల్మీకి ఎస్టీ జాబితాలో చేర్చే



విధమైన సమస్యను ప్రభుత్వం దృష్టికి త్వరగానే తీసుకువెళ్లి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని కమిషనర్ కు కోరారు. అదేవిధంగా మా ప్రాంతంలో ముదిరాజ్ కులస్తులు కూడా చాలా వెనుకబడి వారికి సరైన వసతికి లేక కులవృత్తి పైన ఆధారపడి ఉన్న వారికి ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది.

## సర్వే వివరాలు పొరపాట్లు లేకుండా
# స్పష్టంగా నమోదు చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 22 తెలంగాణ పత్రిక): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, ముఖ్య ప్రణాళిక అధికారి మహ్మద్ ఖాసీం, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు లతో కలిసి ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో ఎన్యుమరేషన్ బ్లాక్‌లను కేటాయించి ఎన్యుమరేటర్ల ద్వారా ఆయా బ్లాక్‌లలోని కుటుంబ సభ్యుల వివరాలు సేకరించడం జరిగిందని, ఇట్టి సమాచారాన్ని ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో పూర్తి స్థాయిలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్యుమరేటర్లు అందించిన పూర్తి సమాచారాన్ని డాటా ఎంట్రీ ఆపరేటర్ల తమకు కేటాయించిన మేరకు ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రభుత్వ పోర్టల్‌లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా నమోదు ప్రక్రియ పూర్తి చేసే విధంగా వేగవంతం చేయాలని, జిల్లాలో 562 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందని, ఒక్కొక్కరికి 300 కుటుంబాల సమాచారం అందించడం జరుగుతుందని, ఒక రోజులో కనీసం 30 కుటుంబాలకు తగ్గకుండా సమాచారం పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ లోగా వివరాలు నమోదు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, వీలైతే బదిలీల పద్ధతిలో ప్రక్రియ కొనసాగించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని తెలిపారు. ఆపరేటర్లు డాటా ఎంట్రీలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే 'పైఅధికారులను సంప్రదించి వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచాలని, నిర్లక్ష్యం, అలసత్వం వహించినా, నిబంధనలు ఉల్లంఘించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరాలు నమోదు తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన రవీందర్ యాదవ్

### రవీందర్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్సీ కవిత.
### పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని కితాబు.
### ప్రజా సమస్యలపై పోరాడాలని రవీందర్ యాదవ్ కు సూచన.



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 22,(తెలంగాణ పత్రిక) భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. శుక్రవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కొద్ది సేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను ఎమ్మెల్సీ కవిత అభినందించారు. కేంద్రంపై పోరాడిన సమయంలోను, అరెస్ట్, రిలీజ్ అయిన ఘటనల్లోనూ ముందుండి పార్టీ కోసం పని చేసినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్సీ కవితను కేంద్రం కుట్ర పూరితంగా ఇబ్బందులకు గురి చేసిందని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ అన్నారు. చివరికి న్యాయం గెలిచిందని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత ధైర్య శాలి అని, కేంద్రం ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కి తగ్గకుండా తెలంగాణ పౌరుషాన్ని చూపించిందని కొనియాడారు. త్వరలోనే భారాస మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో గులాబీ పోరాటాలు ఉధృతంగా సాగనున్నట్లుగా వెల్లడించారు. ప్రజలు కేసీఆర్ పాలనకు, సీఎం రేవంత్ విధానాన్ని పోల్చి చూసుకుంటున్నారని, తిరుగుబాటు మొదలైందని చెప్పారు. హామీలు ఎగ్గొట్టిన రేవంత్ ను ప్రజలే గద్దె దించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల పక్షాన భారాస నిత్యం పోరాటం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు అండగా నిలబడుతామని రవీందర్ యాదవ్ అన్నారు..

# మేడిపల్లి మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక



మేడిపల్లి, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక) మేడిపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఇంచార్జి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో మహిళా సంఘ భవనంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ మాన్యశ్రీ మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి ఉమ్మడిగా జిల్లా సమీక్ష సమావేశంలో తీసుకున్నటువంటి నిర్ణయంలో భాగంగా నూతన మండల కమిటీ ఏర్పాటు చేసి, రానున్న రోజుల్లో ఎమ్మార్పీఎస్ ని బలోపేతం చేసి మరో ఉద్యమానికి శ్రీకా రం చుట్టడానికి మేడిపల్లి మండల పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల అధ్యక్షునిగా చెప్యాల రాజేష్, గౌరవాధ్యక్షులుగా ధోనిపాల శంకర్, అధికార ప్రతినిధిగా చిట్యాల రాజేందర్, ఉపాధ్యక్షులుగా పోడేటి సామ్యూల్, ప్రధాన కార్యదర్శిగా మకిలి సురేష్, సంయుక్త కార్యదర్శిగా దుమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జిగా అంతడుపుల విజయ్ కుమార్ తో 10మంది సభ్యులతో కమిటీని ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బంగారు దీపక్ పాల్గొన్నారు. వీరితోపాటు పాలెపు రమేష్, మాకిలి ఆనంద్, ధోని పాల రాకేష్, ఈదుల ప్రణయ్, పాలెపు మహేష్, పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల

### అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గడ్డ మీది రేఖ స్వామి
### .విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చదవాలి



దుబ్బాక ప్రతినిధి,నవంబర్22(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ లాబరేటరీ,కంప్యూటర్ ల్యాబ్ ను అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గడ్డమీది రేఖ స్వామి, ప్రధానోపాధ్యాయులు ఎండి అఫ్జల్ కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు, స్కూల్ చైర్మన్ రేఖ స్వామి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు కంప్యూ టర్, లాబరేటరీలతో ఎంతో నైపుణ్యం చేకూరుతుంది తీరితోపాటు ప్రాక్టికల్స్ చేయడం ద్వారా విద్యార్థుల మేధస్సు పెరుగుతుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలతో మంచి ఫ్యాకల్టీతో ఇంగ్లీష్ మాధ్యంలో బోధన జరుగుతుంది.ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## సౌకర్యాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా
### - పీజీ కాలేజీకి సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట పట్టణంలోని ఉస్మానియా యూనివర్సిటీ పీజీ కాలేజీలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అనుకొని ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ పిజి కాలేజిని సందర్శించారు. ఈ సందర్భంగా కాలేజీలోని ఎంసీఏ, ఎంసీజే గ్రూపుల కంప్యూటర్ ల్యాబ్ లను పరిశీలించారు. లేడీస్ హాస్టల్ మరియు మెన్స్ హాస్టలను పరిశీలించారు. ఎంసీఏ మరియు ఎంసిజే తరగతులకు అవసరమైన కంప్యూటర్లను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. హాస్టల్లో మెస్ రన్ చేయడానికి అవసరమైన వంట పాత్రలు ప్లేట్లు గ్లాసులు సమకూరుస్తానని.. స్టూడెంట్స్ మేనేజ్మెంట్ తో మెస్ లో భోజన సౌకర్యం కోసం ఏర్పాటు కోసం పరిశీలించి చర్యలు చేపట్టాలని కళాశాల ప్రిన్సిపల్ రవినాథ్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా ఉన్నారు.

## కార్మిక పక్షపాతి సిపిఎం పార్టీ జిల్లా
# మూడవ మహాసభలను జయప్రదం చేయండి

### - సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండ్ల స్వామి పిలుపు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 22, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలో 2024 డిసెంబర్ 1- 2 తేదీలలో జరుగు సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండ్ల స్వామి పిలుపునిచ్చారు. గజ్వేల్ లోని ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ హమాలి కార్మికుల సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ కార్మికుల, కర్షకుల, పేద ప్రజల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు. ప్రస్తుతం భారతదేశంలో కార్మిక వర్గాల సంక్షేమం కోసం పోరాడుతూ అండగా ఉంటున్న సిపిఎం పార్టీని ఆదరించాలని అన్నారు. ఈ మహాసభలలో జిల్లాలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తామని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించే విధంగా, మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించి, భవిష్యత్ పోరాటాలకు నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. మహాసభలలో కార్మికులు, ప్రజలు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వెంకటాచారి, హమాలి సంఘం నాయకులు తలారి చంద్రం, బింగి లక్ష్మణ్, సందనమేని మహేష్, సందనమేని కరుణాకర్, ఆవుల కనకయ్య, తలారి క్రిష్ణస్వామి, నాయిని యాదగిరి, సందనమేని బిక్షపతి, ఒగ్గు చంద్రం, గుమ్మల స్వామి, నాయిని శ్రీను, నాయని భాస్కర్, తలారి అంజయ్య, సందనమేని అనిల్, నాగులపల్లి నారాయణ, గుండల భూమయ్య కార్మికులు పాల్గొన్నారు.

## గర్భస్థ మహిళల మరణాలను నిర్మూలించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి-కలెక్టర్ అభిలాష అభినవ్

### ఏఎన్ఎం, ఆశ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు హైరిస్కు గర్భిణుల గుర్తింపుపై-శిక్షణ







నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-22-తెలంగాణ ప్రతినిధి:- శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో గర్భస్థ మరణాలపై వైద్యశాఖ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గర్భస్థ మహిళల మరణాలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే గర్భస్థ మహిళల మరణాలను నియంత్రించేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో హై పవర్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

జిల్లా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఏఎన్ఎం, ఆశ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు హైరిస్కు గర్భిణుల గుర్తింపు, గర్భస్థ మరణాల నియంత్రణకు చేపట్టవలసిన చర్యలపై వారానికి కొందరు వైద్యులు, సిబ్బంది చొప్పున విస్తృత శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. హై రిస్క్ గర్భస్థ మహిళలకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ హెల్ప్ లైన్ కేంద్రాల ద్వారా నలుగురు ఏఎన్ఎం, సిబ్బంది గుర్తించిన హై రిస్క్ గర్భిణీ మహిళాలకు ఒక్కొక్కరిగా ఫోన్లు చేసి, వారి ఆరోగ్య స్థితి గతుల వివరాలను తెలుసుకొని, వారికి అవసరమగు వైద్య సేవల వివరాలను తెలియజేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే హైరిస్క్ గర్భిణులకు సంబంధించిన వివరాలు, వారి స్థితిగతులకు సంబంధించి సమాచారాన్ని తెలుసుకోవడానికి నెలవారీగా సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు హైరిస్కు గర్భిణుల ఆరోగ్య వివరాలను తెలుసుకుంటూ, మెరుగైన వైద్య సేవలను సూచిస్తూ గర్భస్థ మరణాలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గర్భిణులలో హృదయ సంబంధ సమస్యలు గుర్తించినట్లయితే ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో టూడీ ఎకో వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి సంబంధిత వైద్యాన్ని అందించనున్నట్లు తెలిపారు. గర్భం దాల్చిన వెంటనే మహిళలందరూ అవసరమైన మేరకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. వైద్యుల సూచనల మేరకు వివిధ రక్త పరీక్షలను చేసుకొని మందులను వాడాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.రాజేందర్, వైద్యులు సురేష్, శ్రీనివాస్, సౌమ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల కబ్జాలపై
# చోద్యం చూస్తున్న అధికారులు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):- బెల్లంపల్లిలో యథేచ్ఛగా ప్రభుత్వ భూముల కబ్జాల విషయమై కోర్టుల నుండి అధికారులకు నోటీసులు అందినా కౌంటర్ దాఖలు చేయకుండా ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు ఆరోపించారు. శుక్రవారం కబ్జాదారుల కబంధ హస్తాల నుండి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ ఎంసిపిఐయు ఆధ్వర్యంలో బెల్లంపల్లి మండల తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని,పాలిటెక్నిక్ కళాశాల ముందు గల దాదాపు 20 లక్షల రూపాయలు విలువ చేసే భూమి, అలాగే 2వ వార్డు ఇందిరమ్మ కాలనిలోని అంగన్వాడీ సెంటర్ కు సంబందించిన భూమిని కొంతమంది అధికారుల, ప్రజాప్రతినిధుల అండదండలతో అడ్డు, అదుపు లేకుండా కబ్జా చేస్తున్నారని, నకిలీ పేపర్లు సృష్టించి, కోర్టులను సైతం బురిడీ కొట్టిస్తూ, స్టే ఆర్డర్ తీసుకువస్తున్నారన్నారు. అధికారులకు పలుసార్లు విన్నవించిన కేవలం వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప ఫలితం లేకుండా పోతుందని, అధికారులను ప్రశ్నిస్తే అవి కోర్టులో ఉన్నాయని ఏమి చేయలేమని చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమి అని తెలిసిన ఏమి చేయలేక పోవడమే కాక కబ్జా దారులు అధికారులకు పంపిన కోర్టు ఆర్డర్ లకు బదులు వీరు తిరిగి కౌంటర్ దాఖలు చేయకుండా, చోద్యం చూస్తూ ఉండటం వల్ల కబ్జాదారులు ఇదే అదునుగా భావించి, నిర్మాణాలు చేపడుతున్న అధికారులు అడ్డుకోవడంలో విఫలమయ్యారన్నారు. బెల్లంపల్లిలో ప్రభుత్వ భూముల కబ్జాలపై అధికారులు శ్వేత పత్రం విడుదల చేసి, ప్రభుత్వ భూములను కాపాడి, నిజమైన నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు మండల, పట్టణ కార్యదర్శులు ఆరెపల్లి రమేష్, సతీష్ లు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు
## అందజేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

చిన్న శంకరంపేట నవంబర్ 23 తెలంగాణ పత్రిక: మండల కేంద్రమైన చిన్న శంకరంపేట ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో శుక్రవారం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 18 మందికి చెక్కులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే ఆరుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ.నేటి వరకు ఒక కోటి 68లక్షల రూపాయలను కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశామని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. సన్న రకం వరి ధాన్యానికి రైతులకు రూ. 500 బోనస్ ప్రభుత్వం ప్రకటిం చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కాకపో యినా ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని అన్నారు గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దోచుకున్న సొమ్మును త్వరలో రికవరీ చేసి పేద ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో అందజేస్తామన్నారు. అసలైన సినిమా ఇప్పుడే మొదలైందని ముందున్నది ముసళ్ళ పండుగని బిఆర్ఎస్ నాయకులకు హెచ్చరించారు. చిన్న శంకరం పేట మండలం శాలిపేట గ్రామానికి చెందిన దాసారం నవీన్ వంశీ ఇరువురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వంతరపున ఆదుకుంటానని ఎమ్మెల్యే రోహిత్ తెలిపారు.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌రాజిరెడ్డి, మాజీ రామయంపేట మార్కెటింగ్ చైర్మన్ గంగా నరేందర్ మేడి గణేష్ గుడ్డు బిక్షపతి రమేష్ గౌడ్ జంగా రాయి శ్రీని వాస్ రాజశేఖర్ రెడ్డి ఎంపీడీవో దామోదర్ తహసీల్దార్ అబ్దుల్ మన్నన్, ఆర్ఐ రాజు , ప్రజాప్రతినిధులు నాయకులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు



## .గంభీరావుపేట నూతన ఎస్సైగా శ్రీకాంత్ బాధ్యతలు..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 22) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నూతన ఎస్సైగా శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టారు ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలు తనకు సహకరిస్తారని ఆశిస్తూ మండల ప్రజలతో స్నేహభావంతో ముందుకెళ్తానని తెలిపారు

## నూతన డిజైర్ కార్ ను ప్రారంభం చేసిన ఎస్ఐ ఆరోగ్యం



హుజురాబాద్ నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలోని వరుణ్ మోటార్స్ మారుతి సుజుకి షోరూంలో నూతన మోడల్ మారుతి డిజైర్ కారును జమ్మికుంట పట్టణ ఎస్సై ఆరోగ్యం ప్రారంభం చేసి కేక్ కట్ చేయడం జరిగింది. మేనేజర్ భగవాన్ రెడ్డి కారు చాలా బాగుంది అని కొత్త ఫీచర్లతో సన్ రూఫ్ తో వచ్చిన డిజైరు పనితీరును వివరిస్తూ దాని ఫ్యూచర్ల గురించి ఎస్ఐ ఆరోగ్యం కు మరియు బ్యాంకు మేనేజర్లకు వివరించి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారుతి సుజుకి షోరూం మేనేజర్,సేల్స్ మేనేజర్స్ శ్రీధర్ రెడ్డి, శివ, రమ్య, మరియు సిబ్బంది లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు.. టూ వీలర్ ఢీ - ఒకరు మృతి





తెలంగాణ పత్రిక ఖమ్మం: కొనిజర్ల (నవంబర్ 22) మండలం పరిధిలోని పల్లిపాడు గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొని ఒక వ్యక్తి మృతి, మరో వ్యక్తికి తీవ్ర గాయాల య్యాయి వైరామండలం మల్లాపురం గ్రా మానికి చెందిన సిల్వరాజు మరో వ్యక్తి మరి యదాసు కలిసి బిల్డింగ్ పెయింటింగ్ పనులు నిమిత్తం బైక్ పై ఖమ్మం వెళు తుండగా పల్లిపాడు గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు డీకొనటంతో ప్రమాదంలో సిల్వరాజు అక్కడికక్కడే మృతి చెందాడు వ్యక్తి మర్యాద దాసు తీవ్ర గాయాలయ్యాయి ఘటన స్థలానికి చేరుకున్న కొణి జర్ల పోలీసులుగాయపడ్డ వ్యక్తిని అంబులెన్స్ లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు ప్రమాద సంఘటనపై ఎస్ఐ సూరజ్ కేసు నమోదు చేశారు

## ..స్వర్ణకార సంఘ భవనం కోసం మంత్రికి వినతి పత్రం..

### ..తుమ్మనపల్లి రాజేష్ ఆధ్వర్యంలో..

గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 22:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి వచ్చిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు మండల కేంద్రంలోని స్వర్ణకార సంఘం రాజేష్ ఆధ్వర్యంలో మంత్రిని సన్మానించి సంఘ భవనానికి నిధులు కేటాయించాలని వినతి పత్రం అందించారు మంత్రి సానుకూలం గా స్పందిస్తూ త్వరలో నిధులు మంజూరు అయ్యేల చేస్తానని స్వర్ణకార సభ్యులకు మంత్రి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు టిపిసిసి అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం తో పాటు స్వర్ణకార సంఘ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## పట్టణ ప్రాంతాలలో 100 శాతం

# పన్నుల వసూలు పూర్తి చేయండి

## ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసినవారిపై చర్యలుంటాయి:-కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-22-తెలంగాణ పత్రిక:- శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మున్సిపల్ శాఖ పరిధిలోని పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని రకాల పన్నుల వసూల్లను వంద శాతం పూర్తి చేయాలన్నారు. నిర్ణీత సమయానికి పన్నులు చెల్లించని వారికి నోటీసులు జారీ చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల వ్యాపారాలకు సంబంధించి వాణిజ్య లైసెన్సులను మంజూరు చేయాలన్నా రు. ప్రతి ఒక్క వ్యాపారస్తుడు సంబంధిత లైసెన్సులను పొందే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పట్టణ పరిధిలోని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా రక్షించాలని తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లు సమాచారం అందితే వెంటనే ఆక్రమణలు తొలగించి భూములను రక్షించాలన్నారు. మెప్మా శాఖ వారి పరిధిలోని అన్ని పనులను వెంటవెంటనే పూర్తి చేయాలన్నారు. నర్సరీలలో మొక్కలను పెంచేందుకై విత్తన టెండర్లకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిర్మల్, ఖానాపూర్, భైంసా మున్సిపల్ కమిషనర్లు ఖమర్ అహ్మద్, మనోహర్, రాజేష్ కుమార్, మెప్మా పీడీ సుభాష్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల

# సమితి (టిఆర్ యు ఎస్) ఆవిర్భావం



నర్సంపేట నవంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేటలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సమితి ( టి ఆర్ యు ఎస్) అనే సంఘాన్ని అన్ని మండలాల ఉ ద్యమ కారులు సమావేశం అయి నూతనంగా ఏర్పాటు చేయడం జరిగినది. తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారిగా ఉద్యమాల గడ్డ అయిన నర్సంపేట నియోజక వర్గంలో టి ఆర్ యు ఎస్ స్థాపించడం జరిగినది. ఈ యొక్కసంఘం ఉద్యమ కారుల హక్కుల కోసం నిరంతరం పాటు పడుతుంది. 2001 నుండి ఉద్యమంలో పని చేసి నష్ట పోయినా ఉద్యమ కారులు అందరికి అండగా ఉంటుంది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులకు మేనిఫెస్టో ప్రకారంగా ఇచ్చిన హామీలను అమలు పరుచుటుకై టి ఆర్ యు ఎస్ నిరంతరం పోరాటం చేస్తుంది. త్వరలో గ్రామ, మండల,పట్టణ, నియోజకవర్గ, జిల్లా కమిటీలు ఏర్పాటు చేసుకుంటా మన్నారు నర్సంపేట లో మొదలైన టి ఆర్ యు ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా స్థాపిం చబడి హక్కుల కోసం ఉద్యమిస్తుందని అన్నారు. ఈ సంఘం ఉ ద్యమ రథసారథి కే సి ఆర్ గారి నాయత్వములో పనిచేస్తుంది. ఇట్టి కార్యక్ర మంలో మచ్చిక నర్సయ్య గౌడ్, దార్ల రమాదేవి, బైరి తిరుపతిరెడ్డి, గుండెకారి రంగారావు, కుంచారపు వెంకటరెడ్డి, గాదే భద్రయ్య , గాదే జనార్దన్ రెడ్డి, అప్పాల సుదర్శన్, డ్యాగల శ్రీనివాస్, పులిగిల్ల యాదగిరి, తనుగుల సుధాకర్, కొర్ర గవర్ సింగ్, పెండ్యాల యాదగిరి, జమండ్ల చంద్రమౌళి, బానోత్ కిషన్ నాయక్, పల్నాటి సాంబయ్య, దొంగల సురేష్ వల్లెపు శ్రీనివాస్, మోడం విద్యాసాగర్, పెండ్యాల కృష్ణ, కాలె రాజు. దోనాల రవి, మునిగాల సాయికృష్ణారెడ్డి. పెరుమాండ్ల ప్రభాకర్ రెడ్డి, ఇర్ఫాన్, గండ్లోజు బాస్కర్, దండిగ రమేష్, ఊరటి అమరెందర్, కట్టస్వామి, రమేష్, బిక్షపతి, ఐలోని, రాజమౌళి ,ఆకారపు చందర్, వీరాస్వామి, సాంబయ్య, కుమారస్వామి, కోటి, సుదీర్ రెడ్డి, పెరుమాండ్ల రవి మరియు ఆరు మండలాల ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

### ప్రధానోపాధ్యాయులు నాగరాజు

దుబ్బాక ప్రతినిధి,నవంబర్22 (తెలంగాణ పత్రిక):విద్యార్థులుమూఢనమ్మ కాలను విడనాడి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని నిత్యజీవితంలో శాస్త్రీయ విజ్ఞానమే ఉపయోగమని రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు అన్నారు.శుక్రవారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే మూఢనమ్మకాలకు,అసత్య ప్రచారాలకు దూరంగా ఉండాలని వాటి వలన నిజజీవితంలో ఎన్నో అవరో ధాలు ఏర్పడతాయన్నారు. ఎప్పటికైనా శాస్త్రీయ విజ్ఞానమే మానవ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సృష్టిలో మానవ జీవప రిణామ క్రమం శాస్త్రీయ విజ్ఞానంపై ఆధారపడి ఉందని,అలాంటి శాస్త్రీయ విజ్ఞానం అవగాహన పెంచుకొని సమాజంలో ప్రజలందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.మండలంలో చెకుముకి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన శివతేజ, సంపత్, ఇఫ్ఫత్ సుల్తాన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నర్సింగ్ రావు, మెట్ రాము, హరీశ్, స్వాతి, శ్రీనివాస్,తులసిదాస్, రమ పాల్గొన్నారు.



# రైతులు ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం పొందవచ్చు

### -మండల వ్యవసాయ అధికారి నరేష్.

### -పంటలను మార్పిడి చేస్తూ ఉండాలి

దుబ్బాక ప్రతినిధి,నవంబర్22(తెలంగాణ పత్రిక)రైతులు ఒకే రకమైన పంటలు వెయ్యకుండా పంట మార్పిడి చేస్తూ వాణిజ్య పంటలు పండిస్తూ ఉత్పత్తి పెంచుకొని లాభాలు పొందాలని ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని దేశవ్యాప్తంగా ఆయిల్ ఫామ్ పంటకు భారీ డిమాండ్ ఉందని రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు.శుక్రవారం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంటల సాగు తక్కువగా ఉండేదని ప్రస్తుతం ఇక్కడ కూడా పంటను సాగు చేయడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటల ద్వారా అధిక లాభాలు పొందవచ్చన్నారు.ఆయిల్ పామ్ లో నీటి యాజమాన్యాన్ని సరైన పద్ధతిలో పాటించడం వలన అధిక దిగుబడులు పొందవచ్చని పామాయిల్ చెట్లు నాటిన 14 నెలలకు పూత ప్రారంభమవుతుంది. మొక్క 30 నెలలు వయసు వచ్చేవరకు లేత దశలో మగ ఆడ పుష్పాలన తప్పనిసరిగా తొలగించాలి.తద్వారా చెట్టు యొక్క మాను(మొదలు భాగం)బాగా పెరుగుతుంది. తద్వారా 36 నెలల వయసులో గెలల బరువు బాగా వస్తుంది.ఎకరానికి నికరంగా ప్రతి సంవత్సరం 10 టన్నుల పామాయిల్ దిగుబడిని పొందవచ్చన్నారు.ఆయిల్ పామ్ తోటలో ఎరువుల యాజమాన్యాన్ని సరైన పద్ధతిలో పాటించడం వలన నాణ్యమైన, బరువైన గెలల దిగుబడి పొందవచ్చు. ఆడ పుష్పాలు అధికంగా వచ్చి దిగుబడి పెరిగే అవకాశం ఉంటుంది.మూడు సంవత్సరాలు దాటిన తోటలకు చెట్టుకు 2.5 కిలోల యూరియా మరియు 3 కిలోల



సూపర్ ఫాస్పేట్ 2 కిలోలా పొటాష్ వేయాలని సూచించారు.తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలోనే మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాం.గెలల ఫ్యాక్టరీకి సరఫరా చేసిన మూడు రోజుల్లో నగదు రైతు ఖాతాల్లో జమవుతుంది.2025 జూన్ నాటికి నంగునూరు మండలంలో ఫ్యాక్టరీ అందుబాటులోకి రానుంది. సిద్దిపేట జిల్లాలో ఇప్పటి వరకు 11 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉందన్నారు. కొత్తగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ డ్రిప్ మొక్కలకి ఇవ్వడం జరుగుతుంది. రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్, ఐకెపి సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన తాండ గ్రామస్తులు





నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-22-తెలంగాణ పత్రిక:- శుక్రవారం భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ ని ముధోల్ మండలం ఎడ్ బిడ్ తండా గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. రైతులకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామేశ్వర్, రామనాథ్ నాయక్, జావీద్, జయరాం, సతీష్, రాజన్న, ఎడ్ బిడ్ తండా సర్పంచ్ దుమ్మ నాయక్, గజానన్ నాయక్, రాథోడ్ గణేష్, శ్యామ్ రావు, రేఖాజి పవర్, అర్జున్, భీమ్, దత్త లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డికి షోకాజ్ నోటీసులు



Phone : 040-24603718
040-24602484
Fax : 040-24602383
040-24601254

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
GANDHI BHAVAN, HYDERABAD - 500001

Dr.G.CHINNA REDDY
Former Minister & Chairman, DAC

SHOW CAUSE NOTICE – 21-11-2024

The Disciplinary Action Committee of TPCC has received complaints and representations from the party functionaries of Yellareddy Assembly Constituency regarding your anti-party activities. Your anti-party activities are mentioned hereunder:

1. Spreading negative communications with regard to implementation of Congress party Government's Six Guarantees.
2. Repeatedly questioning the party initiatives without consulting the senior leaders of the party.
3. Dividing the party cadre by spreading misinformation and creating unnecessary rifts.
4. Ignoring the party protocol and acting against the interests of the INC party.
5. Sending wrong signals among the party cadre across the State and also in State neighbouring Maharashtra.

These types of activities will definitely attract the rules of the Congress Party Constitution.

Hence, you are hereby directed to submit your explanation within a week from the date of this show cause notice failing which it will be construed that you have no explanation to offer and stern action will be initiated against you.

G. Chinna Reddy
Dr.G.Chinna Reddy

Sri E.Subash Reddy,
Villa No.60, Anaham Villas,
Gundlapochampally,
Kompally, Hyderabad.
9396555331

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 22:ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డెపల్లి సుభాష్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ షోకాజ్ నోటీసులు జారీ చేసిందని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ జి.చిన్నారెడ్డి కాంగ్రెస్ నాయకులు సుభాష్ రెడ్డికి షోకాజ్ నోటీసులు జారీ చేసిందని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడమే కాకుండా పార్టీలోని తిరుగుబాటు గ్రూపులతో కలిసి బహిరంగంగా మీడియా సమక్షం లో తీవ్రమైన ఆరోపణలు చేశారని పార్టీ ప్రతిష్ట, నాయకత్వానికి తీవ్రమైన నష్టం కలిగించారని సుభాష్ రెడ్డికి పంపించిన నోటీసుల్లో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీహా పథకాలపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చే విధంగా చేస్తున్న సుభాష్ రెడ్డిపై చర్యలు తీసుకునే విధంగా కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పీసీసీ ఆదేశాల మేరకు క్రమశిక్షణ సంఘం నోటీసులు జారీ చేసింది. ఆరోపణలపై వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు.సుభాష్ రెడ్డి ఇటీవల రామా రెడ్డికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పై ఎమ్మెల్యే బెదిరింపులకు గురి చేశారని రోడ్డెక్కినహా విషయం తెలిసిందే.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి ఒకరి పరిస్థితి విషమం



చిన్న శంకరంపేట నవంబర్ 22: తెలంగాణ పత్రిక: చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామానికి చెందిన దాసారం వంశీ (25) దాసారం నవీన్(23) సోదరి భాగ్య శుక్రవారం ఫ్యాషన్ ప్రో బైక్ పై మెదక్ కు బస్సు పాస్ కోసం వెళ్లి బస్ పాస్ రెన్యువల్ చేయించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా మెదక్ మండల పరిధిలోని పిల్లికోటల వద్ద లారీ బైక్ ఢీకొన్న సంఘటనలో రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే ఇద్దరూ మృతి చెందారు, సోదరి భాగ్య పరిస్థితి విషమంగా ఉండగా 108 అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సంఘటన స్థలాన్ని తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ క్రీడాకారులకు ఎమ్మార్వో ఆర్థిక సహాయం

కుకునూరుపల్లి, నవంబర్ 22, (తెలంగాణ పత్రిక):ఇటీవల కొండపాకలో నిర్వహించిన ఎస్జిఎఫ్ జోనల్ బాక్సింగ్ పోటీలలో జెడ్పిహెచ్ఎస్ కుకునూరుపల్లి విద్యార్థులు ఆరుగురు బంగారు పతకం సాధించి ఈనెల 23 నుండి 25 వరకు హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను చూసిన స్థానిక తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి వారి ప్రతిభకు మెచ్చి విద్యార్థులకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం మూడు వేయిల రూపాయల ఆర్థిక సాయం చేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా చక్కటి ప్రతిభ చూపి కుకునూరుపల్లి మండలానికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా జాతీయస్థాయి క్రీడలకు కూడా ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

## రైతులకు మద్దతుగా ఆత్మార్పణకు నేను సిద్ధం
# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మీరు సిద్ధమా?

**తెలంగాణ శ్రీనివాస్ నాయక్**



నర్సంపేట నవంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి):మహబూబాద్ జిల్లాలో 25 తారీఖున రైతులకు మద్దతుగా మహాధర్నా కార్యక్రమానికి విచ్చేస్తున్న మా అభిమాన, భవిష్యత్తు తెలంగాణ ముఖ్యమంత్రి కేటీఆర్ కి స్వాగతిస్తూనే.. ఒక దగాపడ్డ నికార్సైన తెలంగాణ గిరిజన ఉద్యమ నేతగా తెలంగాణ శ్రీనివాస్ నాయక్ నర్సంపేట నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి అయ్యా ...ఆత్మర్పణకై నేనుసిద్ధం... మీరు సిద్ధమా? అని ప్రశ్నిస్తూనే ..మీరు మా ఉద్యమకారులను ముందు పెట్టి " పేపర్ పులి"లా ధనార్జ్యమే ధ్యేయంగా ముందుకు వెళ్లారని" కెసిఆర్" కి పిట్ట కథ, హరికథ, బుర్రకథ చెప్పి నిమ్న వర్గాలను మోసం చేసి పబ్బం గడుపుకోవడం మీకు వెన్నతో పెట్టిన విద్య ఇది సిగ్గుచేటు నీ గత చదువు, నేపథ్యం, చరిత్ర ప్రజలకు తెలుసు అయినా క్రిమినల్ గేమ్ ఆడటం మానుకోవాలని అంతేకాదు నీతోటి ఉద్యమకారులకు గుర్తించిన దాఖలాలు ఉన్నాయా? మీరు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ సూచిస్తూ మేము నికార్సైన తెలంగాణ దగాపడ్డ ఉద్యమకారులుగా మిగిలిపోయాము అంటే ప్రత్యక్ష కారణం మీరేనని అన్నారు మేము మిమ్మల్ని పితృ ,సోదర సమానులు అనుకున్నాం.. ఇంతకీ నర్సంపేట లో మీ అనుచరులు, శిష్యులు ఉన్నారా? మనస్ఫూర్తిగా చెప్పగల రా? అందుకే తమరిపై రెబెల్ గా పోటీ చేయవలసి వచ్చిందని ఇది మీకు తెలియకపోవడం చిత్రం, విచిత్రం మని ఇకనైనా మీలో మార్పు రాకపోతే మీ భవిష్యత్తు ఆగామ్య గోచరమని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు.

## కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారంతో స్పోర్ట్స్ అథారిటీ క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది

### జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఎం.పరందామరెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : వచ్చేనెల 2 వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లాకు చెందిన ఆర్.గీత హర్షిని ఎంపికయ్యారు.ఇటీవల మహబూబ్ నగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో అండర్-17 బాలికల విభాగంలో పాల్గొని పలువురు క్రీడాకారినీ లతో తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని గెలుపొంది జాతీయ పోటీలకు అర్హత సాధించారు గీతా హర్షిని జాతీయ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఈరోజు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, పి కాశీ హుస్సేన్, ఫిజికల్ డైరెక్టర్ రెజ్లింగ్ కోచ్ రవి ఆధ్వర్యంలో జిల్లా క్రీడాధికారి ఎం. పరంధామ రెడ్డి గారిని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.జాతీయ రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన గీత హర్షిని నీ డి.వై.యస్.ఓ(జిల్లా యువజన మరియు క్రీడల అధికారి) ఎం.పరందామరెడ్డి అభినందించారు.ఈ సందర్భముగా పరంధామ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు అందరు కూడా పట్టుదలతో క్రీడల్లో సాధన చేయండి మంచి క్రీడాకారులుగా ఎదిగి పథకాలు సాధించండి క్రీడాకారులకు కావలసిన అన్ని సదుపాయాలు క్రీడ పరికరాలు కలెక్టర్ పాటిల్ సహకారంతో అందజేయడం జరుగుతుంది భవిష్యత్తులో ఇంకా కావాల్సిన ఎన్ని రకాల సదుపాయాలన్న కల్పించేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సిద్ధంగా ఉన్నారు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో పట్టుదలతో కృషి చేసి ప్రతిభవంతులైన క్రీడాకారులుగా ఎదగాలని జిల్లాకు పథకాలు సాధించి పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ , జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరేష్ ,ఫిజికల్ డైరెక్టర్ రెజ్లింగ్ కోచ్ రవి ఆఫీసు సిబ్బంది తిరుమల రావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరె మరాఠా సంఘ భవన
# నిర్మాణానికి నిధులు మంజూరు

**- నిధుల మంజూరు పత్రాన్ని సంఘ సభ్యులకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి**



నిర్మల్ జిల్లా భైంసా (లోకేశ్వరం) నవంబర్ 22 (తెలంగాణ పత్రిక): భైంసా పట్టణ కేంద్రంలో నిర్మించే ఆరే మరాఠా సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఐదు లక్షల రూపాయలు మంజూరయ్యాయని మాజీ ఎమ్మెల్యే విటల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంజూరు పత్రాన్ని శుక్రవారం ఆయన నివాసంలో కుల సంఘ సభ్యులకు అందజేశారు. అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ భవన నిర్మాణానికి నిధుల మంజూరు కై కృషిచేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డికి అదేవిధంగా నిధులు మంజూరు చేసినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా టౌన్ అధ్యక్షులు రఘువీర్ పాటిల్, గౌరవ అధ్యక్షులు పుండాలిక్ రావు పాటిల్, కార్యదర్శి దత్తురాం పాటిల్, సంఘ సభ్యులు సునీల్ పాటిల్, సుమీత్ పాటిల్, గణేష్ పా టిల్, సిద్దేశ్వర పాటిల్ , చంద్రకాంత్ పాటిల్, గణేష్ పాటిల్ తదితరులున్నారు.

## భారత రాష్ట్ర సమితి లీగల్ సెల్ ఆధ్వర్యంలో



,(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 22): ఈ రోజు ఖమ్మం జిల్లా పార్టీ ఆఫీస్ లో మాజీ మంత్రివర్యులు తెలంగాణ ఉద్యమ నేత సిద్ధిపేట %ఎశ్రీఖ% తన్నీరు హరీష్ రావు కు ఖమ్మం జిల్లా కోర్ట్ లో వున్న నాన్ క్యాడర్ పోస్టులను క్యాడర్ పోస్టుగా చెయ్యాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. దీనివలన కక్షిదారులకు తక్షణ న్యాయసహాయం కు విగాతం కలిగిస్తుంది. కావున నాన్ క్యాడర్ పోస్టులను నాన్ క్యాడర్ గా ఉంచి, గత ఏడు నెలలుగా నాన్ క్యాడర్ పోస్టులను పూర్తి చెయ్యకపోవటం వలన న్యాయవాదులకు పోలీస్ లకు కక్షిదారులకు ఇబ్బంది కలుగుతుంది. వెంటనే జిల్లా కోర్టో నాన్ క్యాడర్ పోస్టులను భర్తీ చెయ్యాలని కోరటం జరిగింది.దీని ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వారమే నాన్ క్యాడర్ పోస్టులను భర్తీ చెయ్యమని హరిశరావు ను కోరటం జరిగింది. మరియు న్యాయవాద రక్షణ చట్టం ని అసెంబ్లీ లో ప్రవేశ పెట్టేవిధంగా చూడాలని హరీష్ రావు ను కోరటం జరిగింది. కార్యక్రమంలో బిచ్చాల తిరుమలరావు, కొత్త వెంకటేశ్వరరావు, సుగుణరావు మేకల, దిలీప్ చౌదరి తాళ్లూరి, నిరోషా ఉబ్బలపల్లి మరియు షేక్ ముల్సూర్ తదితరులు పాల్గొన్నారు..

## హలో మాల..! చలో హైదరాబాద్
# సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి





నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-22-తెలంగాణ పత్రిక:- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంతో పాటు నిర్మల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వాల్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేయడం జరిగింది జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్, కుంటోల్ల వెంకట స్వామి మాట్లాడుతూ డిసెంబర్ 1న హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్ లో జరగబోయే మాలల సింహగర్జన, మాలల ఆత్మగౌరవ బహిరంగ సభను జయప్రదం చేయడానికి నిర్మల్ జిల్లా నుండి ఇంటికి ఇద్దరు చొప్పున మాలలు అందరూ తరలిరావాలని తెలిపారు, బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు ఎల్మల రాజేశ్వర్, ఎరోల్ల పురుషోత్తం, రొడ్డ గంగన్న, కొంతం మురళి, ఈశ్వర్, ముతన్న, సుధాకర్ లు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ
# చైర్మన్ గా కంది తిరుపతిరెడ్డి నియామకం

**- చిగురుమామిడి మండలం నుండి ముగ్గురికి డైరెక్టర్లుగా అవకాశం..**
**- పేద రైతు బిడ్డకు చైర్మన్ గా అవకాశం రావడం పట్ల పెద్ద ఎత్తున అభినందనలు..**



మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు



మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతీదేవి



మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ కుతుబుద్దీన్



మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడిగె పరశురాములు

చిగురుమామిడి,నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,సుందరగిరి గ్రామానికి చెందిన కంది తిరుపతిరెడ్డిని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల చిగురుమామిడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు న్నారు.వైస్ చైర్మన్ గా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,తోటపల్లి గ్రామానికి చెందిన బంక చందును నియమించారు. చిగురుమామిడి మండలం నుండి ఓరుగంటి భారతిదేవి(సుందరగిరి), మహమ్మద్ కుతుబుద్దీన్(ముది మాణిక్యం), బొడిగే పరశురాములు(ఇం దుర్తి)లకు డైరెక్టర్లుగా అవకాశం కల్పించారు. 30సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉంటు ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్న కంది తిరుపతి రెడ్డి సేవలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించింది.గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంత్రి పొన్నం ప్రభాకర్ కు చిగురుమామిడి మండలం నుండి అత్యధిక మెజారిటీని ఇవ్వడంలో కంది తిరుపతి రెడ్డి కృషి మరువలేనిదని చెప్పవచ్చు.హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ప్రతిసారి హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన వారికే ఆనవాయితీగా ఇచ్చేవారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు నమ్మినబంటుగా ఉంటు,మంత్రి గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించిన చిగురుమామిడి మండలానికి చెందిన కంది తిరుపతి రెడ్డికి ఇవ్వడం పట్ల సోషల్ మీడియా లో పెద్ద ఎత్తున అభినందనలు వెలువెత్తుతున్నాయి.కంది తిరుపతిరెడ్డి నెహ్రూ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా గ్రామస్థాయిలో పనిచేసి, కాంగ్రెస్ పార్టీ ప్రచార దళ్ కన్వీనర్ గా, యువజన కాంగ్రెస్ నాయకుడిగా సైతం పని చేశారు.సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేసి భక్తుల మన్నలను పొందారు.గ్రామపంచాయతీలో వార్డు మెంబర్ గా గ్రామఅభివృద్ధికి పాటు పడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో ప్రతిపక్షంలోనూ 6సంవత్సరాలుగా మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు చిగురుమామిడి మండలంలో పార్టీ శ్రేణులకు తిరుపతి రెడ్డి ఎల్లవేళలా అండగా ఉంటూ కష్టనష్టాల్లో తోడుగా నిలిచారు. పార్టీ నియమాలకు కట్టుబడి ఉండి,క్రమశిక్షణ కలిగిన సీనియర్ కార్యకర్తగా కంది తిరుపతిరెడ్డి వ్యవహరించారు. కంది తిరుపతిరెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనకు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చింది. చిగురుమామిడి మండలానికి చెందిన ఒక పేద రైతు బిడ్డకు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రావడం పట్ల కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తనను నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, రైతుల అభివృద్ధికి రైతుల పక్షాన నిలబడతానని తిరుపతిరెడ్డి తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని తిరుపతిరెడ్డి తెలిపారు.

## సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడి కాయపల్లి లక్ష్మణ్ మృతి

### కాంగ్రెస్ జెండాతో అంతిమ యాత్ర



తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 22: కోటగిరి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాయపల్లి లక్ష్మణ్(69)శుక్రవారము మృతి చెందారు.కాగా ఆజన్మాంతం కేవలం కాంగ్రెస్ పార్టీలోనే ఉండి రెండు సార్లు మండల పార్టీ అధ్యక్షుడి పదవి నిర్వహించి ఉమ్మడి కోటగిరి మండలంతో పాటు బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాయపల్లి లక్ష్మణ్ చేసిన సేవలను కొనియాడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన ఇంటికి చేరుకుని ఆయన పార్థీవ దేహానికి నివాళులు అర్పించి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.జీవితాంతం ఒకే పార్టీలో కొనసాగి రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీకి మండలాధ్యక్షుడిగా పనిచేసిన లక్ష్మణ్ మరణం పార్టీకి తీరని లోటని,ఆయన మృతితో కాంగ్రెస్ ఓ ఖట్టర్ కాంగ్రెస్ నాయకుడిని కోల్పోయినట్లయ్యిందని కాంగ్రెస్ నాయకులు విచారం వ్యక్తం చేశారు.పార్టీకోసం లక్ష్మణ్ చేసిన సేవలకు కృతజతగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆయన పార్థివ దేహం పై కప్పి అంతిమ యాత్ర నిర్వహించారు. నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షాహిద్,ఎంపీటీసీ కొట్టం మనోహర్, పత్తి లక్ష్మణ్,బర్ల మధు,కూచి సిద్దు,ఆనంద్,సాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను
# ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



మందమర్రి, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):-పట్టణంలో ఇటీవల వివాహం చేసుకున్న నూతన వధూవరులైన నవీన్ కుమార్ ఆచార్యులు, లక్ష్మీప్రసన్న లను మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆశీర్వదించారు. పట్టణంలోని ప్రముఖ వెంకటేశ్వర దేవస్థానం ఆలయ పూజారి అనంత చార్యులు తమ్ముడు రమణ కుమారుని వివాహం బుధవారం సామిత్ర గార్డెన్ లో అంగరంగ వైభవంగా నిర్వహించగా, శుక్రవారం అనంత చార్యుల నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అనంత చార్యుల కుటుంబం నరసింహ చార్యులు, అజయ్ చార్యులు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, పిసిసి సభ్యులు నూకల రమేష్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సుర్మిల వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం జనార్ధన్, టిపిసిసి కమ్యూనికేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎండి ముజాహిద్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీకాంత్, పట్టణ యువజన కాంగ్రెస్ ఎండి నయీమ్,శ్యాం కుమార్, శ్రీనివాస్, రాజు, శంకర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ అభిషేక్ మొహంతి



చిగురుమామిడి,నవంబర్22:(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు.హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు.వారికి కేటాయించాబడిన విధుల గురించి తెలుసుకున్నారు.వివిధ నేరాల్లో పట్టుబడి పోలీసు స్టేషన్ ఆధీనంలో ఉన్న వాహనాల గురించి అడిగి,వా టిని తొలగించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు.వాటికి గల కారణాలు తెలునుకు న్నారు.త్వరి తగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ,స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా,ప్రజల తరుచూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు.రోడ్డు ప్రమాదాలపై చర్చించారు.తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం, పేకాట ఆడేవారిని గుర్తించి పట్టుకోవడం వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామి,ఎస్సై రాజేష్ లతోపాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఐఎన్టీయూసీ నుండి ఏఐటీయూసీ లోకి చేరిక



మందమర్రి, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):-ఏరియాలోని ఏరియా జిఎం కార్యాలయంలో గురువారం ఐఎన్టీయూసీకి చెందిన యూనియన్ నాయకులు సివి రమణ, దుస్స శ్రీనివాస్ లు ఐఎన్టియుసి యూనియన్ కి రాజీనామా చేసి, ఏఐటియుసి యూనియన్‌లో చేరారు. గురువారం ఏరియా జిఎం కార్యాలయంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ అధ్యక్షతన పిట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిఎం కార్యాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, నవంబర్ 28న కొత్తగూడెంలో గుర్తింపు కార్మిక సంఘంతో నిర్వహించు స్ట్రక్చర్ సమావేశాలలో కార్మిక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి, పరిష్కరిస్తామని తెలిపారు. యూనియన్ లో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా యూనియన్ లో చేరిన కార్మిక నేతలను వారు ఈ యూనియన్ కండువాలు కప్పి, యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం యూనియన్ జిఎం కార్యాలయ నూతన పిట్ కమిటీని ఎన్నుకున్నారు. జిఎం కార్యాలయం ఏఐటీయూసీ పిట్ కార్యదర్శిగా చింతల సృజన గీతిక,సహాయ కార్యదర్శిగా బొమ్మ శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, బ్రాంచ్ కార్యదర్శులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, నాయకులు ఇప్పకాయల లింగయ్య, పెద్దపల్లి బానయ్య, సత్యనారాయణ, రాజేష్ యాదవ్, మర్రి కుమార్, ఎగ్గేటి రాజేశ్వరరావు, ఆంథోని దినేష్ లు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు

## కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం లో పాల్గొన్న డిఎస్పి రెహమాన్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఈరోజు కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూలీ లైన్ లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 250 ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 16 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అదే విధంగా 11 వాహనాలకు 2400/- రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఇద్దరు బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి సుమారుగా 14,000/- ల రూపాయల మద్యం బాటిలను సీజ్ చేయడం జరిగింది. అనంతరం కూలీ లైన్ కాలనీ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక మరియు సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా,జూదం,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఇట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు రోడ్డు నిబంధనలు,ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి

### -ఇబ్రహీంపట్నం ఏసీపీ,కె పి వి రాజు





ఇబ్రహీంపట్నం నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):-ప్రజలు రోడ్డు నిబంధనలు ,ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి అని ఇబ్రహీంపట్నం ఏసీపీ,కె పి వి రాజు అన్నారు. శుక్రవారం రోజు ఇబ్రహీం పట్నంలో ట్రాఫిక్,రోడ్డు నిబంధనలపై అంబేద్కర్ చౌరాస్తాలో వాహన దారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపి రాజు మాట్లడుతూ అతివేగం,అజాగ్రత్త,సెల్ ఫోన్లో మాట్లాడుతూ,మద్యం సేవించి వాహనాలు నడపడం,నిద్రలేమితనంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. మహిళలకు షిటీం అండగా ఉంటుంది అని అన్నారు. మహిళలకు,బాలికలకు,విద్యార్థినిలకు అండగా షీ టీమ్ సేవలు అందుబాటులో ఉంటాయని,మహిళలు, బాలికలు, విద్యార్థినిలు వేధింపులకు గురైనట్లు అయితే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712662111 లేదా డయల్ 100 కు ఫిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు ఉంటాయని సిఐ సత్యనారాయణ అన్నారు. మహిళలు మౌనం వీడి,నిర్భయంగా ముందుకు రండి,వేధింపుల నుండి బయట పడండి ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మాడ్గుల సిఐ జగదిశ్వర్,పార్మ సిటీ సిఐ కృష్ణా%శీ%రాజు,పోలీస్ కానిస్టేబుల్లు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడి వ్యక్తికి రెండు రోజులు ట్రాఫిక్ డ్యూటీ..

ఎద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 22 (తెలంగాణ పత్రిక) : మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల తీర్పు నిచ్చారు. శుక్రవారం వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ 17 మందిని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచారు. వారిని విచారించిన న్యాయమూర్తి మంజుల 17 మందికి 20,400 వేల రూపాయల జరిమానా విధించారు. అయితే అత్యధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామానికి చెందిన అవులు రమేష్ రూ. 1000 రూపాయల జరిమానా తో పాటు సామాజిక సేవలో భాగంగా రెండు రోజులపాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పునిచ్చారు. శని, ఆదివారాల్లో రమేష్ ట్రాఫిక్ విధుల్లో ఉపయోగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

# భవన నిర్మాణ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

### - పానుగంటి పర్వతాలు, నర్రగిరి, భవన నిర్మాణ కార్మిక , రాష్ట్ర కౌన్సిల్‌కు నర్రగిరి ఏకగ్రీవ ఎన్నిక



తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో హైదరాబాద్: భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పానుగంటి పర్వతాలు, రాష్ట్ర సమితి సభ్యుడు నర్రగిరి హైదరాబాదులో జరిగిన భవన నిర్మాణ కార్మిక రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు. పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులకు పనిస్థలాల దగ్గర కనీస మౌలిక సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైన సదుపాయాలలిటాయిలెట్లు,తాగునీరు,ఐదు రూపాయల భోజన,విశ్రాంతి కోసం వసతులు "ఈ సదుపాయాలు కల్పించడం ద్వారా కార్మికు జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి" అని ఆయన తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఉద్యమాలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని పర్వతాలు వెల్లడించారు. నర్రగిరి, శంషాబాద్ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మిక నాయకుడు, రాష్ట్ర కౌన్సిల్‌కు ఎన్నికైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల హక్కులను కాపాడటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవన నిర్మాణ కార్మికుల డిమాండ్లు: పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి. భోజన పథకాలను కార్మికులకు అందుబాటులోకి తేవాలి. . కార్మికులకు భద్రత, ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఈ సమావేశంలో కార్మికుల సమస్యలపై రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాలని ఏకమతం అయ్యారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం కోసం చర్యలు తీసుకోవాలని సభ్యులు నిర్ణయించారు.

# స్వర్ణకారులు తాసిల్దార్ కు వినతి పత్రం అందుచేత



హుజురాబాద్ నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)స్వర్ణకారుల జీవితాలకు(జీవనోపాధికి విఘాతం కలిగించే) దెబ్బ ఉండే వ్యాపార సంస్థలకు అనుమతులు ఇవ్వరాదని కోరుతూ శుక్రవారం హుజురాబాద్ తాసిల్దార్ కే కనుకయ్యకు స్వర్ణకారులు వినతి పత్రం అందజేశారు. కొంతమంది బడా వ్యాపారవేత్తలు స్వర్ణకారుల కుటుంబాల పొట్టగొట్టేందుకు రకరకాల పేర్లతో దుకాణాలు ప్రారంభిస్తున్నారని, అసలే గిరాకీలు లేక ఇబ్బంది పడుతున్న తమకు ఇలాంటి దుకాణాలు వస్తే పూర్తిగా తిప్పలు తప్పవని అన్నారు. మున్సిపల్ అధికారులు గానీ రెవెన్యూ అధికారులు కానీ ఇలాంటి వాటికి అనుమతులు ఇవ్వరాదని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం నాయకులు మునిగంటి వెంకటేశ్వర్లు, బోజ్జా వేణు, కాసుల కిరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు చిగురుమామిడి కళాశాల విద్యార్థి ఎంపిక



చిగురుమామిడి,నవంబర్22 (తెలంగాణ పత్రిక): రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ మొదటి సంవత్సరం చదువుతున్న పీచుపల్లి గ్రామానికి చెందిన ఏ తరుణ అండర్ 19జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి జి జగన్మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. గత నెల 23న కళాశాల స్థాయి బాలికల కబడ్డీ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరచడం వలన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఇల్లందుల సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23నుండి రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు తరపున ఆడనున్నట్లు ఆయన తెలిపారు. అధ్యాపక బృందం హర్షం జనార్ధన్ రవికుమార్ గోవర్ధన్ రెడ్డి,మహేందర్, కృష్ణమోహన్ మమత అనిత స్వరూప రాణి కవిత లైబ్రేరియన్ చంద్రశేఖర్ జూనియర్ అసిస్టెంట్ వలి పాషా ఆఫీస్ సబార్డినేట్ తిరుపతి విద్యార్థిని విద్యార్థులు తరుణను అభినందించారు.

# కష్ట కాలంలో పార్టీని నమ్ముకున్న వారికే పదవులను కట్టబెట్టిన ఆది వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రొండి రాజు నియామకం

### వైస్ చైర్మన్ గా పట్టణానికి చెందిన కనికరపు రాకేష్

### 12 మంది సభ్యులతో నూతన డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు





వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 22: కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న వారికే పదవులను కట్టబెట్టి కార్యకర్తలు నాయకుల్లో రెట్టింపు ఉత్సాహాన్ని నింపారు స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్. నేడు వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్ గా నాగయ్య పల్లి గ్రామానికి చెందిన రొండి రాజు, వైస్ చైర్మన్ గా కనికరపు రాకేష్ ను నియమించారు. 12 మంది సభ్యులతో మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఏర్పాటు చేశారు. ఇందులో రాగిరి రాజు, ఖమ్మం గణేష్, పాలకుర్తి పరశరాములు, వస్తాది కృష్ణ ప్రసాద్, మానుపాటి పరశురాములు, షేక్ సబీర్, మ్యాక స్రవంతి, కత్తి కనకయ్య, చెరుకు శంకరయ్య, గుర్రం విద్యాసాగర్, ధైత కుమార్, చీకోటి నాగరాజు లను నియమించారు. దీంతో నూతన పాలకవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు..

# బెండాలపాడు లోని వెదురు ఉత్పత్తుల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



చంద్రుగొండ:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో వెదురు ఉత్పత్తుల కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా శుక్రవారం సందర్శించారు. వెదురు ఉత్పత్తులను తయారు చేస్తున్న ఆదివాసి స్వచ్ఛంద సంస్థ సభ్యులతో సమావేశం నిర్వహించి, ఉత్పత్తులను పెంచడానికి తీసుకోవాల్సిన ప్రణాళికలను అడిగి తెలుసుకుని, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మెగా ప్రాజెక్ట్ కింద వెదురు మొక్కల పెంపకం కోసం విత్తనాలను విత్తారు. సత్తుపల్లి ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద రాయతి కల్పించాలని కలెక్టర్ ని బ్యాంబో క్లస్టర్ చైర్మన్ వీసం నాగభూషణం కోరారు. అలాగే వెదురు ఉత్పత్తుల ను పెంచడానికి స్థానిక అటవీ శాఖ అధికారుల అనుమతులను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బెండాలపాడు లోని కనికగిరి గుట్టల్లో, కాకతీయుల కట్టడాలు ఎంతో అందంగా ఉన్నాయని ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడానికి ఎంతో అవకాశాలున్నాయన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కనకగిరి గుట్టలు అందమైన ప్రదేశమని, పర్యాటకులకను ఎంతో ఆకర్షిస్తుందన్నారు. వెదురు ఉత్పత్తులను తయారు చేయడానికి రా మెటీరియల్ ను తీసుకుని, నాణ్యమైన అందరికీ అందుబాటులో ఉన్న వస్తువులను తయారు చేసి పనిని ప్రారంభించమన్నారు. దానికి అవసరమైన సహాయ సహకారాలు ప్రభుత్వం ద్వారా ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుండి ప్రకృతి సొసైటీ ఇంప్లిమెంట్ ఏజెన్సీ నుండి జయశ్రీ, రైన్బో టెక్నికల్ ఏజెన్సీ నుండి మెహతా, ఐటీడీఏ జేడీఎం హరికృష్ణ ,వెదురు ఉత్పత్తుల కేంద్రం హైదరాబాద్ నుండి శ్రీధర్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రావణ్, ఎంపీడీవో అశోక్, తాహసిల్దార్ సంధ్యారాణి, ఏ పి ఎం సంతోష్, చంద్రుగొండ మండలం ఎస్సై జి. స్వప్న మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామస్తులు, పాల్గొన్నారు.

# సర్వే పత్రాలను ఆన్లైన్లో తప్పులు లేకుండా నమోదు చేయాలి

## సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ నమోదును పర్యవేక్షించిన తాసిల్దార్ మంగా



తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 22 సమగ్ర కుటుంబ సర్వే పత్రాలను ఆన్లైన్లో తప్పులు లేకుండా నమోదు చేయాలని తాసిల్దార్ మంగా కోరారు. సూర్య పేట జిల్లా మఠంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే, సామాజిక, ఆర్థిక, విద్యా,కుల సర్వే వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తూన్న ప్రక్రియను శుక్రవారం మండల తహశీల్దార్ లావూరి మంగ పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే పత్రాలను ఆన్లైన్లో తప్పులు లేకుండా నమోదు చేయాలని డాటా ఎంట్రీ ఆపరేటర్ల కు సూచించారు. మండలంలో దాదాపుగా 98 శాతం సమగ్ర కుటుంబ సర్వే పూర్తి అయ్యిందని తాహశీల్దార్ లావురి మంగా తెలిపారు.

## కులగణన సర్వే డెటా నమోదు నుండి టీచర్లను మినహాయించాలి

**- తపస్ రాష్ట్ర నేత వంగ నర్సిరెడ్డి**



కొండపాక, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులగణన సర్వేను ఉపాధ్యాయులు విజయవంతంగా నిర్వహిస్తున్నారని తపస్ రాష్ట్ర నాయకులు వంగ నర్సిరెడ్డి అన్నారు. గడిచిన 20 రోజుల నుండి సేకరించిన వివరాలను కంప్యూటర్లలో నమోదు చేసే పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం కొండపాక మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ సర్వే వల్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇప్పటికే తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. సిలబస్ పూర్తి కాలేదని తల్లిదండ్రుల నుండి ఆరోపణలు ఎదురవుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల విశ్వసనీయత పెరగాలంటే సర్వే వివరాలు సేకరించిన వెంటనే ఉపాధ్యాయులను విధులలో చేరేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. డేటా ఎంట్రీ పనులు ఉపాధ్యాయులకు అదనపు బాధ్యతగా తయారయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు చిలుముల మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి శస్త్ర చికిత్సలను వినియోగించుకోవాలి...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



ఎద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-22 (తెలంగాణ పత్రిక): జిల్లా ఆస్పత్రిలో 15 లక్షల రూపాయలతో కంటి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేశామని, ఈ రోజు కంటి శస్త్ర చికిత్సలను ప్రారంభించామని, ఈ సదుపాయాన్ని పేషంట్స్ జిల్లా ప్రజలు వాడుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లా ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభమైందని, మొదటిరోజు విజయవంతంగా 4 కంటి శస్త్ర చికిత్సలు ఆప్తామాలజిస్ట్ వైద్యులు డాక్టర్ సబీహా,డాక్టర్ సింధూర నిర్వహించారని అన్నారు. కంటి శస్త్ర చికిత్స అవసరమైన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని, నైపుణ్యం అనుభవం కలిగిన వైద్యులు, అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని అవసరం ఉన్న ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమ కావడంతో హర్షం వ్యక్తం చేసిన నాయకులు.



తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 22. కోటగిరి మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి డిసీసీ ప్రధాన కార్యదర్శి కొట్టం మనోహర్ మండల అధ్యక్షుడు షాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో పాలభిషేకం చేశారు.రైతులకు ప్రభుత్వానికి అమ్మిన వరి ధాన్యం కు బోనస్ రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి రైతులకు వ్యవసాయ రంగంలో రైతు కుటుంబాలను అభివృద్ధి పరచటంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉందన్నారు. ఈ మేరకు రైతుల ఖాతాల్లో బోనస్ సొమ్ము జమ అవుతుండడం హర్షనియమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నజీర్ సలీం బర్ల మధు అఫ్జల్ వదిత్య తారాసింగ్ కొర్ర విట్ఠల్ సాయిలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిట్కుల్ గ్రామంలో చాముండేశ్వరి రైస్ మిల్ ఇండస్ట్రీ ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యే

నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:22( తెలంగాణ దినపత్రిక )మెదక్ జిల్లా చిలిపిచేడు మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో శ్రీ చాముండేశ్వరి రైస్ ఇండస్ట్రీస్ నీ ప్రారంభించిన నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, నియోజకవర్గ పార్టీ నేతలు కల్లూరు కృష్ణ, మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయి రెడ్డి, పలువురు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడి పరిసర ప్రాంతానికి రైస్ మిల్ ఏర్పాటు చేయడం రైతులకు సౌకర్యంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.

# పెట్టుబడి దారీ వ్యవస్థకు కాలం చెల్లింది

## దళిత పేదల పక్షాన ఎర్ర జెండా భూ పోరాటానికి సిద్ధమే

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు

హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 22 (తెలంగాణ పత్రిక) పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లిందని, కమ్యూనిజమే ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. హసన్ పర్తి మండల సిపిఐ సమితి సమావేశం నేదునూరి రాజమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రపంచంలో పెట్టుబడి దారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయ సిద్ధాంతాన్ని కారల్ మార్క్స్ కనుగొన్నాడని ఆ సిద్ధాంతమే ప్రపంచంలో దోపిడీ నుండి మానవాళి విముక్తికి మార్గం చూపిందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ రోజు రోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నదని, పెట్టుబడిదారీ వ్యవస్థ పతనంతో ప్రపంచ యువత ప్రత్యామ్నాయంగా ఎర్ర జెండా వైపు చూస్తున్న దని తెలిపారు. ఇప్పటికే క్యూబా, వియత్నం, చైనా తదితర దేశాలు కమ్యూనిస్టు దేశాలుగా ఉండి అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని, ఇటీవల అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలలో పార్టీ ఆఫ్ సోషలిజం అండ్ లిబరేషన్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి క్లాడియ డీల క్రూజ్ కు ఒక లక్షా ఏడువేల ఓట్లు లభించాయని తెలిపారు. అలాగే మన పొరుగు దేశాలైన నేపాల్ లో, శ్రీలంకలో వామపక్ష ప్రభుత్వాలు ఏర్పడ్డాయని తెలిపారు. భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు డిసెంబర్ 26 కు పూర్తి చేసుకుంటున్నదని అని తెలిపారు. జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలిజం ధ్యేయంగా, సామాజిక న్యాయం లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో సిపిఐ అనేక త్యాగాలు చేసిందని, ఎంతోమంది అమరవీరులను అందించిన చరిత్ర సిపిఐదని అన్నారు. దున్ని వాడికి భూమి దక్కాలని, భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలని పోరాడి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిందని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటాన్ని చేపట్టి వేలాది గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర సిపిఐకి మాత్రమే ఉందన్నారు. దేశంలో వామపక్ష పార్టీల ఐక్యతా పోరాటాలను ఉధృతం చేస్తూ, లౌకిక ప్రజాస్వామిక శక్తుల్ని ఏకం చేస్తూ ఇండియా కూటమి ద్వారా ప్రజాస్వామ్య పోరాటాలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. తెలంగాణలో వీరోచిత తెలంగాణ పోరాటాలు నడిపిందని, హసన్ పర్తి ప్రాంతంలో ప్రజల కోసం ఎర్ర



జెండా నీడన పోరాడిన పాడి మల్లారెడ్డి, తోకల కొమురా రెడ్డి, పాడి చంద్రారెడ్డి, గంగిళ్ల లింగారెడ్డి, రేణుకుంట్ల ఐలయ్య, నేదునూరి చెన్నయ్య లాంటి వీరులు అమరులై ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని అన్నారు. అలాంటి అమరవీరుల అందించిన స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా పోరాటాలను ముందుకు తీసుకు పోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎల్లాపూర్ సిపిఐ కార్యాలయానికి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు శంఖుస్థాపన చేశారు. అలాగే స్థానిక సర్వే నంబర్ 316అంగడి స్థలాన్ని, కబ్జాకు గుర వుతున్న అందులో పశువుల దావకాన స్కూల్ గ్రౌండ్ అంబేద్కర్ భవనం సర్వే నంబర్ 246చేపల చెరువుల ఏరియాను సిపిఐ నాయకులు సందర్శించారు.( ప్రభుత్వ భూములు అధికారులు కాపాడలేక భూకబ్జాదారులచేతులలో బందీలైన అధికారులు ఎందుకు కారణం రెవెన్యూ అధికారులు కనుక ఇల్లు లేని నిరుపేదలకు పంచుతామన్నారు )ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, గిరిజన రాష్ట్ర కార్యదర్శి మాలోత్ శంకర్, కాజీపేట మండల సిపిఐ కార్యదర్శి మునిగాల బిక్షపతి, బికేఎం యు జిల్లా కార్యదర్శి కర్రె లక్ష్మణ్, సిపిఐ హసన్ పర్తి మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు దోమ రాకేష్, రేణుకుంట్ల రాజయ్య, రేణుకుంట్ల దుర్గా ప్రసాద్ మాదిగ ఎల్లాపూర్ శాఖ కార్యదర్శి షేక్ బాబు, కొత్తగట్టు శ్యాంసుందర్, నూతనంగా పార్టీలో చేరిన నేదునూరి సాంబయ్యతో సహా వంగపాడు గ్రామం నుండి మధున జ్యోతి, మడిపల్లి నుండి సాంబరాజు యాదవ్, ఎల్లాపూర్ శాఖ నుండి బుచ్చిరెడ్డి, వద్లూరి సుధాకర్, వెంకటేశ్వర్లు, ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ పాడి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తిలో "మండల్ స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్" వేడుకలు నిర్వహణ

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)జన విజ్ఞాన వేదిక (జెవివి), తెలంగాణా ఆధ్వర్యంలో "మండల్ స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్" నిర్వహించబడింది, జెవివి హనమకొండ జిల్లా, తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ (టీ జి ఆర్ ఎస్ (జి), హసన్‌పర్తి, హనుమకొండలో నిర్వహించారు

ప్రజల కోసం సైన్స్!

శాంతి కోసం సైన్స్!!మరియు

పురోగతి కోసం సైన్స్ !

స్వావ లంబన కోసం సైన్స్ అనే నినాదాలతో టెస్ట్ వేదిన్ ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కిట్స్ వరంగల్ ఫిజికల్ సైన్సెస్ విభాగం, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు జెవివి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు డా.డి.ప్రభాకరాచారి జాతీయ సైన్స్ దినోత్సవం థీమ్ 2024 "విక్షిత్ భారత్‌కు స్వదేశీ సాంకేతికతలు" అనే అంశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేస్తూ హైలైట్ చేశారు. ఇది భారతదేశ శాస్త్రీయ పురోగతిలో స్వదేశీ ఆవిష్కరణల ప్రాముఖ్యతను కూడా నొక్కి చెబుతుంది. ఈ థీమ్ 2024 సంవత్సరానికి దేశ అభివృద్ధికి మరియు శ్రేయస్సుకు దోహదపడే స్వదేశీ సాంకేతికతల గురించి అవగాహన పెంచడానికి ప్రయత్నిస్తుంది అతను విద్యార్థులు మరియు ఉపాధ్యాయులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి మరియు పర్యావరణాన్ని రక్షించడానికి సెమినార్ ఇచ్చారు. నానో మెటీరియల్స్ మరియు వాటి అప్లికేషన్లపై దృష్టి సారించి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో సంభాషించారు. మంచి ఆరోగ్యంతో వ్యవహరించడానికి మరియు వారి జీవితాల్లో ఆత్మగౌరవాన్ని సాధించడానికి స్థిరమైన ఉత్తమ పద్ధతులను కూడా అతను నొక్కి చెప్పాడు. వర్ధమాన విద్యార్థులు భవిష్యత్తు తరాలకు పర్యావరణాన్ని పరి రక్షించేందుకు,



కాలుష్య నియంత్రణ చర్యలపై అవగాహన కల్పించేందుకు ప్రాముఖ్యతనివ్వాలి. విజ్ఞానం, నైపుణ్యం మరియు అభ్యాసంపై యాజమాన్యాన్ని పెంపొందించడానికి మొబైల్‌ల వినియోగాన్ని పాఠ్యపుస్తకాలను ఉపయోగించుకోవాలని ఆయన నిర్ధారించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు టిజిఆర్ఎస్(జి) కె.అశోక రెడ్డి అధ్యక్షోపన్యాసం చేశారు. హసన్‌పర్తి మండలానికి చెందిన ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎల్లాపూర్, గ్రీన్‌వుడ్ హైస్కూల్, ఏర్రగట్టు గుట్ట, తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ (టీ జి ఆర్ ఎస్) (జి), హసన్‌పర్తి, జడ్ పి హెచ్ ఏ స్ (బాలికల) హసన్‌పర్తి మరియు జడ్ పి హెచ్ ఏస్ భీమారం అనే అయిదు స్కూల్ లు ఈ పరీక్షలో విజేతలుగా నిలిచాయి. 70 కి పైగా పాఠశాలలు పాల్గొనగా 20 మంది ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి కార్యవర్గ సభ్యులుగా డైనమిక్ ఉపాధ్యాయులు శ్రీమతి. సుమలత, ఎన్. అశోక్, కె. రాజగోపాల్, వి. లీలావతి, జి. అరుణ్కుమార్, కె. రాజకుమారి, పాషా, సారంగపాణి, విద్యార్థి నాయకులు, ఉపాధ్యాయులు, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కళా యాత్ర.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన

## ఆరు గ్యారంటీ ల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర

వేములవాడ, నవంబర్ 22 రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ దినపత్రిక తిప్పాపూర్ బస్టాండ్, టెంపుల్ ఏరియా, కోరుట్ల బస్టాండ్ లో జరిగింది, తేది 19-11-2024 నుండి 07-12-2024 వరకు 19 రోజులు చేపట్టిన కళా యాత్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికె దక్కుతుంది గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగింది

, రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మ హిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది,మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణించాలనిస్కిల్ యూనివర్సిటీతో పాటు ఆటల్లో రాణించాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని రాష్ట్రము లో ప్రారంభం చేయడం జరిగింది

ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరములో విజయవం తంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర, ఈకార్యక్రమంలో జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం దేవయ్య, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, గుగ్గిళ్ళ పరుశరాములు, పూదూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



తెలంగాణ పత్రిక ఖమ్మం తల్లాడ (నవంబర్ 22) మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆసుపత్రిని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆస్పత్రిలో వైద్యాధికారులను ల్యాబ్, ఓపి రికార్డులను తదితర అంశాలను పరిశీలించారు రోగులతో హాస్పిటల్లో పొందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు గత పది రోజుల నుంచి ఫార్మసిస్టు, డ్యూటీలో లేకపోవడంతో స్థానిక డాక్టర్ రత్న మనోహర్ని ప్రశ్నించారు, ఎటువంటి సమాచారం లేకుండా పది రోజులు సెలవు ఏ విధంగా పెడతారు ఆగ్రహం వ్యక్తం%ఎ% చేశారు అనంతరం సొసైటీ కార్యాలయం ఆవరణంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేయాలని వ్యవసాయ, అధికారులకు ఆదేశించారు అనంతరం రైతులతో మాట్లాడి వారి యొక్క సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం ప్రాథమిక ఉన్నత పాఠశాల వంట గదులను, త్రాగునీరు, పరిశీలించి ఎంపీ ఓ శ్రీదేవి,విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో చంద్రమౌళి ఎంపీ ఓ శ్రీదేవి, ఎం యు దామోదర్ ప్రసాదు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## - యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ అకాడమీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారిని ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సిద్దిపేట పట్టణంలోని జిల్లా క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ అకాడమీ ఏర్పాటుకు వసతులను పరిశీలించారు. జిల్లాలో 20 మంది బాలురు మరియు 20 మంది బాలికలతో వాలీబాల్ స్పోర్ట్స్ అకాడమీ మంజూరు కాగా 20 మంది బాలికలు మరియు 20 మంది బాలురకు వేరువేరుగా హాస్టల్స్ తో కూడిన భోజనం, వసతి ఏర్పాటు చేసి వాలీబాల్ లో ప్రత్యేక కోచ్ ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాల బాలికలకు ప్రత్యేక భోజన, వసతి ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే అందుబాటులో ఉన్న భవనాలలో టాయిలెట్స్ మరమ్మత్తులు చేయించి, అవసరమైన బెడ్స్, త్రాగునీరు, లైటింగ్ తదితర అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసి నాణ్యమైన శిక్షణ ఇచ్చి జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు వేయాలని జిల్లా ఇంచార్జ్ స్పోర్ట్స్ అధికారి జయదేవ్ ఆర్యాను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ షటిల్ బ్యాట్మెంటన్ ఇండోర్ స్టేడియం, ఫుట్బాల్ స్టేడియం, బాస్కెట్బాల్ కోర్ట్, స్విమ్మింగ్ పూల్ లను పరిశీలించి వివిధ క్రీడలకు సంబంధించిన సౌకర్యాలు చాలా బాగా ఉన్నాయని క్రీడాకారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈసందర్భంగా కాసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు.

## టీ ఎస్ జేయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా రాజు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-22 (తెలంగాణ పత్రిక): తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా సుల్తానాబాద్ పట్టణం శాస్త్రి నగర్ కు చెందిన రాపోలు రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు లక్షెట్టిపేట గురుకుల విద్యార్థినీలు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):-రంగారెడ్డి జిల్లాలో నవంబర్ 23, 24న జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకల బాలికల పాఠశాల, కళాశాల చెందిన విద్యార్థినీలు ఎంపికైనట్లు గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ కే రమా కళ్యాణి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రంగారెడ్డిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో అండర్-19 బాలికల విభాగం నుండి గురుకుల విద్యాలయానికి చెందిన విద్యార్థినిలు ఏ నందిని, కే శ్రీవల్లి, ఏం స్పందన లు ఎంపికైయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీలను పాఠశాల ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి, వైస్ ప్రిన్సిపల్ కే మహేశ్వరరావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కే శ్రీలత, పిఈటి లు రమాదేవి, మమత, విద్యాలయం ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

## నిరుపేదలకు వరం లాంటిది సీఎం రిలీఫ్ ఫండ్ నర్సాపూర్ ఎమ్మెల్యే



నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:22( తెలంగాణ దినపత్రిక )మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలో బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ చెక్ బాధిత అంజయ్య కుటుంబానికి నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి పదిహేను వేల రూపాయల చెక్కును పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గారెడ్డి, నవీన్,సందీప్,బిక్షపతి స్వామి, ఫేజ్,తదితరులు పాల్గొన్నారు.

## దొంతి అవియుక్త్ రెడ్డి కి స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సంపేట నవంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ప్రియతమ నాయకులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ యువ నాయకుడు దొంతి అవియుక్త్ రెడ్డి , ఉన్నత చదువుల నిమిత్తం అమెరికా వెళ్లి తిరిగి నేడు స్వదేశానికి విచ్చేస్తున్న సందర్భంగా వారికి హైదరాబాదులోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో స్వాగతం పలికిన ప్రముఖ వ్యాపారవేత్త నవీన్ మరియు నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్,రుద్రగూడెం మాజీ ఉపసర్పంచ్ బైకని శివకోటి,యూత్ కాంగ్రెస్ నాయకులు కదురు కార్తీక్ .

## బీడీ కార్మికుల మహాసభ కరపత్రం ఆవిష్కరణ ....



వేములవాడ నవంబర్ 22 రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ దినపత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో బీడీ మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అధ్య వేణు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్య దర్శి కడారి రాములు మాట్లాడుతూ.. బీడీ కార్మికుల మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో తరలిరావాలని అన్నారు. బీడీ సంఘం జిల్లా నాయకురాలు కెవి అనసూర్య, ధర గంగవ్వ, ఎస్.కె రేష్మ, శోభ్యా, సామేనా, రాధిక, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో విద్య, వైద్యం,సానిటేషన్,భోజన వసతిపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు:జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 22( తెలంగాణ పత్రిక) శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, అన్ని వసతి గృహాల ఇన్చార్జిలతో వసతి గృహాల నిర్వహణపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీర బ్రహ్మచారి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలను ప్రతినిత్యం సందర్శిస్తూ జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉన్న (126) సంక్షేమ గృహాలు లో క్రమం తప్పకుండా జరిగే తనిఖీలు నిర్వహించాలని, చలికాలం దృశ్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్య, వైద్యం, సానిటేషన్, మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలని సూచించారు, హాస్టల్లో రాత్రి వేళల్లో విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చూడాలని ,పాములు, విష పురుగులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థిని, విద్యార్థులలో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు, వంటశాలలో సిబ్బంది పరిశుభ్రంగా ఉండే విధంగా సంబంధిత వార్డెన్లు చూసుకోవాలన్నారు, స్థానాల గదులు, డైనింగ్ హాల్, స్టడీరూమ్స్, మరుగుదొడ్లు, పరిశుభ్రత పాటించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు, మండలాల ప్రత్యేక అధికారులు వసతి గృహాల తనిఖీ ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం,డిసిఓ వెంకటేశ్వర్లు, మండలాల ప్రత్యేక అధికారులందరూ పాల్గొన్నారు.

# కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు

## - రోగుల ఫైల్ (కే షీట్)లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-22 (తెలంగాణ పత్రిక): కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో నూతనంగా తయారు చేసిన పేషంట్స్ ఫైల్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, జిల్లా ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ ల రిపోర్ట్స్, డిశ్చార్జ్ సమ్మరీ భద్రపర్చేందుకు నూతనంగా ఫైల్ లను తయారు చేయడం జరిగిందని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా మన ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. గత 4 నెలల కాలంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య, ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలు, డెంటల్ శస్త్రచికిత్సలు,స్కానింగ్ సేవలు చిన్నపిల్లల వైద్యం ఔట్ పేషెంట్ మరియు ఇన్పేషెంట్ సేవలు,కంటి శస్త్ర చికిత్సలు, టీ - హబ్ ద్వారా 56 రకాల రక్త పరీక్షలు, ఇతర వైద్య చికిత్సలు అధికంగా జరుగుతున్నాయని అన్నారు. ఇన్ పేషెంట్ రోగుల రికార్డు నిర్వహణకు ఉపయోగపడే విధంగా ఫైళ్లను తయారు చేసినందుకు



సూపరింటెండెంట్ నీ, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. జిల్లా లో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మరింత మెరుగైన వైద్య చికిత్సల అందించే దిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, వైద్యాధికారులు డాక్టర్ వాసు దేవరెడ్డి డాక్టర్ స్రవంతి,డాక్టర్ భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉపయోగపడే విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన మార్కెట్ ను నిర్మిస్తాం

### -రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు ఉదయ్ కుమార్



అబ్దుల్లాపూర్ మెట్ నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):-కొహెడ ప్రాంతంలో రైతులకు ఉపయోగపడే విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన మార్కెట్ ను నిర్మిస్తాం అని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు ఉదయ్ కుమార్ ఐ ఎ ఎస్ అన్నారు. శుక్రవారం రోజు మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అబ్దుల్లాపూర్ మెట్ మండల రెవెన్యూ పరిధిలోని కొహెడ లో చేపట్టబోయే మార్కెట్ స్థలాన్ని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పాలకవర్గంతో కలిసి సందర్శించారు. అనంతరం అధికారులు,పాలకవర్గం సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. పాలకవర్గం ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. నూతన మార్కెట్ నిర్మాణ డిపిఆర్ ను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది. ఫేజ్-1 క్రింద చేపట్టే నిర్మాణాలను అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కొహెడ లో మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదని అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ నిర్మాణం చేపడతామని



అన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా అన్ని రకాల సదుపాయాలతో నిర్మాణం ఉంటుందని అన్నారు. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద మార్కెట్ హబ్ గా ఉండేవిధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అదేవిధంగా సమీకృత మార్కెట్ కూడ నిర్మిస్తామని అన్నారు. సమీకృత మార్కెట్ నిర్మాణం ద్వార మంచి ఎగుమతులు దిగుమతులు జరుగుతాయని అన్నారు. త్వరలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం ఉంటుందని తెలియ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ బాస్కర చారి,మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి,అంజయ్య,మచ్చేందర్ రెడ్డి,రఘుపతి రెడ్డి,గణేష్ నాయక్,బండి మధుసూదన్ రావు,నవరాజ్,గోవర్ధన్ రెడ్డి,వెంకట్ గుప్తా,ఇబ్రహీం,రాష్ట్ర మార్కెటింగ్ అదనపు సంచాలకులు లక్ష్మణుడు,ప్రాంతీయ సంచాలకులు మల్లేశం,జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్,ఎస్ ఈ లక్ష్మణ్ గౌడ్,డీ ఈ రవీందర్,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్,మార్కెట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిలుక నరసింహా రెడ్డి,హర్ష,విజయ్,మురళి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఈపీ ఆపరేటర్ లకు న్యాయం జరిగేది ఎప్పుడు

### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు

మందమర్రి, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):-సింగరేణి ఉత్పత్తికి ప్రధాన పాత్ర పోషించే ఈపి ఆపరేటర్లకు న్యాయం జరిగేది ఎప్పుడని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు శుక్రవారం ప్రకటనలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి స్థాపించిన నాటి నుండి బొగ్గు ఉత్పత్తిలో ప్రత్యక్ష పాత్రలో ఉన్నటువంటి ఆనాటి కోల్ పిల్లర్లు కాలక్రమమైన నేటి ఆపరేటర్ లుగా మారి, సింగరేణిని కాపాడుకోవడంలో ముందుంటున్నారని తెలిపారు. అటువంటి కార్మికులను యాజమాన్యం సమయానికి గ్రేడ్ ఇవ్వక, కార్మిక కుటుంబాలను ఆర్థికంగా నష్టం చేకూర్చితూ, వారి కడుపు కొట్టే విధానం సరికాదని తెలిపారు. ఆపరేటర్ గా ట్రైనింగ్ లో ఉన్నప్పటి నుండే బేసిక్ మిషనరీ ఏ గ్రేడ్ నడుపుతున్న ఈపీ ఆపరేటర్ లను చిన్న చూపు చూడడం వారి మనోభావాలను దెబ్బతీ యడమే అవుతుందన్నారు. ఒకప్పుడు ఆపరేటర్లు అంటే గౌరవ ప్రదమైన ఉద్యోగంగా భావించ కార్మికులందరూ ప్రస్తుతం యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుతో ఆపరేటర్లకు విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈపీ ఆపరేటర్లు ప్రస్తుత గ్రేడ్ల కోసం అందరిని అడుక్కునే బిచ్చగాడివలె చేయడం సరైన పద్ధతి కాదన్నారు. గత అనేక సంవత్సరాలుగా



ఏ గ్రేడ్ మిషన్ నడుపుతున్నందున ఏ గ్రేట్ యాక్టింగ్ కట్టిస్తున్నారని, మరి ఏ గ్రేడ్ యాక్టింగ్ కట్టిస్తూ, ఎంతకా లమని పదోన్నతి ఇవ్వకుండా జాప్యం చెయ్యడాన్ని కార్మికులు ఎలా చూడాలని ప్రశ్నించారు. కార్మికులకు సమయానికి రావలసిన గ్రేడ్లను ఇవ్వకుండా ఆర్థిక నష్టం చేకూర్చితే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సమయానికి ఇవ్వాల్సిన పదోన్నతులు ఇవ్వకుండా తాత్సారం చేసినట్లయితే రాబోయే రోజుల్లో సింగరేణి ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. ఇప్పటికైనా కార్మికులకు రావాల్సిన గ్రేడ్ లను బ్యాక్ డేట్ తో ఇచ్చి, ఏరియస్ కట్టించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమే గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యంతో మాట్లాడి ఇప్పించకుండా, ఉచిత మాస్టర్లతో కాలం గడుపుతూ, కాలయాపన చేస్తూ, కార్మిక సమస్యలు పట్టించుకోకుండా, దున్నపోతు మీద వర్షం పడ్డట్లుగా వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా యాజమాన్యం, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు మేలుకొని, న్యాయంగా కార్మిక రావాల్సిన పదోన్నతులు ఇప్పించాలని, లేనిచో కార్మిక సంఘాల ఉనికి ఉందా, లేదా అగమ్యగోచరంగా మారే పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.

# నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఓపెన్ జిమ్ ఏర్పాట్లు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:22( తెలంగాణ దినపత్రిక )నర్సాపూర్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్న పురపాలక సంఘం చైర్మన్ శ్రీ దుర్గప్ప అశోక్ గౌడ్ పర్యవేక్షించడం జరిగింది. ఇట్టి సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఓపెన్ జిమ్ రెండు మూడు రోజులలో పూర్తి హంగులతో ప్రారంభించడం జరుగుతుందని, ప్రజలు ఆరోగ్యంగా ఉండుటకు గాను ఓపెన్ జిమ్ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఇట్టి ఓపెన్ జిమ్ ప్రజల కోసం యువత కోసం ఏర్పాటు చేస్తున్నందున దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా అందరి మీద ఉంటుందని తెలియజేయడం జరిగింది. అలాగే నర్సాపూర్ ప్రభుత్వ కాలేజీలో ఏర్పడిన నీటి ఎద్దడిని తీర్చడానికి పైప్ లైన్ ఏర్పాటుచేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అలాగే కాలేజీ పక్కన హై స్కూల్ బీసీ హాస్టల్ ఎస్సి హాస్టల్ ఉన్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించిన చైర్మన్ ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లెక్చరర్స్ హెడ్మాస్టర్ టీచర్స్ పురపాలిక సిబ్బంది పాల్గొనడం జరిగింది.







## గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం కమిటీ ఎన్నిక

వలిగొండ మండలం తెలంగాణ పత్రిక నవంబరు 22: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన అధ్యక్షుడు:కసిరబోయిన లింగయ్యగారు ఉపాధ్యక్షులు: జినుకల వెంకటేశంగారు కార్యదర్శి :తుమ్మల సంతోష్ కుమార్ **డెరెక్టర్లు : 1.మర్రి ముత్యాలు 2. బుర్ర అనిత 3. మొదాల సుధాకర్ 4. చెముడాల మంజుల**



## ఆయల్‌పామ్‌కు అనుకూల వాతావరణం

### సాగు చేసే రైతులకు ప్రత్యేక ప్రోత్సాహం రైతుల్లో క్రమంగా పెరుగుతోన్న ఆసక్తి

హైదరాబాద్: రాష్ట్రంలో ఆయిల్ పాం సాగుకు అనుకూల వాతావరణం ఉందని, దీంతో జిల్లాలో రైతులను పెద్ద ఎత్తున ప్రోత్స హిస్తున్నారు. పంట పెట్టుబడులను తగ్గించే ప్రయత్నంలో భాగంగా అనేక జిల్లాల్లో ఆయిల్ పామ్‌కు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందచేస్తున్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీనిని కొనసాగిస్తోంది. ప్రత్యేకించి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా రైతులను ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పదేపదే ఇదే విషయం చెప్పి వారిని ఆయిల్ పామ్ సాగువైపు మళ్లేలా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున సాగు చేసేందుకు ముందు కొచ్చారు. దీనికి సంబంధించి హార్టికల్చర్ శాఖ ఒక నివేదిక రూపొందించింది. ఖమ్మం, సిద్దిపేట, నిజామా బాద్ తదితర జిల్లాల్లో ఇప్పటికే సాగు చేపట్టారు. వాతారణంతో పాటు,నీటి లభ్యత కూడా ఎక్కువగా ఉందని అధికారులు అంచనాకు వచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం,వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ పంట సాగు చేసేందుకు అనుకూలంగా ఉంది. నూనె గింజల ఉత్పత్తికి ఉష్ణోగ్రతలు,సాగుకు అనుగుణంగా దిగుబడి ఇచ్చే నేలలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఫలితంగా రైతాంగం ఆయిల్ పాం సాగుకు ఆసక్తి చూపుతు న్నారు. ఎకరా వరి సాగయ్యే నీటితో మూడెకరాల పామాయిల్ పంట సాగవుతుందని, అంతర పంటలతో అధిక లాభాలు వస్తాయని చెబుతున్నారు. ఆయిల్ పాం సాగుపై మొదటి నుంచీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు వర్షాలు కురిసి నీరు సమృద్ధిగా ఉంటే వరి పండిస్తున్నారు. ఆయిల్ పాం ప్రత్నామ్నాయ పంట కానుంది. రాబోయే రెండేండ్లలో తెలంగాణ వ్యాప్తంగా 42,250 ఎకరాల్లో సాగుచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు కుంది. ఇప్పటికే 2,500 ఎకరాల్లో తెలంగాణ ఉద్యానవన శాఖ ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. మొత్తం 246 మండలాలు అనుకూలంగా ఉన్నట్లు సర్వేలో తేలింది. ఈ సాగు వల్ల రైతులను పంట మార్పిడి వైపు ప్రోత్సహించినట్లు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే దీనివైపు రైతులు మొగ్గ చూపేలా చేస్తోంది. ఖమ్మం,నిజామబాద్ లాంటి జిల్లాలు ప్రయోగాలకు ప్రసిద్ధం. ఇప్పటికైతే ఇక్కడ అడుగు పడలేదు. అయితే ఏదైనా పంటప్రయోగం జరగగాలంటే ఇక్కడి రైతులు ముందుకు వస్తారు. వ్యవసాయశాఖ ఈ మేరకు ఆయా జిల్లాల్లో అనుకూలంగా ఉన్న పరిస్థితులను అంచనా వేస్తున్నారు. ప్రోత్సాహం అందించడంతో పాటు సబ్సిడీ కూడా అందుతున్న కారణంగా ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది. మొక్కదశ నుంచి మార్కెటింగ్ వరకు అన్ని రకాలుగా సాయం చేయనుంది. రైతులకు మొక్కను రూ. 25లకే అందిస్తారు.

## గ్రామాల పరిశు భ్రతకు పెద్దపీట

### తడిపొడి చెత్తను వేరు చేయండి

నిజామాబాద్: స్వచ్ఛసర్వేక్షణ కోసం ఇంటింటికి తడి, పొడి చెత్తను విడివిడిగా ప్రతి రోజు సేకరించాలని ఇందుకు మండల పరిషత్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అధికారులు సూచించారు. ప్రతి గ్రామంలో స్మృతి వనం ఏర్పాటు చేయాలని, డంపింగ్ యార్డు, శ్మశాన వాటికలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. అటవీ సమీప గ్రామాల్లో మంకీ ఫుడ్ కోర్ట్ కోసం మొక్కలు నాటి సంరక్షించాలనిఅన్నారు. గ్రామాల్లో విద్యుత్ సౌకర్యాన్ని మెరుగు పరిచే దిశగా ఎంపీడీవోలు,విద్యుత్ ఏఈలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో చేపట్టిన కార్యక్రమాల తనిఖీకి విజిలెన్స్ బృందాలు రానున్నాయని, తనిఖీ బృందాలకు ఎలాంటి లోటు పాట్లు కనపడకుండా ప్రతిపాదించిన అన్ని పనులు పూర్తి చేయాలని అన్నారు. అందమైన ఆదిలాబాద్ జిల్లాగా మార్పునకు అధికార యంత్రా ంగం సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ దివ్యదేవరాజన్ అన్నారు. గ్రామాల్లో మిగిలి ఉన్న పనులు సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీకి జనాభా ప్రతిపాదికన నిధులు కేటాయించడం జరుగుతుందని, స్థానిక పన్నుల వసూళ్లు, ఇతరాత్ర నిధులతో పనులు చేపట్టాలని తెలిపారు. ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేయాలని, వచ్చే సంవత్సరానికి నర్సరీల్లో పెంచాల్సిన మొక్కలు, కావాల్సిన వాటిని ప్రణాళికలతో సమకూర్చుకోవాలన్నారు.